ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 03.06.2025 | సంపుటి : 11 సంచిక : 315 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370






ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాన్ని ప్రక్షాళన చేపట్టాం. ప్రభుత్వ వసతిగృహం విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచింది. ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకువస్తాం. పేదల ఆరోగ్యం కాపాడటమే ఈ ప్రభుత్వ లక్ష్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. దేశంలో దాదాపు వందేళ్ల క్రితం కులగణన జరిగింది. వందేళ్లలో జరగని కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక చర్యతో కేంద్రంలో కూడా కదలిక వచ్చింది. వచ్చే జనగణనలో కులగణన కూడా చేర్చుతామని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణయానికి తెలంగాణ కులసర్వేనే కారణం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



# రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెడతాం

## తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు

## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఏకానమీయే లక్ష్యం

- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- దశాబ్దాల పోరాటంతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మించి ఇస్తున్నాం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెంవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మిగతా 2లో..

## తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది

శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, అమిత్‌షా 2లో





## గన్‌పార్క్ వద్ద ముఖ్యమంత్రి నివాళి

ముఖ్య అతిథిగా జపాన్ కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అవతరణది నోత్సవానికి వెళ్లే ముందు ఆయన నేరుగా గన్‌పార్క్ వెళ్లి స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మిగతా 2లో..

## కవులకు రూ.కోటి పురస్కారం

తొమ్మిది మందికి చెక్కులు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, మిగతా 2లో..

## హైదరాబాద్-కితాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ

- ఈ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తాం
- ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం
- మూసీ పునరుజ్జీవనకు అధిక ప్రాధాన్యం
- కిటాక్యూషు నగరాభివృద్ధిని పరిశీలించా
- జపాన్ ప్రతినిధి బృందంతో సీఎం 2లో

## మిస్‌వరల్డ్‌కు రాజ్‌భవన్‌లో తేనీటి విందు 2లో

హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ప్రముఖులు

# అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

రాష్ట్రాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




సూర్యాపేటప్రతినిధి(జనంసాక్షి): తెలంగాణా రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పయనింప చేసేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందించుకున్నామని ఆయన వెల్లడించారు. తెలంగాణా రైజింగ్-2047 పేరుతో విజన్ డాక్యుమెంట్ రూపొందిందని ఆయన పేర్కొన్నారు. తెలం గాణా రాష్ట్ర 12 వ ఆవిర్భావ వేడుకలను ఆయన సూ ర్యాపేట జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సము దాయంలో సోమవారం ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ మిగతా 2లో..

## జై తెలంగాణ నినాదం రాష్ట్ర ప్రజలందరిదీ..

అది ఏ ఒక్క పార్టీది కాదు: మంత్రి శ్రీధర్‌బాబు

కేసీఆర్‌కు నోటీసులు పంపింది ఓ స్వతంత్ర దర్యాప్తు కమిషన్

దానిపై రాజకీయంగా విమర్శలు చేయడమేంటీ?

భారాస, భాజపా కలిసి నడుస్తున్నాయని స్వయంగా కవితే చెప్పారని వెల్లడి


2లో

## నన్ను సస్పెండ్ చేస్తే.. మీ జాతకాలు బయకొస్తాయి జాగ్రత్త!



హైదరాబాద్(జనంసాక్షి): తనను అధిష్టానం సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానంటూ భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయనకు నోటీసులు ఇవ్వాలని భాజపా యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై సోమవారం రాజాసింగ్ స్పందించారు. నోటీసులు కాదు, కావాలంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానని, ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగిందనేది ప్రజల ముందుంచుతానని రాజాసింగ్ అన్నారు.

## నేటి నుంచి అధికారులు ప్రజల దగ్గరకే వస్తారు

గ్రామాలకే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు:

అది కేవలం భూభారతి ద్వారానే సాధ్యమైంది: మంత్రి పొంగులేటి


2లో

## 5న కాదు.. 11న

కేసీఆర్ విచారణ తేదీ మార్పు

ఆయన అభ్యర్థన మేరకు మార్చిన కాళేశ్వరం కమిషన్


2లో

# మళ్లీ అధికారం మాదే..

ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుంది: కేటీఆర్

న్యూయార్క్(జనంసాక్షి): అమెరికా గడ్డపై కూడా ఎన్నారైలు.. మాతృభూమి కోసం జై తెలంగాణ అని నినదించి తమ పోరాట స్ఫూర్తిని ఘనంగా చాటారని కేటీఆర్ అన్నారు. కుట్రలను ఛేదించి, కుతంత్రాలను ఎదిరించి, అవమానాలను అధిగమించి అవరోధాలను కూకటి వేళ్లతో పెకిలించి ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో ఏదైతే ఈ సుదీర్ఘ ప్రయాణం జరిగిందో ఇది దేశ రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలకమైన రాజకీయ అధ్యాయమని తెలిపారు. మళ్లీ మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని.. తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు. అమెరికాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ మిగతా 2లో..





## హైదరాబాద్‌-కితాక్యూషు మధ్య
# విమాన కనెక్టివిటీ

**హైదరాబాద్‌(జనంసాక్షి):**కితాక్యూషు నగరం ఎకోటౌన్‌ మోడల్‌తో చాలా ప్రేరణ పొందినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్‌లోని కితాక్యూషు సిటీ మేయర్‌ కజుహిసా, జపాన్‌ బృందంతో ఐటీసీ కాకతీయలో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణ, కితాక్యూషు పరస్పర సహకార ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచ భాగస్వామ్యంతో రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళ్తున్నాం. కితాక్యూషు నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. తెలంగాణ-కితాక్యూషు సహకార ఒప్పందం జరగడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టుపై మా దృష్టి ఉంది. రాష్ట్ర యువతకు నైపుణ్య కల్పించడం మా ప్రాధాన్యత. హైదరాబాద్‌-కితాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ-కి ప్రయత్నిస్తున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జపాన్‌ కిటాక్యూషు నగర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఎలా నిర్మించబడుతున్నాయో వివరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర పురోగతిని వేగవంతం చేయడం కోసం, కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పాటు- చేయడమే మా లక్ష్యం అని సీఎం పేర్కొన్నారు. ఎప్రిల్‌లో జపాన్‌ను సందర్శించిన సమయంలో, కిటాక్యూషు నగర అభివృద్ధిని దగ్గర నుంచి పరిశీలించినట్లు- ఆయన తెలిపారు. ఎకో-టౌన్‌ మోడల్‌ నాకు గట్టిగా ప్రేరణనిచ్చింది. ఆ ప్రేరణతో హైదరాబాద్‌లో కూడా అలాంటి మోడల్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం అన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక జపనీస్‌ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం సంతకాలు చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాల లక్ష్యం, పట్టణ ఆవిష్కరణలలో భాగస్వామ్యానికి పునాది కానున్నాయి. సీఎం రేవంత్‌ రెడ్డి మాట్లాడుతూ.. కిటాక్యూషు-తెలంగాణ సహకార ఒప్పందంపై ఈ రోజు సంతకం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్రం ప్రస్తుతం మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై కేంద్రీకృత దృష్టితో పనిచేస్తోందని చెప్పారు.

## గన్పార్క్‌ వద్ద సీఎం నివాళి

పిసిసి చీఫ్‌ మహేశ్‌ కుమార్‌ గౌడ్‌, మాజీ ఎంపి అంజన్‌ కు మార్‌ యాదవ్‌, సిపిఐ నేత నారాయణ తదితరులు పాల్గొన్నారు. పరేడ్‌ గ్రౌండ్‌ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జపాన్‌ లోని కితాక్యూషూ సిటీ మేయర్‌ కజుహిసా టకేచీ, ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీసు అధికారులకు మెడల్‌ ఫర్‌ గ్యాలెంట్రీ-, 11 మంది కి మెడల్‌ ఫర్‌ మెరిటోరియస్‌ సర్వీస్‌ అవార్డులను ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి అందించారు. బహు భాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్‌ కు కాళోజీ పురస్కారం అందించారు.

## కవులకు రూ.కోటి పురస్కారం

అందెశ్రీ, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్‌, బండి యాదగిరి తరపున వారి కుటు-ంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరపున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.

## నేటి నుంచి అధికారులు ప్రజల దగ్గరకే వస్తారు

**జనగామ(జనంసాక్షి):** ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్‌ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్‌ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని మండలాల్లో -ట్రైనింగ్‌ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహ పడవద్దని.. స్కీమ్‌ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## 'పోలవరం-బనకచర్ల'పై ఏపీ ముందుకే..

**కేంద్రం ముందుకు ప్రతిపాదనలు తీసుకెళ్లనున్న ఆ రాష్ట్ర ప్రభుత్వం**

**అమరావతి(జనంసాక్షి):**'పోలవరం-బనకచర్ల' ప్రాజెక్టుపై కేంద్రం ముందుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకెళ్లనుంది. పోలవరం నుంచి బనకచర్లకు నీటి తరలింపు ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్ర అధికారులు పూర్తి వివరాలు అందించనున్నారు.రూ.81 వేల కోట్లతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ఈ ప్రాజెక్టుతో రైతులు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజెంటేషన్‌ ద్వారా రాష్ట్ర ఆర్థిక, నీటిపారుదల శాఖ అధికారులు వివరించనున్నారు.గత నెలలో జరిగిన భేటీల్లో ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను ప్రధాని, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. సీఎం ప్రతిపాదనలపై పూర్తి వివరాలు ఇవ్వాలని గతంలో కేంద్ర ఆర్థిక శాఖ కోరింది. ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్‌ సేత్‌కు ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్‌ కుమార్‌, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ప్రజెంటేషన్‌ ఇవ్వనున్నారు. ప్రాజెక్టు సమగ్ర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖకు అందించనున్నారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణ, ప్రజలకు వచ్చే లాభనష్టాలను వివరించనున్నారు. భవిష్యత్తులో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు స్వీయ ఆర్థిక ప్రాజెక్టుగా ఉంటుందని వెల్లడించనున్నారు. తెలంగాణ లేవనెత్తనున్న అభ్యంతరాలపై కూడా ప్రజెంటేషన్‌లో సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.

## కొలరాడోలో కలకలం

**యూదులపై ఫైర్‌ బాంబు దాడి.. ఉగ్రదాడిగా అభివర్ణించిన కాష్‌ పటేల్‌**

**న్యూయార్క్‌(జనంసాక్షి):** అమెరికా లోని కొలరాడోలో యూదులపై ఫైర్‌బాంబు దాడి జరిగింది. హమాస్‌ వద్ద బందీలుగా ఉన్న వారి గురించి అవగాహన కల్పించడానికి నిర్వహించిన శాంతియుత కార్యక్రమంలో ఓ వ్యక్తి పాలస్తీనాకు విముక్తి కల్పించాలనే నినాదాలతో హల్‌చల్‌ చేశాడు.మండే స్వభావం గల ద్రావణం ఉన్న సీసాలను తీసుకొచ్చి కార్యక్రమానికి హాజరైన యూదుల పైకి విసురుతూ కలకలం సృష్టించాడు. ఆ ద్రావణం పడడంతో ఆరుగురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలవగా.. పలువురికి స్వల్ప గాయాలైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ దారుణానికి పాల్పడిన అనుమానితుడు మహమ్మద్‌ సబ్రీ సోలిమాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎఫ్‌బీఐ డైరెక్టర్‌ కాష్‌ పటేల్‌ ఈ సంఘటనను ఉగ్రదాడిగా అభివర్ణించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. అమెరికాలో ఉగ్రవాదానికి చోటులేదని అన్నారు.ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. 2023 అక్టోబర్‌ 7న ఇజ్రాయెల్‌పై హమాస్‌ దాడి సమయంలో పట్టుబడిన బందీలకు మద్దతుగా యూదులు వారానికి ఒకసారి సమావేశం నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఆదివారం 'బౌల్డర్‌ రన్‌ ఫర్‌ దేర్‌ లైవ్స్‌' పేరుతో కొలరాడోలో యూదులు సమావేశం ఏర్పాటుచేశారు. అదే సమయంలో చొక్కా లేకుండా ఉన్న ఓ వ్యక్తి మండే స్వభావం గల ద్రావణాన్ని సీసాల్లో నింపి తీసుకొచ్చి పాలస్తీనా ప్రజలకు విముక్తి కల్పించాలని నినాదాలు చేస్తూ.. యూదుల గుంపు పైకి ఆ సీసాలను విసరడంతో పలువురు గాయపడ్డారు.

# రాష్ట్రాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెడతాం



తెలంగాణ రాష్ట్ర ఆవి ర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ద శాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌ లోని కితాక్యూషూ సిటీ మేయర్‌ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్‌ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్ర భాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్‌-2047 భవిష్యత్‌ ప్రణాళికను సిద్ధం చేసు కుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్‌ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలం గాణను 3 ట్రిలియన్‌ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందు కు వెళు_న్నాం. తెలంగాణ రైజింగ్‌ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలం గాణను నెంబర్‌ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్‌ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్‌ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్‌ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్‌ విద్యుత్‌ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్‌ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు- మహిళా శక్తి క్యాంటీ-న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్‌ సిటీ- పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్‌ సిలిండర్‌,200యూనిట్ల ఉచిత విద్యుత్‌, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్సిటీ లకు వీసీలను నియమించాం.యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించామన్నారు

## తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది

**శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, అమిత్‌షా**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది.ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నా" అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోంది" అని ప్రధాని పేర్కొన్నారు."తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నా. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోంది" అమిత్‌షా అన్నారు.



## మిస్‌వరల్డ్‌కు రాజ్‌భవన్‌లో తేనీటి విందు

**హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ప్రముఖులు**

**జనంసాక్షి:**తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా మిస్‌ వరల్డ్‌ పోటీ విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం రాజ్‌భవన్‌లో తేనీటి విందు కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్‌, జూపల్లి, మిస్‌ వరల్డ్‌-2025 ఓపల్‌ సుచాత చువాంగ్‌? శ్రీ, మొదటి రన్నరప్‌ హాసెట్‌ డెరెజే (ఇథియోపియా), రెండో రన్నరప్‌ మయా క్లైడా (పోలండ్‌), మూడో రన్నరప్‌ ఆరేలి జోచిమ్‌ (మార్టినిక్‌) సీఎస్‌, డీజీపీ, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, నిర్మాత దిల్‌ రాజు దంపతులు సహా పలువురు హాజరైయ్యారు.అనుభావాలను పంచుకున్న అందాల భామలు : అంతకు ముందు ఆదివాసీలతో కలిసి సుందరీమణు నృత్యం చేశారు. అనంతరం గవర్నర్‌ జిష్ణుదేవ్‌? వర్మను అందాల భామలు మర్యాదపూర్వకంగా కలిశారు. అందాల భామలు తమ తమ అనుభావాలను పంచుకున్నారు. తేనేటి విందు ప్రారంభానికి ముందు జాతీయగీతాలపనలో ప్రముఖులంతా పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణను అందరూ ముక్తకంఠంతో ఆలపించారు. దీంతో రాజ్‌?భవన్‌? వాతావరణం అంతా పండుగను తలపించింది.

## జై తెలంగాణ నినాదం రాష్ట్ర ప్రజలందరిదీ..

**హైదరాబాద్‌(జనంసాక్షి):** 'జై తెలంగాణ' రాష్ట్ర ప్రజల నినాదమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 'జై తెలంగాణ' నినాదంపై ఒకరు పేటెంట్‌ ఏమీ తీసుకోలేదన్నారు.ఇది ఓ పార్టీకి సంబంధించిన నినాదం కాదని స్పష్టం చేశారు. " కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చింది కాళేశ్వరంపై వేసిన ఓ దర్యాప్తు కమిషన్‌. స్వతంత్ర దర్యాప్తు కమిషన్‌ను రాజకీయంగా విమర్శించడం ఏంటి? భారాస, భాజపా కలిసి నడుస్తున్నాయని కవిత చెప్పారు.అదే మాట గతంలో మేం చెప్తే.. భారాస, భాజపా నేతలు హడావుడి చేశారు. ఆ రెండు పార్టీల మధ్య బంధాన్ని కేసీఆర్‌ కుమార్తె స్వయంగా చెప్పారు. కవిత వ్యాఖ్యలపై భాజపా, భారాస నాయకులు సమాధానం చెప్పాలి." అని శ్రీధర్‌బాబు డిమాండ్‌ చేశారు.



## సుక్మా జిల్లాలో 16 మంది మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల (జనంసాక్షి):**బీ పి ఎల్‌ జి ఏ బెటాలియన్‌కు చెందిన ఇద్దరు హార్డ్‌కోర్‌ నక్సలైట్లతో సహా ఇతర విభాగాలకు చెందిన మొత్తం 16 మంది నక్సలైట్లు సుక్మా జిల్లాలో సోమవారం ఎస్పీ కిరణ్‌ చవాన్‌ ఎదుట లొంగిపోయారు.లొంగిపోయిన నక్సలైట్లపై ప్రభుత్వం మొత్తం 25 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పి తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కొత్త శిబిరాలు ఏర్పాటు చేయడం, చత్తీస్గఢ్‌ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పునరావస విధానం, నియాద్‌ నేలానార్‌ పథకం ద్వారా మావోయిస్టులు లొంగిపోతున్నట్లు ఎస్పీ వివరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను వీడి మావోయిస్టు జనజీవన ప్రవంతిలో కలవాలని ఆయన కోరారు.

## గత పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు:కిషన్‌రెడ్డి

**హైదరాబాద్‌(జనంసాక్షి):**
ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌ రెడ్డి అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు."తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ మాది. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్‌ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లింది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## ఈశాన్య రాష్ట్రాల్లో వర్ష బీభత్సం

**మిలిటరీ క్యాంప్‌పై పడిన కొండచరియలు.. ముగ్గురు మృతి.. రెడ్‌అలర్ట్‌ ప్రకటన**

**గ్యాంగ్‌టక్‌(జనంసాక్షి):** ఈశాన్య రాష్ట్రాల్లో వర్ష బీభత్సం ఏమాత్రం తగ్గలేదు. తాజాగా సిక్కింలోని ఛటేన్‌ అనే ప్రదేశంలో మిలిటరీ క్యాంప్‌పై కొండచరియలు విరిగిపడ్డాయి.ఈ ఘటనలో ముగ్గురు భద్రతా సిబ్బంది మరణించగా.. మరో ఆరుగురి ఆచూకీ గల్లంతైంది. ఈ విషయాన్ని రక్షణశాఖ అధికారులు సోమవారం ధ్రువీకరించారు. ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో భారీ వర్షం కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. ముగ్గురి మృతదేహాలను దళాలు గుర్తించాయి. మరో నలుగురు ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఇక ఆచూకీ గల్లంతైన వారిని కాపాడేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా శ్రమిస్తున్నాయని అధికారులు తెలిపారు.ఈశాన్య భారత్‌లోని రాష్ట్రాల్లో నేడు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్‌అలర్ట్‌ జారీ చేసింది.

# అమర వీరుల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గం రూపొందించిన తెలంగాణా రైజింగ్‌-2047 విజన్‌ డాక్యుమెంట్‌ విశిష్టతను ఆయన వివరించారు.సంక్షేమం, సామజిక న్యాయం,గ్రీన్‌ ఎనర్జీ,ఇన్నోవేషన్‌, ఇండస్ట్రీ,టూరిజం ల అభివృద్ధికీ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు తెలంగాణా రాష్ట్రాన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడమే విజన్‌ డాక్యుమెంట్‌ ముఖ్య ఉద్దేశ్యమన్నారుఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 18 నెలలుగా 25 లక్షల 35 వేల 964 మందికి 20,617 కోట్ల రుణమాఫీ అమలు పరచామన్నారు కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట సాగు అయిన వానా కాలం,యాసంగి పంటల దిగుబడి యావత్‌ భారతదేశంలొనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టిందన్నారు.పండిన పంటను ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడమే కాకుండా,కొనుగోలు చేసిన దాన్యానికి 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు ఆయన వివరించారు.అంతటితో ఆగకుండా వ్యవసాయ చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో సన్నాల ప్రోత్సాహనికీ గాను ఒక్కో క్వింటా ఒక్కింటికీ 500 రూపాయలు బోనస్‌ చెల్లించామన్నారు.రైతుపక్షపాతిగా ప్రభుత్వం తీసుకున్న విధాన పర నిర్ణయాలు వ్యవసాయ రంగంలో అరుదైన రికార్డులు నమోదు చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలకు తార్కాణంగా నిలిచి పోసిసన్నారు.అదే సమయంలో నీటిపారుదల రంగాన్ని ఆధునికరించేందుకు వినూత్న సంస్కరణలకు అంకురార్పణ చుట్టమన్నారు నాగార్జున సాగర్‌ ఎడమ కాలువ నుండి ముక్త్యాల బ్రాంచ్‌ కెనాల్‌, జానాపహాడ్‌ బ్రాంచ్‌ కెనాల్‌ తో పాటు పలు ఎత్తిపోతల పథకాల ద్వారా రైతాంగానికి సమృద్ధిగా నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు దానికి తోడు నాగార్జున సాగర్‌ ఎడమ కాలువ తో పాటు మూసి,శ్రీరాంసాగర్‌ స్టేజ్‌ 2 ద్వారా సమృద్ధిగా నీరు అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా ఇప్పటికే ఉన్న ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించడంతో పాటు అవసరమైన ప్రతి చోట నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఎత్తిపోతల పథకాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు ప్రధానంగా భూరికార్డులను ఆధునికరించి ప్రజల్లో ఏర్పడ్డ గందరగోళ పరిస్థితిలను నివారించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు ఇప్పటికే మూడు నుండి 22 మండలాల్లో చేపట్టిన పైలట్‌ ప్రాజెక్టులు విజయవంతం అయ్యాయని దశల వారిగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు అన్నింటికీ మించి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు గాను మహాలక్ష్మి పథకాన్ని అమలు పరుస్తున్నామన్నారు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,500 రూపాయలకె గ్యాస్‌ సిలిండర్‌ పంపిణీ, గృహజ్యోతి పథకం కింద ఉచితంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు ఇందిరా మహిళా శక్తి కేంద్రాలు, క్యాంటీన్లు,స్వయం సహాయక సంఘాలకు శ్రీనిధి పథకం ద్వారా రుణాలు అందించి వారి వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కండ్లలో వెలుగులు నింపేందుకే అర్హులైన ప్రతి నిరుపేదకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు

## మళ్లీ అధికారం మాదే..

ప్రెసిడెంట్‌ కేటీఆర్‌ అన్నారు. అమెరికాలోని డాలస్‌ నగరంలోని డాక్టర్‌ పెప్పర్‌ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్‌ఎస్‌ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి కేటీఆర్‌ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల నాడు తెలంగాణ గడ్డమీద ఎలాంటి ఉత్సాహం కనిపించిందో ఇవాళ డాలస్‌లో కూడా అదే జోష్‌ కనిపిస్తుందని అన్నారు. ఇవాళ జరుగుతున్నది ఒక వేడుక మాత్రమే కాదు.. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సర్వస్వాన్ని ధారపోసిన ప్రతి ఒక్కరి గురించి మాట్లాడుకునే సందర్భం ఇది అని అన్నారు.అభివృద్ధి, ఆత్మ గౌరవం, తెలంగాణ అస్తిత్వ లక్ష్యాల సాధన కోసం 20 సంవత్సరాల క్రితం ఒక స్వప్నం చిగురించింది. తెలంగాణ ప్రజల పోరాటాలతోనే చరిత్ర సృష్టించబడింది. తెలుగువారికి రెండు రాష్ట్రాలు కాదు, మూడు రాష్ట్రాలు ఉన్నాయని టెక్సాస్‌ ను చూస్తే అనిపిస్తోంది.' అని కేటీఆర్‌ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలను జరుపుకుందాం అనుకున్నప్పుడు తెలంగాణ ఎన్నారైలు ఏకగ్రీవంగా సూచించిన నగరం డాలస్‌ అని తెలిపారు. ఇవాళ తనకు అమెరికాలో ఉన్నట్టు అనిపించడం లేదని. వేలాదిగా తరలివచ్చిన ఎన్నారైలు, వాళ్ల ఉత్సాహాన్ని చూస్తుంటే హైదరాబాద్‌లో ఉన్నట్టే అనిపిస్తుందని చెప్పారు.

## పొత్తులేకుండానే అధికారంలోకి..

**హైదరాబాద్‌(జనంసాక్షి):** అభివృద్ధిలో కేసీఆర్‌.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్‌ చేశారు. అలాగే బీఆర్‌ఎస్‌ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్‌ఎస్‌ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు- బీఆర్‌ఎస్‌ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్‌ జయశంకర్‌ సార్‌ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్‌ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్‌ చేశారు. బీఆర్‌ఎస్‌ కార్యకర్తలను వేధిస్తే రెడ్‌ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్‌ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్‌ చైర్మన్‌ మిస్‌ వరల్డ్‌ ఇంగ్లండ్‌ కంటెస్టెంట్‌ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్‌ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. సచివాలయానికి అంబేద్కర్‌ పేరు పెట్టినందుకు పోలీస్‌ కమాండ్‌ కంట్రోల్‌ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్‌ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్‌ మొన్ననే కుండబద్ధలు కొట్టి చెప్పారు.

## 5న కాదు.. 11న

**కేసీఆర్‌ విచారణ తేదీ మార్పు**

**- ఆయన అభ్యర్థన మేరకు మార్చిన కాళేశ్వరం కమిషన్‌**

**హైదరాబాద్‌(జనంసాక్షి):** కాళేశ్వరం కమిషన్‌ ఎదుట మాజీ సీఎం కేసీఆర్‌ విచారణకు హాజరుకావాల్సిన తేదీ మారింది. ఈనెల 11న జస్టిస్‌ పీసీ ఘోష్‌ కమిషన్‌ ముందు ఆయన హాజరుకానున్నారు. కేసీఆర్‌ విజ్ఞప్తి మేరకు విచారణ తేదీని కాళేశ్వరం కమిషన్‌ మార్చింది. తొలుత ఈనెల 5న విచారణకు కేసీఆర్‌ హాజరుకావాల్సి ఉండగా.. తాజాగా 11కి మార్చారు.కాగా అంతకు ముందు బీఆర్‌ఎస్‌ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్‌ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్‌ చైర్మన్‌ పీసీ ఘోష్‌ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్‌ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్‌ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్‌ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్‌ లో మాజీ మంత్రి హరీష్‌ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్‌ పాయింట్‌ ప్రెజెంటేషన్‌ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్‌ ముందు హాజరు కానున్నారు..

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు

- తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయులది కీలక పాత్ర
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, జూన్ 02(జనంసాక్షి) :** పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో రాష్ట్రం లోని పాత్రికేయులు కీలక పాత్ర పోషించారని, సబ్బండ వర్గాల వారి ఉద్యమాన్ని గ్రహించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. ములుగు జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల వారు సహకరించాలని, ఇక్కడి పర్యాటక ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఇవ్వని హామీలను అమలు చేస్తున్నదని, సంక్షేమ ఫలాలను అందించడానికి ఆరూలను గుర్తించడం జరుగుతున్నదని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ నిజమైన అర్హులకు ఇల్లు కేటాయించడం జరిగిందని, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిన వారి పేర్లు నమోదు కావడంతో ప్రస్తుతం నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం లేదని, ఈ విషయం ఈనెల 5న జరగనున్న మంత్రి మండలి వర్గ సమావేశంలో చర్చించడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఆందోళన చెందవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై నిరంతరం సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని నిర్మించాలని కలెక్టర్ ను ఆదేశించారు. రానున్న మహా మేడారం జాతరను పురస్కరించుకొని ఇప్పటికే 35 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మరో 100 కోట్ల రూపాయలతో శాశ్వత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆరు కోట్ల రూపాయలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పలు జంక్షన్ లలో సింబల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు కోట్ల రూపాయలతో మేడారంలోని జంపన్న వాగుపై సుందరీకరణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కోటిన్నర రూపాయలతో ఏటూరు నాగారం మండల కేంద్రంలో కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాల వద్దకు తరలించడానికి చొరవ చూపి కాలేజీ స్థలంలో ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ కు సూచించారు.

## రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ములుగు ప్రతినిధి (జనంసాక్షి) :** ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో జిల్లాలోని రైతులు లైసెన్సు కలిగిన విత్తన దుకాణంలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులకు అవగాహన కల్పించడానికి వారం రోజులపాటు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి రైతు విత్తనాలు కొనుగోలు చేయగానే రసీదు తీసుకోవాలని సూచించారు. రానున్న రోజులలో విత్తనాలు అమ్మే వ్యాపారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, లూజుగా విత్తనాలు అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మకాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని, దీనిపై సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని, లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, పారదర్శకంగా ఇండ్లను కేటాయిస్తున్నామని అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. మొదటి దశలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ పరిధిలో మరో 15 వందల ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారని అన్నారు.

## రైలు ప్రమాదంలో ఇద్దరు సోదరులు మృతి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మూగ జీవాలకు ఆహారం అందించడానికి వెళ్లిన ఇద్దరు సోదరులు మృతి చెందిన ఘటన రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. రెయిన్ బజార్ పరిధిలోని నివసించే షాబుద్దీన్ (26) , ఫైజాన్ (21), బక్రీద్ పండుగ సందర్భంగా ముందస్తుగా వారి కుటుంబం మేకలను కొనుగోళ్లు చేసింది. వాటికీ ఆహారాన్ని అందించడానికి ఇద్దరు సోదరులు సోమవారం ఇంటికి సమీపంలోని యాకుత్పుర రైల్వేస్టేషన్ రైలు పట్టల వద్దకు చేరుకున్నారు. మేకల కోసం కనిపించిన గడ్డిని సేకరిస్తూ అందులో లీనమై పోయారు. అంతలోనే యాకుత్ పుర స్టేషన్ మీదుగా ప్రయాణిస్తున్న రైలు సమీపంలోకి వచ్చిన సోదరులు గుర్తించలేక పోయారు. దీనితో రైలు ఇద్దరిని ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న యాకుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ మేరాజ్ హుస్సేన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కారులో మంటలు.. ప్రభుత్వ ఉపాధ్యాయుడి సజీవ దహనం

**నల్గొండ (జనంసాక్షి) :** షీర్డి వెళ్లివస్తూ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సజీవ దహనం అయ్యాడు. ఈ సంఘటన మహారాష్ట్రలోని హుస్నాబాద్ జిల్లాలో జరిగింది. కుటుంబసభ్యులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణంలోని ఏచూరి గార్డెన్ సమీపంలో నివాసం ఉంటున్న సురేశ్ (48) నాలుగు రోజుల కితం స్నేహితులతో కలిసి షీర్డి సాయిబాబా దర్శనం కోసం వెళ్లాడు. దర్శనం పూర్తిచేసుకుని తిరిగి వస్తుండగా ఆదివారం ఉదయం హుస్నాబాద్ సమీపంలోకి రాగానే కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి

# మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- 'మా పాప - మా ఇంటి మణిదీపం'పై జిల్లా కలెక్టర్ కు అభినందన



**ఖమ్మం (జనంసాక్షి) :** పేదల సంక్షేమం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ -2047 విజన్ పాలసీ రూపొందించామన్నారు. ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో 229 కోట్లతో చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు తుది దశలో ఉన్నాయని, వైరా పట్టణంలో దాదాపు 28 కోట్లు, మధిర పట్టణంలో 17 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టామని, మధిర పట్టణంలో 128 కోట్ల అంచనాతో చేపట్టిన భూగర్భ త్రాగునీటి సరఫరా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డి.ఆర్.ఓ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ. నరసింహా రావు, సంబంధిత అధికారులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాల సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, పాల్గొన్నారు.

# బహ్రెయిన్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** బహ్రెయిన్ లో ఎన్నారై బిఆర్ఎస్ సెల్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా ఎన్నారై బిఆర్ఎస్.సెల్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్ అధ్యక్షతన అండాలస్ గార్డెన్ లో జరిగిన ఈ వేడుకల్లో కేకును కట్ చేసి ఆనందోత్సాలతో తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా ఎన్నారై బిఆర్ఎస్.సెల్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేష్ బొలిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం చావు నోట్లో తల పెట్టి, ప్రజలకోసం తన ప్రాణాలను పణంగాపెట్టి 14 సంవత్సరాలు రాజీలేని పోరాటం చేసి , అమరవీరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డగా .కేసీఆర్ సీఎం ఉన్న పదేండ్లలో అనేక అద్భుతాలు జరిగాయి.అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ కు వచ్చిన పేరు ప్రతిష్టలు చూసి ఓర్వలేకనే రాజకీయ దురుద్దేశంతో , కుట్ర పూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని, కేటీఆర్ గారికి ఏసిబి మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఎన్నారై బిఆర్ఎస్ బహ్రెయిన్ శాఖ ఖండిస్తున్నది . నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడం. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీచేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జిషీటులో రేవంత్ రెడ్డి పేరును ప్రస్తావించిన నేపథ్యంలో ఆయన సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాము.కేసీఆర్ లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ఎన్నారై బిఆర్ఎస్ సెల్ బహ్రెయిన్ శాఖ ప్రధానకార్యదర్శిలు మగ్గిడి రాజేందర్ , అన్నారం సుమన్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రతిరోజు ప్రజలను కలుస్తా అని చెప్పి మాటతప్పి , 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అంటూ మోసపూరిత హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని తెలిపారు. రానున్న రోజుల్లో గల్ఫ్ లో కుడా బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మహేష్ బిగాల గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ బోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ బహ్రెయిన్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు బొలిశెట్టి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి, మగ్గిడి రాజేందర్, అన్నారం సుమన్, కార్యదర్శులు, సంగేపు దేవన్న, ఉత్కం కిరణ్ గౌడ్, నాగుల లక్ష్మణ్ , సంగేపు సందీప్ , బీఆర్ఎస్ నాయకులు హాజరైన వారిలో వున్నారు.

## ఢిల్లీలో కోవిడ్‌తో బాలిక మృతి

**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో కరోనా మహమ్మారి విస్తరిస్తున్నది. ఇటీవల రోజువారీ కేసులు పెరుగుతున్నాయి. మహమ్మారితో ఇప్పటికే ఢిల్లీలో కొవిడ్‌తో మృతి చెందుతున్నవారి సంఖ్య పెరుగుతుండడంతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం 22 సంవత్సరాల బాలిక కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోయింది. ఇప్పటికే బాలిక టీబీతో బాధపడుతున్నట్లు సమాచారం. ఈ ఏడాది కొవిడ్ మరణాల సంఖ్య నాలుగుకు చేరింది. జనవరి ఒకటి నుంచి ఢిల్లీలో 436 మందికి కరోనా సోకింది. ఇందులో 357 మంది ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారు. శనివారం 91 మంది కరోనా నుంచి కోలుకొని ఆసుపత్రుల నుంచి ఇండ్లకు వెళ్లిపోయారు. ఆసుపత్రుల్లో కొవిడ్ రోగులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఢిల్లీ ఆరోగ్యశాఖ పేర్కొంది. ప్రైవేటు ఆసుపత్రుల సహకారం సైతం తీసుకుంటున్నామని.. ప్రస్తుతం రోగులు భయపడాల్సిన అవసరం లేదని.. ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. రోగులకు పడకలు, మందులు, ఇతర అవసరమైన పరికరాలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. ప్రస్తుతానికి కరోనాను తేలికగా తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిస్తున్నారు. ఇంట్లో వృద్ధులు, తీవ్రమైన రోగులు సురక్షితంగా ఉండాలని.. కరోనా మహమ్మారి తర్వాత చిన్న చిన్న వ్యాధులు చాలాకాలం పాటు కొనసాగుతున్నాయని డాక్టర్ చెబుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి తేలికపాటి లక్షణాలు నెలల తరబడి రోగులను ఇబ్బంది పెడుతున్నాయి. ఎవరిలోనైనా కోవిడ్ లక్షణాలు కనిపిస్తే, వైద్యుడిని సంప్రదించాలని వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. వల్లభాయ్ పటేల్ ఛాతి ఆసుపత్రి డైరెక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్న రోగులు ముఖ్యంగా వైరస్ బారినపడకుండా ఉండాలని సూచిస్తున్నారు. ఉబ్బసం వంటి శ్వాసకోశ రోగులు కోవిడ్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని. బయటకు వెళ్లే సమయంలో మాస్కులు ఉపయోగించాలని.. ఎప్పటికప్పుడు చేతులు కడుక్కోవాలని సూచిస్తున్నారు.

# నిరుద్యోగులకు అన్యాయం తగదు

- రిటైర్మెంట్ వయసు పెంపు ఆలోచన దుర్మార్గం మానుకోవాలి
- పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** నిరుద్యోగులకు అన్యాయం చేయడం తగదని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం.రాఘవాచారి సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ప్రధాన సమస్య అని, గత ప్రభుత్వం ఏకపక్షంగా ఉద్యోగుల విరమణ వయస్సు మూడు సంవత్సరాలు పెంచి నిరుద్యోగులకు ద్రోహం చేసిందని ఈ ప్రభుత్వానికి తెలుసునని తెలిపారు. డబ్బు చెల్లించ లేకనే విరమణ వయస్సు పెంచారని, ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా అదే ద్రోహానికి పూనుకొని విరమణ వయసు పెంచితే నిరుద్యోగ యువత భవిష్యత్తు ఏం అవుతుందని ప్రశ్నించారు. ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని అన్ని ప్రభుత్వ శాఖలలో, కార్పొరేట్ ల లో అన్ని రకాల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఏ విధంగా నిరుద్యోగులకు ఉద్యోగాల విషయంలో అన్యాయం జరిగిందో కొత్త నోటిఫికేషన్ లు ఇవ్వకుండా, అన్ని రంగాల, అన్ని రకాల ఉద్యోగులను రెగ్యులర్ చేయకుండా అదే అన్యాయం కొనసాగుతోందని, ఈ పరిస్థితుల్లో పెండింగ్ బిల్లులు చెల్లించకుండా , రిటైర్ అయ్యే వారికి ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వలేక విరమణ వయస్సు పెంచుతూ పోతే నిరుద్యోగులకు ఎలా న్యాయం జరుగుతుందో ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు తక్షణమే ఉద్యోగ నియామకాల కోసం పోరాటాలు చేయాలని, సొంత పదవుల కోసం పాటుపడిన పాత నాయకులను నమ్మి మోస పోకుండా నిజాయితీగా పని చేసే నూతన నాయకత్వం తో ఉద్యమం నిర్మాణం చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు ఉద్యోగుల విరమణ వయసు పెంపును వ్యతిరేకిస్తూ నిరుద్యోగులకు అండగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోకి ఉత్తర భారత దేశం నుంచి ఉపాధి, ఉద్యోగ, వ్యాపారాలలోకి పెద్ద ఎత్తున వస్తున్నారని, దీని వల్ల తెలంగాణ భూమి పుత్రులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం మరోసారి పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతాయని, ఈ ఆందోళనలతో సరి కొత్త సవాళ్లు ముందుకు వస్తాయని తెలిపారు. ప్రభుత్వం ఈ పరిస్థితి ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పైగా బయటి పెట్టుబడులు పిలుస్తు వారికి వనరులు కట్ట బెడుతున్నారని, స్థానిక వనరులు, నీరు, భూమి ఇతరుల పాలుకాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు.


## ఉద్యోగులు సంస్థ పురోభివృద్ధికి తోడ్పాటును అందించాలి

- సెట్విన్ చైర్మన్ ఎస్.గిరిధర్ రెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** సెట్విన్ లో పని చేస్తున్న ఉద్యోగులు సంస్థ పురోభివృద్ధికి పాటుపడుతూ ముందుకు సాగాలని ఆ సంస్థ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 30 శిక్షణ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని త్వరలోనే జెడ్చెర్ల తదితర కేంద్రాలను ప్రారంభించబోతున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ డెక్కన్ సౌజన్యంతో సెట్విన్ లో ఫ్యాషన్ డిజైనింగ్ లో శిక్షణ పొందిన దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (30) మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషిన్లు పంపిణి చేయడంతో పాటు సెట్విన్ లో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఎవరైతే ఎస్ఎస్సి ఇంటర్ పరీక్షలలో మంచి మార్కులు సాధించిన వారికి బహుమతులు అందించారు. ఇదే కార్యక్రమంలో 2024 2025 సంవత్సరానికి గాను సెట్విన్ శిక్షణ కేంద్రాలలో లక్ష్యానికి మించి ఎక్కువ మందికి శిక్షణ అందించిన కేంద్రాల కోఆర్డినేటర్లను సత్కరించారు. దీనితో పాటు అన్ని హంగులతో రూపుదిద్దుకున్న సెట్విన్ ఆన్లైన్ పోర్టల్ ను చైర్మన్ గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ డెక్కన్ అధ్యక్షుడు జస్విన్ దర్ బిర్గి, డైరెక్టర్ (ఒకేషనల్ సర్వీసెస్) అర్చన జాజు, కార్యదర్శి సిమ్రాన్ మైని, రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ శైలేష్ గుమ్మిడెల్లి శైలేష్, సెట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, సూపరింటెండెంట్ రాధా కృష్ణ, ట్రైనింగ్ ఇంచార్జి ఏం. నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో బలిదానాల ఫలం తెలంగాణ

- పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి జెండా ఆవిష్కరణ



**హైదరాబాద్, జూన్2 (జనంసాక్షి) :** ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, ఏడాదిన్న కాంగ్రెస్ పాలనలోనూ తెలంగాణ ఆకాంక్షలు నెరవేరడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ బిజెపిదని అన్నారు. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లిందని కిషన్‌రెడ్డి అన్నారు.

## దేశవిదేశాల్లో తెలంగాణ వేడుకలు

- అసెంబ్లీలో జెండా ఆవిష్కరించిన స్పీకర్



**హైదరాబాద్, జూన్2(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మండలి ఆవరణలో జాతీయ పతాకాన్ని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు విజయశాంతి, కోదండరాం తదితరులు పాల్గొన్నారు. శాసనసభ ఆవరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పలువురు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇకపోతే దేశవిదేశాల్లోనూ తెలంగాణ అవరతరణ వేడులు వైభవంగా జరిపారు. పలు దేశాల్లో ఎన్నారైలు వేడుకలు నిర్వహించారు. న్యూజిలాండ్ దేశంలోని ఆక్లాండ్‌లో ఆదివారం రాత్రి తెలంగాణ రాష్ట్రావతరణ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూజిలాండ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో తెలంగాణ కుటు-ంబాల వారు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఇండియన్ కాన్సులేట్ జనరల్ మోహన్‌కుమార్ సేథి వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రవాస తెలంగాణ వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా అమర వీరుల కుటుంబాలకు నివాళులర్పించిన అనంతరం వేడుకలను ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ విశిష్టత, కళలు, సంప్రదాయాలు తదితర అంశాలపై ప్రదర్శనలను నిర్వహించారు. అనంతరం ప్రముఖులను శాలువాలతో సత్కరించారు. న్యూజిలాండ్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు కోదూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు-దేశంలో జరిగిన చారిత్రాత్మక సంఘటనల్లో ఒకటన్నారు. న్యూజిలాండ్ ప్రభుత్వం ప్రవాస తెలంగాణ వాసులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తోందని, వేడుకల నిర్వహణకు అనుమతులు ఇచ్చి సహకరిస్తోందని తెలిపారు.

# మేఘా వేమూరి బహిష్కరణ అప్రజాస్వామికం

అమెరికాలోని ప్రతిష్టాత్మక మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) లో అభ్యసించిన భారత సంతతి విద్యార్థిని మేఘా వేమూరి గత నెల 29 నాడు 'గ్రాడ్యుయేషన్ డే' సందర్భంగా ప్రసంగిస్తూ ప్రధానంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధ చర్యలను 'నరమేధం'గా పేర్కొనడం తద్వారా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించారు. ఈ రకంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ కొండను విమర్శిస్తూ ప్రసంగిస్తూ పాలస్తీనాకు అండగా నిలిచిన మేఘా వేమూరిని అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) గ్రాడ్యుయేషన్ వేడుకల నుండి బహిష్కరించినట్లు ఆ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మెలిసా నోబెల్స్ ప్రకటించి ఆమెతో పాటు ఆమె తల్లితండ్రులను సైతం క్యాంపస్ నుండి బయటకు పంపించడం అప్రజాస్వామికం. నిజానికి అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా వెలుగొందుతున్న అమెరికాలో ఈ తరహా ఘటన చోటుచేసుకోవడం 'అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది' అని చెప్పవచ్చు. నిజానికి 'ప్రజాస్వామిక దేశం అని గొప్పగా చెప్పుకునే అమెరికా దేశం చరిత్ర మొత్తం అప్రజాస్వామికమయం' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

గాజాలో ఒకపక్క ఇజ్రాయిల్ భీకర యుద్ధాన్ని కొనసాగిస్తున్న తరుణంలోను మరియు అదే సమయంలో మరోపక్క విశ్వవిద్యాలయాల సంబంధాల గురించి అమెరికాలోని కళాశాల క్యాంపస్లలో నిరసనలు పెల్లుబిక్కుతున్న తరుణంలోను మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) వేదిక నుండి భారతీయ అమెరికన్ విద్యార్థిని మేఘా వేమూరి చేసిన ఇజ్రాయెల్ పాలస్తీనా సంఘర్షణపై బలమైన రాజకీయ విమర్శనాత్మకమైన వ్యాఖ్యలు చేయడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించడమే కాకుండా విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. ఈ తరుణంలో మేఘా వేమూరి చూపిన ధైర్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజానీకం ప్రశంసిస్తూనే ఉన్నారు.

మేఘా వేమూరి తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్కు చెందినవారు. అయితే ఆమె జార్జియా (అమెరికా) లోని ఆల్ఫారెట్టాలో పుట్టి పెరిగారు. ఆమె 2021 లో ఆల్ఫారెట్ట హై స్కూల్ నుండి పట్టభద్రురాలయ్యారు. అదే సంవత్సరం ఆమె మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) లో చేరి కంప్యూటర్



సైన్స్, న్యూరోసైన్స్ మరియు భాషాశాస్త్రంలో ట్రిపుల్ మేజర్ తో తన అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీని పూర్తి చేశారు. గ్రాడ్యుయేటింగ్ క్లాస్ అధ్యక్షురాలిగాను ఆమె కొనసాగుతున్నారు. మెక్ గోవర్స్ ఇన్స్టిట్యూట్ ఫర్ బ్రెయిన్ రీసెర్చ్ రీసెర్చ్ అసిస్టెంట్గాను ఆమె వ్యవహరించారు. మేఘా వేమూరి 2021 లో నేషనల్ మెరిట్ స్కాలర్ అవార్డు పొందారు. తన విద్యా విజయాలకు మించి విప్లవాత్మక ఆలోచనలకు వేదికను అందించాలనే లక్ష్యంతో ఉన్న ఆమె మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) విద్యార్థి బృందం అయిన రిటర్న్ రెవల్యూషన్ లోను సభ్యురాలుగా ఉన్నారు.

ఇటీవలి కాలంలో పాలస్తీనా అనుకూల మరియు ఇజ్రాయిల్ వ్యతిరేక నిరసనలు తీవ్రతరం అవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే మేఘా వేమూరి 'స్వేచ్ఛా పాలస్తీనా' కోసం గళమెత్తారు. పాలస్తీనా సంఘీభావానికి ప్రతీకగా మేఘా వేమూరి ఎరుపు కెఫియే ( హిజాబ్ వంటిది) ధరించి గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్నారు. ఆమె ప్రసంగ వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయింది. ఈ రకంగా ఇజ్రాయెల్ కు వ్యతిరేకంగా మేఘా వేమూరి చేసిన విమర్శలను కొందరు వ్యతిరేకించారు. అయితే మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) గ్రాడ్యుయేషన్ వేడుకను రాజకీయ మైదానంగా ఆమె ఉపయోగించారని మరికొందరు అభ్యంతరాలు వ్యక్తీకరించారు.

మేఘా వేమూరి తన ప్రసంగంలో పాలస్తీనియన్లకు బలంగా సంఘీభావాన్ని ప్రకటించారు. 'పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడికి అమెరికా మాత్రమే కారణం కాదు. మన యూనివర్సిటీ కూడా సహాయం చేస్తూ ప్రోత్సహిస్తూనే ఉంది. కాని ఇది సరైన విధానం ఏమాత్రం కాదు' అని మేఘా వేమూరి తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయిల్ తో తమ వర్సిటీ చేసుకున్న ఒప్పందాలను ఆమె అంతే తీవ్రంగా వ్యతిరేకించారు. ఇజ్రాయెల్ పాలస్తీనాను భూమి నుండి పూర్తిగా తుడిచిపెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఆ ప్రయత్నాలలో మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) భాగం కావడం సిగ్గుచేటు. అలాగే ఇజ్రాయెల్ సైనిక సంస్థలతో రీసెర్చ్ సంబంధాలను కొనసాగిస్తుంది. ఇది గాజాలో జరుగుతున్న హింసకు సహాయం చేస్తుందని ఆమె ఘాటుగా విమర్శించారు. మసాచుసెట్స్ వర్సిటీ విద్యార్థులు అటువంటి హింసాకాండను ఎటువంటి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తే లేదు. జాతి విధ్వంసాన్ని అసలే హర్షించరు. అలాంటి జాతి విధ్వంసక ఇజ్రాయెల్ సైన్యంతో సంబంధాలను తెంచుకోవాలి' అని ఆమె స్పష్టంగా పేర్కొనడం గమనార్హం.

గాజాలో శాశ్వత కాల్పుల విరమణకు మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) విద్యార్థులు పిలుపు ఇవ్వడం శుభపరిణామం. ఈ ఈ క్రమంలోనే విద్యార్థులు శాంతికోసం ముందుకు సాగడం గమనార్హం. 'మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) యాజమాన్యం ప్రొ-పాలస్తీనా ఉద్యమకారులను బెదిరింపులు, భయపెట్టడం, అణచివేతల ద్వారా అడ్డుకుంటూనే ఉంది. అయినను వారు వెనకడుగు వేయడం లేదు. ఇజ్రాయెల్ దాడిలో పాలస్తీనా ఒక రకంగా నాశనం అయిపోయింది. అక్కడి ప్రజలు బాంబు దాడులతో, ఆకలి కొరతతో చనిపోతూ ఉన్నారు. మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి జీవితాలను మరింతగా ముందుకు కొనసాగిస్తున్నాము. మా జీవితాలను శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లు గాను, విద్యావేత్తలు గాను, నాయకులు గాను తీర్చిదిద్దుకుటున్నాం. కాని గాజాలో ఇప్పుడు ఒక్క విశ్వవిద్యాలయం కూడా మిగలలేదు. అందువలన పూర్వ విద్యార్థులుగా ఇజ్రాయిల్ తో సంబంధాలను తెంచుకోవాలి అని వర్సిటీని డిమాండ్ చేస్తూనే ఉంటాము' అని మేఘా వేమూరి పేర్కొన్నారు.


విశ్వవిద్యాలయ అధికారుల నుండి బెదిరింపులు మరియు అణచివేతలను ఎదుర్కొంటున్నప్పటికీ 'విద్యార్థులు పాలస్తీనాకు మద్దతుగా నిలబడడం నూతన సమాజ నిర్మాణానికి బాటలు వేయనుంది' అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. 'అమెరికాలోని చాలా మంది విద్యార్థుల హృదయాలలో భయాందోళనలు గూడుకట్టుకుని ఉండేవి. మీరు ఇంతకు ముందు భయం అనే అడ్డంకిని ఎదుర్కొన్నారు. సరైన దాని కోసం నిలబడటానికి మీరు దానిని ఇంధనంగా మార్చారు. ఒక జాతి విధ్వంసాన్ని ప్రజలు ఏమాత్రం సహించలేరు. మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) స్వేచ్ఛా పాలస్తీనాను కోరుకుంటుందని మీరు ప్రపంచానికి చూపించారు' అని మేఘా వేమూరి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం నిజంగా అద్భుతం. అంతిమంగా మేఘా వేమూరి అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) గ్రాడ్యుయేషన్ డి సందర్భంగా 'స్వేచ్ఛా పాలస్తీనా కోసం చేసిన ప్రసంగం ప్రపంచ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది' అని సగర్వంగా చెప్పవచ్చు.



జె.జె.సి.పి.బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

---

## కొత్త మాట



కలిసి జీవించడం ఇబ్బందిగా మారి
విడివిడిగా బతకడానికి అలవాటయ్యారు
చెప్పుడు మాటలకు విలువనిచ్చి
అసలు నిజాలు తెలుసుకోలేక పోతున్నారు
అసూయా ద్వేషాలను నింపుకుని
ప్రేమానురాగాలు ఖాళీ చేసుకుంటున్నారు
బాధ్యతలు సమానంగా పంచుకోలేక
తీవ్ర వ్యాఖ్యలు చేసుకుంటున్నారు
అహంకారపు ఆవేశాలకు లోనై
అనవసర అసహనానికి గురవుతున్నారు
మర్యాదలు ఇచ్చిపుచ్చుకోవడం మాని
అగౌరవల పాలై వీధిలో పడుతున్నారు
పెద్దలు పెద్దల్లా నడుచుకోలేక
పిల్లల ప్రవర్తన గాడీ తప్పుతుంది
పరస్పర చర్చకు అహం అడ్డు వచ్చి
సమన్వయం కోల్పోయి విడిపోతున్నారు
మోసే వారికి విలువ ఇవ్వక
చేసే వారిని చూసి ఓర్వ లేక
పెద్దల నిస్సహాయత అసమర్థత వల్ల
కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై
ఎవరికి వారిగా బతుకులీడ్చుతున్నారు
నేడు కుటుంబం

కొత్త అనిల్ కుమార్

---



## యుద్ధ గెరిల్లా వైతివా
## నంబాల కేశవరావు

1 భారతదేశ పోరులోనా- ఉద్యమాల హోరులోనా
నక్సల్ బరి దారిలోనా- నడయాడిన పల్లెల్లోనా
విప్లవమే జీవితమని- ఊపిరియె ఉద్యమని
యాభై ఎళ్ళ జీవితంలో నంబాల.. - చరితలోనా నిలిచావు
బసావరాజుగా

2 పొడిచేటి పొద్దువోలే - అవనిపై మెలసెటి మెలకవు
పూసేటి మందారానివి- మెరిసేటి మెరుపువై
విచేటి సుడిగాలివి - నడిచేటి బాటసారివి
శ్రీకాకుళ సింహనాథం నంబాల- ప్రపంచ విప్లవ శిఖరమా
బస్వరాజు

3 నక్సల్ బరి నిప్పు రవ్వ - కార్పొరేట్ గుండెల్లో పిడుగు వై
ఉన్నత చదువులోదిలి - కదనాశాల కత్తుల వంతెనలు
సాయుధ పోరులోన- సమరభేరి మోగించావు
అల్లూరి బాటలోనా నంబాల- ఉజ్వల తారవు బసవరాజు

4 యుద్ధములోనా పోరాడి వీర- సైనికుడా వైయతివ
పద్మ వ్యూహంలోనా- అభిమన్యుడిలా పోరాడి
నంబాల కేశవరావు నీ మరణ వార్త విన్న- ప్రపంచ వీర
జనమంతా కన్నీళ్లు వలికెను

5 కొండ కోనలు వాగు వంకలు చెట్టు కొమ్మ
పక్షుల రాగాలు మూగబోయినాయి
కార్మిక కర్షక ఆదివాసి లోకము కలత చెందేనో
ప్రపంచ విప్లవానికి నంబాల- మార్గదర్శి అవుతావా బసవరాజు

6 నీవు లేవని తెలిసి- నువ్వు రావని తలచి
అడవి అడవంత - తల్లా ఢిల్లీ పోయినాదో
నెల బాలుడవై మళ్లీ దారి చూపుతావా ధ్రువతార వైనావా
నంబాల
అరుణాకాశములోనా బసవరాజు

7 నడచి నడచి అలసిపోయి ఆకలితో అలుమాటించి
20వేల మంది పోలీసులు- 60 గంటల యుద్ధం
పట్టుకొని చిత్రహింసలెన్నో పెట్టి కాల్చి చంపినారా
నీ ఆశయం ఎప్పుడు చావదు నంబాల
ప్రజల హృదయాల్లో చెరగని రాజముద్ర బసవరాజు

దామరపల్లి నరసింహారెడ్డి
9581358696

సిపిఐ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి
నంబాల కేశవరావు స్మృతిలో పాట

---

## జీవితం... రాజకీయాల నదిలో
# మోసపూరిత ఈత



యొక్క "కుక్కతోక" కవిత జీవితం మరియు రాజకీయాల యొక్క సంక్లిష్టతను, మోసపూరిత స్వభావాన్ని గోదారి నదితో పోల్చి, లక్ష్యం లేని జీవన ప్రయాణం యొక్క ప్రమాదాలను సూచనాత్మకంగా చిత్రిస్తుంది. "దిక్కు దిశ లేకుండా ఈత మొదలు పెడితే, కుక్కతోక పట్టి గోదారి ఈదినట్టే" అన్న పాదాలు, జీవితంలో లక్ష్యం లేకపోతే, రాజకీయాలలో మోసపూరిత ఆటలకు లొంగిపోతే, అది ఎంత ప్రమాదకరమో స్పష్టం చేస్తాయి. ఈ కవిత ఆధారంగా, ఈ సంపాదకీయం జీవితం, రాజకీయాలు, మ%ంవట%లోని మోసాలు మరియు సమాజంలో సత్యాసత్యాలను పరిశీలిస్తుంది.

గోదారి నదిలా జీవితంకవితలో గోదారి నది ఒక శక్తివంతమైన రూపకం. "గోదారి ఎంతో విశాలమైనది, ఒకోసారి ప్రవాహ వేగం! కొన్నిచోట్ల సుడిగుండాలు! మొసళ్లు కూడా ఉంటాయి!" అని కవి వర్ణించినట్లు, జీవితం విశాలమైనది, అనూహ్యమైనది, మరియు ప్రమాదకరమైనది. లక్ష్యం లేని జీవన ప్రయాణం కుక్కతోకను పట్టుకుని ఈదడం వంటిదిఅంటే అర్థరహితమైన, దిశాహీనమైన ప్రయత్నం. జీవితంలో సంపాదన ఒక్కటే లక్ష్యంగా ఉంటే, అది అసంపూర్ణ విజయంతో ముగుస్తుంది. "జీవితాన్ని ఈదటం కష్టం, ఇక్కడ మోసగాళ్లుంటారు!" అన్న కవి మాటలు, సమాజంలోని మోసాలు, రాజకీయ ఆటలు జీవిత లక్ష్యాలను ఎలా అడ్డుకుంటాయో సూచిస్తాయి.

మోసపూరిత కుక్కతోకరాజకీయాలను కవి "పెద్దమోసం"గా అభివర్ణించారు. "ఎన్నో పార్టీలుపెడతారు, అన్ని పార్టీల్లో వాళ్ళే ఉంటారు, అనూహ్య మైన కొత్తపార్టీలు, మనకు అర్థం కానివ్వరు!" అని రాజకీయ నాయకులు ప్రజలను గందరగోళపరిచే విధానాన్ని ఎత్తి చూపారు. రాజకీయాలు అనేక రూపాల్లో భ్రమలను కల్పిస్తాయివాగ్దానాలు, సంభ్రమాలు, మరియు నవ్వుతూ వెన్నుపోట్లు. "త్యాగాలకు గన్ షాట్లు" అన్న పదాలు, నిజమైన సామాజిక సేవకులు, నిస్వార్థ నాయకులు రాజకీయ హింసకు గురయ్యే దుస్థితిని వివరిస్తాయి. ఈ కుక్కతోక వంటి రాజకీయ వాగ్దానాలు ప్రజలను ఆకర్షిస్తాయి, కానీ చివరకు అవి మోసపూరితమైన భ్రమలుగా మిగిలిపోతాయి.

సమాజంలో మోసగాళ్లుకవితలో "వడులు, సుడులు, మొసళ్లు" అనే పదాలు జీవితంలోని సవాళ్లను సూచిస్తాయి, కానీ రాజకీయాలలో ఈ మోసగాళ్లు మరింత ప్రమాదకరంగా ఉంటారు. రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం ప్రజల విశ్వాసాన్ని దుర్వినియోగం చేస్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చే వాగ్దానాలు, సంక్షేమ పథకాలు, మరియు సామాజిక సమానత్వ హామీలు తరచూ ఖాళీ మాటలుగా మిగిలిపోతాయి. ఈ మోసాలు ప్రజలను గందరగోళంలోకి నెట్టి, వారి లక్ష్యాలను, ఆశలను దూరం చేస్తాయి. ఈ విధమైన రాజకీయ వ్యవహారాలు సమాజంలో విశ్వాస లోటును, అసంతృప్తిని పెంచుతాయి.

లక్ష్యం యొక్క ప్రాముఖ్యత"జీవితం నదిని మించినది, లక్ష్యం లేకుండా ఈదలేవు!" అన్న కవి మాటలు, స్పష్టమైన లక్ష్యం లేని జీవితం దిశాహీనంగా సాగుతుందని హెచ్చరిస్తాయి. సంపాదనే ఏకైక లక్ష్యంగా ఉన్నప్పుడు, జీవితం యాంత్రికమై, అసంతృప్తితో నిండిపోతుంది. సమాజ సేవ, నీతి, మరియు సామాజిక సామరస్యం వంటి ఉన్నత లక్ష్యాలు జీవితానికి అర్థాన్ని, దిశను ఇస్తాయి. అదే విధంగా, రాజకీయాలలో కూడా నిజాయితీ, పారదర్శకత, మరియు ప్రజా సేవ లక్ష్యాలుగా ఉండాలి. కానీ, నీతిహీన రాజకీయాలు, స్వప్రయోజనాలు ప్రజల ఆశలను నీరసపరుస్తాయి.

రాజకీయ సంస్కరణల అవసరం భారత రాజకీయ వ్యవస్థలో సంస్కరణలు అత్యవసరం. ఎన్నికల వాగ్దానాలు, పార్టీల మధ్య అనవసరమైన రాజకీయ కలహాలు, మరియు అవినీతి సమాజంలో అస్థిరతను పెంచుతాయి. "వీళ్ళదంతా కుక్కతోక, అది పట్టుకుని ఈదకు!" అన్న కవి హెచ్చరిక, రాజకీయ నాయకులు ప్రజలను మోసం చేసే వాగ్దానాలతో ఆకర్షించడం కాకుండా, నిజాయితీగల నాయకత్వాన్ని అందించాలని సూచిస్తుంది. పారదర్శక ఎన్నికల వ్యవస్థ, అవినీతిపై కఠిన చర్యలు, మరియు ప్రజా సమస్యలపై నిజమైన దృష్టి రాజకీయ విశ్వాసాన్ని పెంచుతాయి.

సమాజం,వ్యక్తి బాధ్యతజీవితం మరియు రాజకీయాలలోని మోసాలను ఎదుర్కోవడానికి వ్యక్తిగత మరియు సామాజిక బాధ్యత కీలకం. ప్రజలు రాజకీయ వాగ్దానాలను విమర్శనాత్మకంగా పరిశీలించాలి, నాయకులను ప్రశ్నించాలి, మరియు నిజాయితీగల నాయకత్వాన్ని డిమాండ్ చేయాలి. అదే సమయంలో, వ్యక్తులు తమ జీవిత లక్ష్యాలను సామాజిక శ్రేయస్సుతో ముడిపెట్టి, నీతి మరియు సామరస్య ఆధారిత జీవనాన్ని గడపాలి. కవితలోని "ఎన్నో భ్రమలు కల్పిస్తారు, సంభ్రమాలు సాగిస్తారు" అన్న పాదాలు, మోసపూరిత ఆకర్షణలకు లొంగకుండా స్పష్టమైన దృష్టిని కలిగి ఉండాలని హెచ్చరిస్తాయి. "కుక్కతోక" జీవితం, రాజకీయాల యొక్క మోసపూరిత స్వభావాన్ని, లక్ష్యం లేని ప్రయాణం యొక్క ప్రమాదాలను శక్తివంతంగా చిత్రిస్తుంది. గోదారి నదిలా సంక్లిష్టమైన జీవితంలో, స్పష్టమైన లక్ష్యం, నీతి, మరియు సామాజిక శ్రేయస్సు కీలకం. రాజకీయ నాయకులు ప్రజలను ఆకర్షించే భ్రమలను కల్పిస్తారు, కానీ నిజాయితీగల నాయకత్వం మరియు బాధ్యతాయుతమైన పౌరసమాజం ఈ భ్రమలను అధిగమించగలవు. భారత రాజకీయ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, మరియు సామాజిక సేవలు బలోపేతం కావాలి. ప్రజలు కూడా తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా ఉపయోగించి, నీతిహీన రాజకీయాలను ప్రతిఘటించాలి. కుక్కతోకను పట్టుకుని ఈదకుండా, సత్యం మరియు సామరస్యం ఆధారిత జీవితాన్ని గడపడం ద్వారా, సమాజం నిజమైన విజయ దిశలో సాగుతుంది.

తమ్మినేని అక్కిరాజు, హైదరాబాద్

---



## తెలంగాణ గడ్డ

పౌరుషాల గడ్డరా తెలంగాణ
అమరవీరుల అడ్డరా
త్యాగాల తరువురా తెలంగాణ
మాగానుల వెలుగు రా ......
"పౌరుషాల "
తెలుగు సాహిత్యాన్ని తెరమీదకు తెచ్చి
తెలంగాణకు వెలుగులద్దిన పాల్కూరి
రారాజులకు తన సాహిత్యం అమ్మని
రాజుగా బతికిన బమ్మెర పోతన
ఆత్మగౌరవానికి తెలంగాణ
అణువణువు పోరాడెరా........
"పౌరుషాల"
గోండు జాతి ప్రజల గోడు తుడిచేందుకు
గన్నుపట్టి పోరాడే కొమరం భీమ్
గడీల పాలనకు గండి కొట్టిన ఘనులు
బందగి ఐలమ్మ దొడ్డి కొమురయ్యలు
పోరాటాల కొలిమిరా తెలంగాణ
పౌరుషాలకు నెలవురా.............
"పౌరుషాల"
వలస వాదులను తరిమికొట్టేందుకు
జయశంకరు సారు శాంతి బాటలు వేస్తే
శ్రీకాంత్ ,యాదయ్య, వేణుగోపాలుడు
బతుకు బలిదానంతోని
మింటి చుక్క లైరి
బలిదానాల నేలరా తెలంగాణ
బతుకు వెతుకు సీమరా........
"పౌరుషాల "

నెరువట్ల చైతన్య
9491470746

---

# చైనా నాయకత్వం X భారత్ నాయకత్వం


## అంతర్జాతీయ దౌత్యంలో ధైర్యం, మౌనం, సార్వభౌమత్వం

సింగపూర్లో జరిగిన అంతర్జాతీయ భద్రతా సదస్సులో అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడును అడ్డుకుంటామని చేసిన వ్యాఖ్యలకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ తీవ్రంగా స్పందించారు. తైవాన్ తమ అంతర్గత వ్యవహారమని, అమెరికా లేదా ఇతర దేశాల జోక్యాన్ని సహించబోమని ఘాటుగా హెచ్చరించారు. ఈ సంఘటన చైనా నాయకత్వం యొక్క దృఢమైన, దౌత్యపరమైన వైఖరిని స్పష్టంగా చూపిస్తుంది. అదే సమయంలో, భారత్-పాకిస్తాన్ వివాదంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపానని, కాశ్మీర్ సమస్యను పరిష్కరిస్తానని పదేపదే ప్రకటించడం గమనార్హం. అయితే, ఈ వ్యాఖ్యలపై భారత నాయకత్వంప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్, లేదా రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ నుండి స్పష్టమైన, దృఢమైన స్పందన రాకపోవడం చర్చనీయాంశం.

చైనా నాయకత్వం: దృఢమైన దౌత్య వైఖరిచైనా నాయకత్వం, ముఖ్యంగా అధ్యక్షుడు షీ జిన్పింగ్ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ వేదికలపై తమ సార్వభౌమాధికారాన్ని గట్టిగా కాపాడుతోంది. తైవాన్, హాంకాంగ్, లేదా దక్షిణ చైనా సముద్రం వంటి సున్నితమైన అంశాలలో ఏ చిన్న జోక్యాన్ని అయినా చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. సింగపూర్ సదస్సులో లిన్ జియాన్ అమెరికాపై చేసిన హెచ్చరికలు ఈ వైఖరిని స్పష్టం చేస్తాయి. చైనా విదేశాంగ విధానం దాని జాతీయ ఆసక్తులను రక్షించడంలో రాజీలేని స్థితిని ప్రదర్శిస్తుంది. ఉదాహరణకు, 2020 గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత, భారత్తో సరిహద్దు ఒప్పందాలను గౌరవించాలని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి జయశంకర్తో సంభాషణలో నొక్కి చెప్పారు. చైనా తన సైనిక, ఆర్థిక శక్తిని ఉపయోగించి, అంతర్జాతీయంగా తన స్థానాన్ని బలోపేతం చేస్తూ, దౌత్యపరంగా దృఢంగా నిలబడుతుంది.

**భారత నాయకత్వం:**

మౌనం ఒక వ్యూహమా?అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్-పాకిస్తాన్ విషయంలో తన జోక్యాన్ని గురించి పదేపదే చేసిన వ్యాఖ్యలపై భారత నాయకత్వం నుండి స్పష్టమైన ఖండన లేకపోవడం ఆశ్చర్యకరం. ట్రంప్ తాను భారత్-పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపానని, కాశ్మీర్ సమస్యను పరిష్కరిస్తానని చెప్పినప్పుడు, పాకిస్తాన్ వెంటనే స్వాగతించి కృతజ్ఞతలు తెలిపింది. కానీ, భారత నాయకత్వంమోదీ, జయశంకర్, లేదా రాజ్నాథ్ సింగ్నుండి ఈ



వ్యాఖ్యలను ఖండించే లేదా కాశ్మీర్ భారత అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసే ధైర్యవంతమైన ప్రకటన రాలేదు. ఈ మౌనం అర్థాంగీకారంగా భావించబడుతోందా, లేక ఇది ఒక దౌత్యపరమైన వ్యూహమా అనే ప్రశ్న ఉద్భవిస్తుంది.

భారత్ యొక్క దౌత్య విధానం సాంప్రదాయకంగా రాజీపడని సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూ, అంతర్జాతీయ సంబంధాలలో సమతుల్యతను పాటిస్తుంది. ఉదాహరణకు, 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత, జయశంకర్ చైనా చర్యలను విశ్లేషించి, సరిహద్దు ఒప్పందాలను గౌరవించాలని స్పష్టంగా చెప్పారు. అయితే, అమెరికా వంటి శక్తివంతమైన మిత్రదేశంతో సంబంధాలను దెబ్బతీసే విషయంలో భారత్ జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించకపోవడం వెనుక భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలను కాపాడుకోవాలనే ఉద్దేశ్యం ఉండవచ్చు, ముఖ్యంగా ఇండో-పసిఫిక్ వ్యూహంలో అమెరికా భారత్ను కీలక భాగస్వామిగా చూస్తున్న నేపథ్యంలో.

సార్వభౌమాధికారం× దౌత్య సమతుల్యతచైనా నాయకత్వం తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో దూకుడుగా, రాజీపడని వైఖరిని ప్రదర్శిస్తుంది. ఇది చైనా యొక్క ఆర్థిక, సైనిక శక్తి, మరియు అంతర్జాతీయ ప్రభావం ద్వారా సాధ్యమవుతుంది. ఉదాహరణకు, పాకిస్తాన్తో చైనా యొక్క వ్యూహాత్మక భాగస్వామ్యం, చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ ద్వారా బలపడింది, ఇది భారత్పై ఒత్తిడిని పెంచే ప్రయత్నంగా కనిపిస్తుంది. అదే సమయంలో, భారత్ యొక్క దౌత్య విధానం సమతుల్యత మరియు జాగ్రత్తను ప్రదర్శిస్తుంది. కాశ్మీర్ విషయంలో ట్రంప్ జోక్యం గురించి స్పందించకపోవ డం, భారత్ అమెరికాతో సంబంధాలను దెబ్బతీయకుండా, అదే సమయంలో పాకిస్తాన్తో ద్వైపాక్షిక చర్చలను కొనసాగించాలనే వ్యూహంగా కనిపిస్తుంది.

భారత్ యొక్క మౌనం కొందరికి బలహీనతగా కనిపించవచ్చు, కానీ ఇది ఒక దీర్ఘకాలిక దౌత్య వ్యూహంగా కూడా భావించవచ్చు. భారత్-అమెరికా సంబంధాలు, ముఖ్యంగా రక్షణ, సాంకేతికత, మరియు వాణిజ్య రంగాలలో, ఇటీవలి సంవత్సరాలలో బలపడ్డాయి. 2024లో మోదీ యొక్క అంతర్జాతీయ పర్యటనలు ఈ సంబంధాలను మరింత బలోపేతం చేశాయి. ఈ నేపథ్యంలో, ట్రంప్ వ్యాఖ్యలను బహిరంగంగా ఖండించడం వల్ల ఈ సంబంధాలపై ప్రతికూల ప్రభావం పడవచ్చని భారత్ భావించి ఉండవచ్చు.

భారత ప్రజల ఆకాంక్షలుభారత ప్రజలు మరియు విపక్షాలు, కాశ్మీర్ భారత అంతర్గత వ్యవహారమని, అమెరికా జోక్యాన్ని సహించబోమని గట్టిగా హెచ్చరించాలని కోరుకుంటున్నారు. ఈ డిమాండ్ భారత సార్వభౌమాధికారం, జాతీయ గౌరవం, మరియు సైనిక ప్రతిష్టను కాపాడాలనే ఆకాంక్షను ప్రతిబింబిస్తుంది. చైనా వలె, భారత్ కూడా తన ద్వైపాక్షిక విషయాలలో జోక్యాన్ని వ్యతిరేకించాలని, మరియు కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్తో స్వతంత్రంగా పరిష్కరించుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

చైనా నాయకత్వం దాని సార్వభౌమాధికారాన్ని రక్షించడంలో దూకుడు, దృఢమైన వైఖరిని ప్రదర్శిస్తుంది, ఇది దాని ఆర్థిక, సైనిక శక్తి ద్వారా సాధ్యమవుతుంది. భారత్, మరోవైపు, సమతుల్య దౌత్య విధానాన్ని అనుసరిస్తూ, అమెరికా వంటి మిత్రదేశాలతో సంబంధాలను దెబ్బతీయకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. అయితే, ట్రంప్ వ్యాఖ్యలపై స్పష్టమైన ఖండన లేకపోవడం భారత ప్రజలలో అసంతృప్తిని కలిగిస్తోంది. భారత్ తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో చైనా నుండి దృఢతను నేర్చుకోవాల్సిన అవసరం ఉంది, అదే సమయంలో అంతర్జాతీయ దౌత్యంలో తన సమతుల్య వైఖరిని కొనసాగించాలి. భారత్ యొక్క మౌనం ఒక వ్యూహంగా ఉండవచ్చు, కానీ జాతీయ గౌరవం మరియు ప్రజల ఆకాంక్షలను గౌరవించడానికి, ద్వైపాక్షిక విషయాలలో జోక్యాన్ని స్పష్టంగా వ్యతిరేకించే సమయం ఆసన్నమైంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# హెచ్ఐటిపి భూముల అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- సీఎంకు హైదరాబాద్ హైటెక్ టెక్స్ టైల్ పార్కు సంక్షేమ సంఘం విజ్ఞప్తి




**ఖైరతాబాద్, జూన్ 02 (జనం సాక్షి) :** హైదరాబాద్ హైటెక్ టెక్స్ టైల్ పార్క్(హెచ్ఐటిపి) భూముల వ్యవహారంలో చోటు చేసుకొన్న అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తమకు ప్లాట్లు ఇస్తామని కోట్ల రూపాయలు వసూలు చేసిన పార్క్ మేనేజ్ మెంట్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ హైటెక్ టెక్స్ టైల్ పార్కు సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాము కొన్న భూములు తమకు అప్పగిస్తే పరిశ్రమ నెలకొల్పి వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని సంఘం సభ్యులు గజం శ్రీరాములు చిలుక రవి, మామిడాల సురేంద్ర తెలిపారు. సోమవారం హైదరాబాద్ సోమాజిగూ డ ప్రెస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా కొల్లూరు మండలం, చేగూరు గ్రామంలో 142 ఎకరాల భూమిని 2003లో పేద పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన తాము కొనుగోలు చేశామన్నారు. మొత్తం 108 మందికి పైగా ఉన్న సభ్యులకు వెయ్యి, రెండు వేలు, నాలు గు వేల గజాల చొప్పున స్థలం కేటాయించాలన్నా రు. పార్క్ మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.12కోట్లు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.10 కోట్లు ఇవ్వగా ఈ డబ్బుతో హెచ్ఐటిపి చైర్మన్ ఉప్పల నర్సయ్య, డైరెక్టర్ ఘన్ శ్యాం సరోడె, డైరెక్టర్లు సామలేటి రాజు, రేగొండ మాణిక్యం, రేగొండ మార్కండేయలు కలిసి సంబంధిత భూమిలో షెడ్డులు నిర్మించారని, మిగతా డబ్బు దండుకొన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రాయి తీ కోసం సభ్యులకు భూమిలో వాటా ఇవ్వలేమని, షేర్లు ఇస్తున్నామని నమ్మబలికారన్నారు. కేంద్రానికి షేర్లు ఇచ్చామని ఇచ్చి, కేటాయింపులు కాగితాలకే పరిమితం చేశారన్నారు. చైర్మన్ ఉప్పల నర్సయ్య 4,997 షేర్లు ఘన్ శ్యాం సరోడె 5వేల షేర్లు వారి పేర్లపై ఉంచుకొన్నారని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఇలా రాయితీలు దండుకోవడంతో కేంద్రప్రభుత్వ రంగ సంస్థ పార్క్ భూములను నిషేధిత భూములుగా పరిగణించడం జరిగింద న్నారు. అయినా, ఉప్పల నర్సయ్య, ఘన్ శ్యాం సరోడె దొంగచాటుగా 142 ఎకరాల భూమిని 2016లో వైఎఫ్ డబ్ల్యూ సంస్థకు రూ.37.11 కోట్లకు విక్రయించారని ఆరోపించారు. అనంతరం వైఎస్ డబ్ల్యూ విషయం తెలుసుకొని కోర్టును ఆశ్రయించిందని తెలిపారు. ఇదే క్రమంలో 2012లో అప్పటి సిఎం కెసిఆర్ బందువు మేచినేని రాజశేఖర్ రావును రంగంలోకి దింపి రూ.23కోట్లకు విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకొన్నారని, కాలగోని రాజగోపాలరెడ్డి పేరుపై 5రికాతం టెక్స్ టైల్ పార్క్ పేర్లను బదిలీ దేశారని ఆరోపించారు. ఒక పథకం ప్రకారం పార్క్ సభ్యులను మోసం చేసేందుకు బౌరీ ఎత్తున కుట్ర జరిగిందని పేర్కొన్నారు. కనుక, సిఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని, టెక్స్ టైల్ పార్కులో సభ్యులకు స్థలాలు కేటాయించి టెక్స్ టైల్ రంగాన్ని ముందుకు సాగేలా చేయూత అందించాలని సొసైటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సభ్యులు ఇంజమూరి శ్రీనివాస్, ఎ.పుపురుషోత్తం, వెంకటరమణ, ఉప్పల శుకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**మోమిన్‌పేట, జూన్ 2( జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం దగ్గర శాసనసభ గడ్డం ప్రసాద్ కుమార్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అనేకమంది అమరవీరులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్తాఫర్ షరీఫ్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు దుద్యాల లక్ష్మణ్, సీనియర్ నాయకులు కావలి వసంత్ కుమార్, జగ్గరి వెంకట్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ పాలనలో రాష్ట్రం తిరోగమనం

- మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 02 (జనం సాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం తిరోగమనం పాలయ్యిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు. అంతకు ముందు వినాయక్ నగర్ లోని అమరవీరుల పార్కు వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతమైన రాష్ట్రంగా మార్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తలసరి ఆదాయంలో రాష్ట్రాన్ని 4 వ స్థానానికి, జీఎస్ డీపీలో 13 వ స్థానానికి దిగజార్చిందన్నారు. ఇకముందు అందరం తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డి, మాజీ మేయర్ నీతూ కిరణ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర స్వామికి మిశ్రమ బంగారు నాగాభరణం బహూకరణ

- రూ. 24 లక్షల విలువైన 449 బంగారు గ్రాముల నాగాభరణం



**పాలకుర్తి, జూన్ 02 (జనం సాక్షి) :** ప్రముఖ పుణ్యక్షేత్రం, స్వయంభు, శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి వారికి ఓ అజ్ఞాత భక్తుడు మిశ్రమ బంగారు నాగాభరణం సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. సోమవారం అజ్ఞాత భక్తులు సోమేశ్వర స్వామి దర్శించుకొని రూ. 24 లక్షల విలువైన 449 గ్రాముల మిశ్రమ బంగారు నాగాభరణం స్వామివారి ప్రాణమట్టంపై అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆదెరువు లేదు.. ఆదుకోండి..

- ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
- ఆర్థిక స్తోమత లేక కుటుంబ పోషణ భారం
- ఉన్నత చదువుకు పిల్లలు దూరం
- తెలంగాణ ఉద్యమకారుడు దీపక్ భార్య సబిత ఆవేదన



**వికారాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2 (జనం సాక్షి) :** గుండెనిండా బాధ.. కంటి నిండా నీళ్లు తప్ప ఏం మిగలలేదు.. ఇంటి పెద్ద దిక్కు పోయాడు.కుటుంబ భారం కష్టంగా మారింది. ఏ ఆదేరువు లేదు. బతుకు భారమై పిల్లలను ఉన్నత చదువుకు పంపలేకపోతున్నాను. పరిస్థితి దినదిన గండంగా సాగుతుంది. ప్రభుత్వం అమరుల కుటుంబాలకు నెరవేర్చాలి. వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమంలో అమరుడైన కావూరి దీపక్ భార్య సబిత విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలను సన్మానించే కార్యక్రమంలో భాగంగా ఆమె స్పీకర్ కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 250 గజాల ఇంటి స్థలం. 25 వేల గౌరవ భృతి ప్రస్తామని హామీ ఇచ్చారని ఆ హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకుంటామని నల్గొండ జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్న ఆచరణలోకి రాలేదని ఇప్పటికైనా అమరులను గౌరవించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గుండె నిండా భారం. కంటి నిండా నీళ్లు తప్ప ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి కుటుంబాన్ని ఆదరించే వారు లేక అమరుల కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. కుటుంబ పోషణ భారం దినదిన గండంగా మారిందని విజ్ఞప్తి చేశారు. పిల్లలను ఉన్నత చదువులకు పంపించలే కపోతున్నామని మధ్యలోనే చదువు మాన్పించవలసిన పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. తన కొడుకు రాకి ఉన్నత చదువు కోసం ఆర్థిక సహాయాన్ని అందించాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఉన్నత చదువు కోసం ఆదుకుంటానని స్పీకర్ హామీ ఇచ్చారని ఆమె తెలియజేశారు. అమరవీరుల కుటుంబాల పిల్లలను చదివించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలి

- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



**హైదరాబాద్, జూన్ 02 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, లక్ష్యాలకు అనుగుణంగా మన అందరం కలసి పని చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ఎన్నో కలలు గని ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం. ఆ కలలు సాకారం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని కోరారు. సోమవారం హైడ్రా కార్యాలయం ముందు జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఏవీ రంగనాథ్‌గారు మాట్లాడారు. ఔటర్ రింగు రోడ్డు వరకూ పరిధిని నిర్దేశించి హైడ్రాను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చెరువులు, నాలాలు, ప్రభుత్వ, ప్రజా ఆస్తులను పరిరక్షించడంతో పాటు.. ప్రకృతి వైపరీత్యాలలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలకు అండగా ఉండేలా పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది. ఆ దిశగా అందరూ కలసి పని చేయాలని హైడ్రా కమిషనర్ సూచించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర గీతం చాటి చెబుతోంది. ఆ లక్ష్యాలు నెరవేరేందుకు అందరూ కలసికట్టుగా కృషి చేయాలన్నారు.

## ఐఐటి అడ్వాన్సుడ్ , జేఈఈ మెయిన్స్‌లో 'అల్ఫోర్స్' అద్భుత విజయం







**కరీంనగర్ బ్యూరో, జూన్ 02 (జనంసాక్షి) :** సోమవారం ప్రకటించబడిన ఐ.ఐ.టి అడ్వాన్స్ 2025 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిద క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... అజ్మీర పురుషోత్తం నాయక్ 166వ ర్యాంకు సాదించగా, పి.ఎన్. సాయిధృవ 557, ఎన్. అనిరుద్సాయి 657, బి. అదిత్యా 945, బి.విష్ణు 1203, ఎం.అక్షిత1224, వి.హృషీకేష్ 1329, ఆర్.గోవర్ధన్1506, జె.వామిక 1604, బి.చైత్రవ్ రాజు 1640, ఇ. శశిలాల్ 1899, కె. విరేంద్రప్రసాద్ 2120, డి. కార్తిక్ రెడ్డి 2150, ఎస్. విఘ్నేష్ 2293, డి. అభిరామ్ 2349, ఎ. శశిప్రితమ్ 2463, ఇ. అంకీత్సాయి 2613, మహ్మద్బల్ హాక్ 2766, డి. విశాల్ 2917 ర్యాంకులు సాదించి "అల్ఫోర్స్" ఖ్యాతిని మరింత పెంచారని ఈ సందర్భంగా తెలిపారు. 1,000 లోపు 4 గురు విద్యార్థులు, 2,000 లోపు 11 మంది విద్యార్థులు, 3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధిం చడం విశేషమని పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల ఆహర్నిష కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయన్నారు. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన ఐఐటి కోచింగ్ ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటిలలో సీట్లు సాదించే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఈ సందర్భంగా తేలిపారు. నీట్ , ఎప్సెట్లలో కూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణిం చారు. ఐఐటి-2025 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ అణిము త్యాలను, వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన మా అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మ అనురాగం.. డ్యూటీ మమకారం.!!

- కొడుకును ఎత్తుకొని బందోబస్తులో మహిళా హెూంగార్డు
- రాష్ట్ర అవతరణ దినోత్సవం లో వెలుగు చూసిన వైనం



**వికారాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2 (జనం సాక్షి) :** అమ్మ కొడుకుకు ప్రేమను దూరం చేయదు. అలాగని డ్యూటీ పై మమకారాన్ని వదులుకోదు . రెండింటిని సమపాళ్లల్లో చూస్తూ ఎర్రటి ఎండలో నిల్చోని విధులు నిర్వహిస్తోంది. ఓ మహిళ హెూంగార్డ్ .. ఈ సన్నివేశం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన బందోబస్తులో మహిళ హెూంగార్డు వైనం వెలుగు చూసింది. వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా పనిచేస్తున్న పుష్ప తన ఏడాది కొడుకును చంకనేసుకుని రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన ద్వారం దగ్గర బందోబస్తు నిర్వహిస్తుంది. డ్యూటీ ప్రధాన ధ్యేయంగా భావించిన మహిళా హెూంగార్డు వచ్చిపోయే విఐపి లు ఉన్నత అధికారులకు సెల్యూట్ చేయడం పట్ల అందరూ ఆశ్చర్యపో తున్నారు. ఏసి రూముల్లో ఫ్యాన్ల కింద దర్జాగా కూర్చుని లంచాలు మెక్కే అధికారులు తరచు విధులకు డుమ్మాలు కొడుతున్న ఈ రోజుల్లో ఒక మహిళ హెూంగార్డుగా ఉంటూ ఉద్యోగ భద్రత దృశ్య కొడుకుని ఎత్తుకొని డ్యూటీ చేయడం పట్ల దారిన పోయే వారందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసలే హెూంగార్డులకు జీతాలు తక్కువ. ముఖ్యమైన సమయాల్లో సెలవులు ఉండవు. అలాంటి పరిస్థితుల్లో కొడుకు ను లాలించడానికి ఎవరు లేకపోవడంతో తన వెంట పెట్టుకుని విధులు నిర్వహిస్తుంది. కలెక్టరేట్ మెయిన్ గేటు దగ్గర ఎర్రటి ఎండలో నిల్చోని విధులు నిర్వహిస్తుంది. అక్కడ కూర్చోవడానికి కుర్చీ లేదు. తాగడానికి నీళ్లు లేవు. 10 గంటల సమయం లో రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలు జరుగుతున్న కారణంగా వీరికి ఉదయం నుంచి డ్యూటీలు ఉన్నాయి. దీంతో నిధి లేని పరిస్థితులు డ్యూటీ చేయవలసిన పరిస్థితి నెలకొంది. మహిళ హెూంగార్డు సిన్సియారిటీకి అందరూ ఒక సెల్యూట్ చేయాల్సిందే....





## తెలంగాణ కోసం ఆత్మ బలిదానానికి సిద్ధపడిన వ్యక్తి కెసిఆర్

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, జూన్ 2 (జనంసాక్షి) :** చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దే అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ నాయకులు జెఎసి వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరై కార్పొరేటర్ , మాజీ కార్పొరేటర్లు, తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ పార్కులో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దశాబ్ద కాలంగా ఎన్నో అవమానాలను వివక్షలను ఎదుర్కొని తెలంగాణ సాధన కోసం కష్టనష్టాలను ఎదుర్కొని తెలంగాణ ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ సాధించడానికి సారధిగా వ్యవహరించి ఆత్మ బలిదానానికి సిద్ధపడి తెలంగాణ సాధించిన తర్వాత అత్యంత తక్కువ కాలంలోనే దేశంలో నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టి బంగారు తెలంగాణ కు శ్రీకారం చుట్టిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్, జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి , రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, చిన్న యాదవ్, బాబురావు ,కాటమరాజు, ఉపేందర్ సతీష్, నర్సింగరావు, శివకుమార్, హేమంత్ పటేల్, గోపాల్, ఉస్మాన్, భాగ్యనంద్, దినేష్, సంతోష్, మారుతి ప్రసాద్, హేమంత్ రెడ్డి, బాలకృష్ణ, ఫరీద్, అరుణ్ రావు, పేపర్ శీను, గోపాల్, శేఖర్ గౌడ్, కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ యాదవ్, సుమన్ గౌడ్, సాయి గౌడ్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, వినీత్ సందీప్ నిఖిల్ రెడ్డి, జనార్ధన్, మురళి,,అధిక సంఖ్యలో యువకులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాలాలపై హైడ్రాకు ఫిర్యాదులు షురూ..!



**హైదరాబాద్ జూన్ 02 (జనంసాక్షి) :** నాలాల కబ్జాలపై ఫిర్యాదులు మొదలయ్యాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఉన్నా కూడా సోమవారం హైడ్రా ప్రజావాణికి 23 ఫిర్యాదులందాయి. ఇందులో 70 శాతం నాలాల సమస్యలపైన ఫిర్యాదులందాయి. మిగతావి ఎప్పటిలాగే రహదారులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపైన ఉన్నాయి. సికింద్రాబాద్, తిరుమలగిరి, భూదేవినగర్‌లోని సాయిదత్తా గార్డెన్స్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఉద్దేశించిన 225 గజాల స్థలం కబ్జా అయ్యిందని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 2004లోనే జీహెచ్ ఎంసీకి ఆ స్థలాన్ని ఇచ్చి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరినా.. ఫలితం లేకపోయిందని వాపోయారు. శేరిలింగంపల్లి మండలంలోని ఖానామెట్ విలేజ్‌లో 11/20, 11/21 సర్వే నంబర్లలో 1983లో గురుకుల ట్రస్టు లే ఔట్ వేశారు. అందులోని ప్లాట్లతో పాటు.. రహదారులు కబ్జాకు గురయ్యాయని స్థానికులు ఫిర్యాదుచేశారు. వర్షాకాలం కావడంతో నాలాల కబ్జాల ఫిర్యాదులపై ఎక్కువ దృష్టి పెట్టినా.. ఎప్పటిలాగే కొన్ని జనరల్ ఫిర్యాదులను కూడా తీసుకుంటోంది.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య




**నిర్మల్ బ్యూరో, జూన్ 02 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమ వారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా చెర్మన్ పోలీసులు గౌరవ స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ మాట్లాడుతూ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్మల్ జిల్లా ముందంజలో పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్తరేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లపథకం వంటి పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సహాయాన్ని అందిస్తోందని జిల్లా ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించి అలరించారు. ఆతర్వాత విద్యారులకు బహుమతులను అందజేశారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ సహకరంతో రైతులకు విత్తన ఉత్పత్తి కొరకు నాణ్యమైన ఫౌండేషన్ విత్తనాలను ఉచితంగా అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పటిష్టమైన చర్యలుచేపడుతున్నామని తెలిపారు. జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో కళాజాత ప్రదర్శనల ద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు, ఎస్సి, ఎస్టి అట్రాసిటి, బాలల చట్టాలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా కళాశాలలు, విద్యాసంస్థలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు తనిఖీల వివరాలను వెల్లడించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
3 జూన్ 2025
తెలంగాణ



## డాక్టర్ పెద్దిస్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి టౌన్ :** భువనగిరి పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో సోమవారం రోజున డాక్టర్ పెద్దిస్ కంటి ఆసుపత్రిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మంచి వైద్యం అందించాలని, అత్యాదునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి వైద్య సేవలను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ పెద్ది సంతోష్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీ తో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తామని దీన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. డా.పెద్ది సంతోష్ ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టిమంజుల వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ భాష బోయిన రాజేష్, డాక్టర్ సిహెచ్ జగన్మోహన్ రావు, డాక్టర్ వి.రాజలింగం,కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, ఆసుపత్రి ఎం డి. పెద్ది మురళి,డైరెక్టర్ పెద్ది.సుకేష్,పసుపునూరి నాగభూషణం, పసుపు నూరి మనోహర్, గడ్డం సోము చంద్, డా. మానవ్, డాక్టర్ మోహన్, డాక్టర్ లింగా కిరణ్, డాక్టర్ విజయ్ శర్మ, డాక్టర్ కరణ్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ సంధ్యా మేడం,సుదర్శన్ రెడ్డి, మంచాల రిషికేష్ నూనె వెంకటేష్, అశోక్, భాస్కర్, మందడి ఉపేందర్ రెడ్డి, పలువురు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పనిలో ఇతర రాష్ట్రాల వారే..

### హెూటల్, నిర్మాణ రంగం, కంపెనీలు, వ్యవసాయ పనుల్లో కూడ వారే

### వాళ్లు లేనిది ఏ పనులు జరగనిస్తాయికి



**జడ్చర్ల, జూన్ 2 (జనం సాక్షి):**
జడ్చర్ల నియోజకవర్గంలో, పట్టణంలో చిన్న పెద్ద పనులనే తేడా లేకుండా ప్రతి పనిలో ఇతర రాష్ట్రాల కార్మికులే.. అది కంపెనీ అయినా, ప్రాజెక్టు అయినా, నాలుగు అంతస్తుల భవన నిర్మాణం, గ్రామాల్లో రోడ్లు వేయడం, జాతీయ రహదారుల నిర్మాణం, హెూటల్లు, చికెన్ సెంటర్ లు ఇలా ఎక్కడ చూసిన ఇతర రాష్ట్రాల కార్మికులే విస్తరిస్తున్నారు. వారు ఎక్కువ పని గంటలు పనిచేయడం, సాధ్యమైనంత వరకు పని పూర్తయ్యేదాకా సెలవులు తీసుకోక పోవడం తదితర కారణాలతో ఇతర రాష్ట్రాల కార్మికులకు ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఇలా జడ్చర్ల పట్టణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల కార్మికుల హవా కొనసాగుతోంది..

**బీహార్, ఒడిస్సా, ఉత్తర ప్రదేశ్ వాసులు అధికం:**
కంపెనీలలో, ప్రాజెక్టుల నిర్మాణం, రహదారుల పనులు, భవన నిర్మాణం, హెూటల్లు, వెల్డింగ్ షాప్స్, వ్యాపార సముదాయాలలో ఇలా ప్రతి పనిలోనూ 80 నుంచి 90 శాతం మంది ఉత్తరప్రదేశ్, ఒడిస్సా, బీహార్ రాష్ట్రాల కార్మికులు పనిచేస్తున్నారు. 10-20 శాతం మాత్రమే మన వాళ్లు ఉన్నారు. బీహార్, పశ్చిమబెంగాల్ వాళ్లు ఎక్కువగా ఇటుక బట్టీలు, వరి నాట్లు, పత్తి తీయడం, వ్యవసాయ పనుల్లో, భవన నిర్మాణం, హెూటళ్లలో పనిచేస్తున్నారు. రాజస్థాన్ నుంచి వచ్చిన వాళ్లు టీ స్టాళ్లు, పానీపూరి, స్వీట్ దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఉత్తర ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన వారు గ్రానైట్స్, టైల్స్ వేయడం, పెయింటింగ్ గృహాలంకరణ పనుల్లో ఉన్నారు. కర్ణాటక వాళ్ళు భవన నిర్మాణ కార్మికులుగా, బేకరీలో పనులు పనులు చేస్తున్నారు. ఇటీవల వ్యవసాయ పనుల్లోనూ పశ్చిమ బెంగాల్, బిహారీల హవా కొనసాగుతోంది.

**ఇబ్బందులు తప్పడం లేదు**
ఇలా ప్రతి పనిలోనూ ఇతర రాష్ట్రాల వారు ఉండడంతో వారు తమ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు డిమాండ్ కు తగ్గట్టు మన స్థానిక పనివారు, కార్మికులు దొరకక పోవడంతో మన దగ్గర నిర్మాణ సంస్థలు, వ్యాపారస్తులకు, ఇతర గుత్తేదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. స్థానికంగా కార్మికులు అందుబాటులో ఉన్న పనిలోకి రాకపోవడంతో ఇతర రాష్ట్రాల కార్మికులపై ఆధార పడాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఉచిత బియ్యం, పేన్షన్ వంటి పథకాలకు అలవాటుపడ్డ మన కార్మికులు, పనివారు పనులపై అంతా మొగ్గు చూపడం లేదు. చూపిన స్థానికులం అన్న ధీమాతో పనిలో అంత చురుకుదనం చూపడం లేదు. ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కార్మికులదే పెత్తనం అవుతుంది.

# మహో..ప్రభో మా మొర వినండి

## టెన్షన్ వద్దు.. పెన్షన్ కావాలి

- ఎన్ఓపిఆర్‌యూఎఫ్ దక్షిణ భారత ఇంచార్జ్ మాచన రఘునందన్



**మర్రిగూడ, జూన్ 2( జనం సాక్షి )** నేషనల్ ఓల్డ్ పెన్షన్ రీస్టోరేషన్ యునైటెడ్ ఫ్రంట్ దక్షిణ భారత ఇన్‌ఛార్జ్ మాచన రఘునందన్, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు కోసం ఈ నెలలో 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆదివారం బెంగళూరు లో జరిగిన కర్ణాటక ఉద్యోగుల సమావేశంలో పాల్గొన్న ఆయన, సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీపీఎస్‌ను 'టెన్షన్ స్కీమ్'గా అభివర్ణించిన మాచన, ఈ పథకం ఉద్యోగులకు ఆర్థిక అసురక్షితతను మిగిల్చిందని, పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) పునరుద్ధరణే ఉద్యోగుల ఆకాంక్ష అని వివరించారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అమలులోకి వచ్చిన సీపీఎస్, ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ భరోసాను తొలగించి, అసంతృప్తి మరియు ఆందోళనను రేకెత్తించిందని ఆయన అన్నారు. ఈ పథకం వల్ల ఉద్యోగులు సర్వీసు కాలంలో జీతం, రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ లేని జీవితాన్ని ఎదుర్కొంటు న్నారని, ఇది ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిందని తెలిపారు. సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగులు "సీపీఎస్ వద్దు, ఓపీఎస్ ముద్దు" అని నినాదిస్తున్నారని, ఈ డిమాండ్‌ను రాజకీయ పార్టీల ఎజెండాలో చేర్చేందుకు విజ్ఞప్తులు చేస్తున్నామని మాచన పేర్కొన్నా రు. ఈ పథకం కింద ఉద్యోగి మరణిస్తే, అతని ప్రాన్ ఖాతాలో నామమాత్ర పు మొత్తం మాత్రమే కుటుంబానికి అందుతుందని, ఇది ఆర్థిక అన్యాయానికి దారితీస్తుం దని విమర్శించారు. ఈ విషయాన్ని అర్థం చేయించడానికి ఎన్నో సమావేశాలు, సభలు, వర్క్‌షాపులు నిర్వహిం చామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందు కు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమం కొనసాగుతోందని, సోషల్ మీడియా ద్వారా "సీపీఎస్ రద్దు కరో" నినాదాన్ని పాలకులకు చేర్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు. ఓపీఎస్ పునరుద్ధరణ ప్రతి ఉద్యోగి హృదయ ఘోషగా మారిందని, ఈ ఉద్యమం విజయవంతం కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కర్ణాటక ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సీపీఎస్ రద్దు కోసం పోరాడుతున్న ఇతర సంస్థల నాయకులు పాల్గొన్నారు. 'చలో ఢిల్లీ' కార్యక్రమం ద్వారా సీపీఎస్ రద్దు డిమాండ్‌ను మరింత ఉధృతం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మాచన తెలిపారు.



## తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితాలు ప్రజలందరికీ అందాలి

### సీనియర్ సివిల్ జడ్జి జి సబిత

**రామన్నపేట, జూన్ 2 (జనంసాక్షి):**
తెలంగాణ కోసం ప్రాణాలర్పించి తెలంగాణను సాధించుకున్న అమరవీరుల త్యాగ ఫలితాలు ప్రజలందరికీ అందాలని సీనియర్ సివిల్ జడ్జ్ జి సబిత అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు కోర్టు ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పేద పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ సీనియర్ అడ్వకేట్ ఉయ్యాల హనుమంతు గౌడ్ ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య ప్రధాన కార్యదర్శి మొగులయ్య, బర్ల డేవిడ్, కెమ రామదాసు, బాతరాజు అశోక్, గాలి లింగయ్య, ఏళ్ళ శ్రీశైలం, మామిడి వెంకటరెడ్డి, నోముల స్వామి, దినేష్, బాలరాజు, శ్రవణ్ కుమార్, గడ్డం నరసింహ, సూపరింటెండెంట్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో సత్తా చాటిన రేస్ కళాశాల

### జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు.



**కోదాడ, జనం సాక్షి:** జాతీయస్థాయి ఐఐటి కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై మే నెలలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఎంట్రన్స్ ఫలితాలను సోమవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కేటగిరి వారిగా ఇస్లావత్ ఉత్తేజ్ 988వ ర్యాంక్, పి .వంశీ 3110 వ ర్యాంక్, పి.సూర్యప్రకాష్ 3277, సయ్యద్ హుజైఫా 4477 ర్యాంకుల సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వసంత వెంక రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో పేరొందిన 23 ఐఐటి కళాశాలలో ప్రతి ఏడాది రేస్ విద్యార్థులు వివిధ కోర్సులలో ఇంజనీరింగ్ సీట్లు పొందుతున్నారు. ఈ ఏడాది అడ్వాన్స్ ఫలితాలలో 10 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ విద్యను రేస్ కళాశాల అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కరీంకుంట నక్షబాట పునరుద్ధరణ

### తాహసిల్దార్ కారును అడ్డుకున్న వెంచర్ నిర్వాహకులు



**శివ్వంపేట జూన్ 2 జనంసాక్షి:** శివ్వంపేట మండల పరిధిలోని కొంతాన్ పల్లి గ్రామ శివారులో ఉన్న వృంద వెంచర్ నిర్వాహకులతో కలిసి ఓరైతు కరింకుంట నక్షబాటను కబ్జా చేశారని రైతుల విన్నపంతో సోమవారం రెవెన్యూ అధికారులు, స్థానిక తహసీల్దార్ కమలాద్రి ఆధ్వర్యంలో భూ సర్వే చేపట్టి నక్షబాటను పునరుద్ధారించారు. అంతకుముందు రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి, అందులో ఉన్న అక్రమ ప్రహరీ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సమయంలో వెంచర్ నిర్వాహకులు గేటు వద్ద తహసీల్దార్ కారు కు టాక్టర్ ను అడ్డుపెట్టి, అడ్డుకున్నారు. దీంతో రెవిన్యూ అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేసి అసైన్డ్ భూమిలో ఉన్న వెంచర్ గేటును తొలగించామని తహసిల్దార్ తెలిపారు. ఈ సమయంలో తహసీల్దార్ కమలాద్రి వెంట ఆర్ఐ కిషన్, సర్వేయర్లు ఉన్నారు.

## రైతుల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం

- పదవికె వన్నె తెచ్చిన మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్
- ప్రత్యేకంగా అభినందించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మర్రిగూడ, జూన్ 2 (జనంసాక్షి) :** పదవి కొందరికి అలంకారంగా.. మరికొందరికి హెూదాని చూపించుకోవాలని తాపత్రయపడే నాయకులు ఎంతో మంది ఉంటారు, మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే ఆ పదవికి వన్నెతెచ్చిన నాయకుడిగా ఎదిగిన నక్క శ్రీనివాస్ యాదవ్, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నక్క శ్రీనివాస్ యాదవ్ బాధ్యతలు చేపట్టిన నుండి రైతుల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఆ చేపట్టినపదవికి వన్నె తెచ్చేలా కష్టపడి పనిచేస్తున్నారని, పదవి కి అటు పార్టీ కోసం పనిచేసే తీరు గొప్ప విషయమనిఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు, దేశానికి వెన్నెముకైనా రైతన్నలకు ఎక్కడ అన్యాయం జరిగిన ఉపేక్షించవద్దన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని అన్నారు.సోమవారం నక్క శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్రావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాతంగి నవీన్,దాసరి శ్రీనివాస్,ఐతగోని ఆంజనేయులు గౌడ్,మైత్రి అకాడమీ చైర్మన్ పాముల అశోక్ ముదిరాజ్, మెరీడియన్ స్కూల్ కరస్పాండెంట్ సురికంటి రవీందర్ రెడ్డి,చైర్మన్ వెంకట్ రెడ్డి,గ్యార వెంకటేష్,చాపల యాదయ్య, నక్క సాయితేజ,గాలయ్య పాల్గొన్నారు,

## పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- పోలీసులు మినహా ఏ సంస్థలు, కార్యకర్తలు స్వయంగా వాహనాలను అడ్డుకుంటే ఉపేక్షించేది లేదు
- చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అడిషనల్ డిసిపిలా అండ్ ఆర్డర్ ప్రసాదరావు




**ఖమ్మం రూరల్, జూన్ 2:( జనం సాక్షి)**
పశువుల అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) ప్రసాదరావు సోమవారం వెంకటగిరి క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అడిషనల్ డీసీపీ ప్రసాదరావు మాట్లాడుతూ, అక్రమ రవాణాను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో 24×7 నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. పశువుల రవాణా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, నిర్ధారిత పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) మరియు నిబంధనలను పాటించినట్లు నిర్ధారించుకోవాలని సిబ్బందికి సూచించారు. అక్రమ రవాణా జరిగినట్లు గుర్తిస్తే, సంబంధిత వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.
పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు పోలీసులు తప్ప, ఇతర సంస్థలు లేదా కార్యకర్తలు స్వయంగా వాహనాలను అడ్డుకోవడం ఉపేక్షించబడదని, అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఏదైనా సమస్య ఉన్నట్లయితే, పోలీసు అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. సరిహద్దు చెక్‌పోస్టులతో పాటు, జిల్లా కేంద్రంలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. బక్రీద్ సందర్భంగా భద్రతా ఏర్పాట్లుబక్రీద్ పర్వదినాన్ని మత సామరస్యంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకునేందుకు అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ముష్క రాజు తదితరులు పాల్గొన్నారు.



# రెచ్చిపోతున్న నల్లమట్టి మాఫియా

- విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ రవాణా
- అర్ధరాత్రి వేళల్లో భారీ ఓవర్ లోడ్లతో సహజ సంపధ తరలింపు
- రోజు మొత్తంలో ఒకే వేబిల్లుతో పది ట్రిప్పులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి!?

**మర్రిగూడ, జూన్ 2 (జనం సాక్షి) :**
రెచ్చిపోతున్న నల్ల మట్టి మాఫియా... విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ రవాణా.. నిబంధనలు తుంగలోకి... చూసి చూడనట్టు అధికారులు...ఒక్క ట్రిప్పు మట్టి కొట్టాలంటే రైతులకు సవాలక్ష అడ్డంకులు.. అడ్డుగా రైతుకు అక్కరకురాని చట్టాలు, మట్టి మాఫియాకు చట్టం చుట్టంగా మారిన వైనం.. తరలిపోతున్న సహజ సంపద. అడ్డు అదుపు లేకుండా నల్ల మట్టి వ్యాపారం, మామూళ్ల మత్తులో అధికారులు, రెడ్ కార్పొరేట్ వేసి మరి స్వాగతం పలుకుతున్న అధికారులంటూ ప్రచారం.. ఇక వివరాలలోకి వెళ్తే రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలంలోని నర్సంపల్లి, సుద్దపల్లి గ్రామాలలో గల చెరువుల నుండి భారీగా నల్ల మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా దళారులు.. నామమాత్రపు అనుమతులు పొంది వేలల్లో ఖర్చులు చేసి, లక్షలు దండుకుంటున్న ధోరణి.. అధికార పార్టీ రాజకీయ నాయకుల అండదండలతో విచ్చలవిడిగా తవ్వకాలు జరుపుతున్నారని అనేక ఆరోపణలు వినపడుతున్నాయి.. విలువైన సహజ సంపద హైదరాబాద్‌కు తరలి వెళ్తుంది, నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వేళల్లో వందల సంఖ్యల్లో, భారీ వాహనాలతో నల్లమట్టిని తరలిస్తున్నారు.. ఒంటి గంటను సైతం లెక్కచెయ్యకుండా, రాత్రి వేళల్లో ఓవర్ లోడ్లతో సహజ సంపధ తరలింపు, నిఘా వ్యవస్థకు చెంపపేటనే చెప్పుకోవాలి.. రోజు మొత్తంలో ఒకే వేబిల్లుతో పది ట్రిప్పుల వరకు నల్లమట్టి తరలింపు... ప్రభుత్వ ఆదాయానికి భారీ గండేనని అంటున్నారు స్థానికులు..!?
వాహనాలపై నెంబర్ ప్లేట్లు కనపడటం లేదని...నిర్లక్షపు డ్రైవింగ్ తో ప్రజలకు ప్రమాధాలకు దారి తీస్తుందని అంటున్నారు స్థానికులు..అనుమతి గోరంత... తొవ్వేది కొండంత అంటూ అధికారుల నిర్లక్ష్యంపై దుమ్మెత్తి పోస్తున్నారు చూపరులు.. ఈ తతంగం అంతా చూసిన మాల్ ప్రజలు ప్రభుత్వ అధికారులపై అనేక విమర్శలు చేస్తున్నారు.. అధికారుల నిఘా ఏమాత్రం లేదని, చుట్టం చూపుగా వారి అధికారాలు ఉన్నాయని, వాల్టా చట్టం, ఇరిగేషన్,మైనింగ్, విజిలెన్స్ అధికారులకు భారీగా ముడుపులు అందినట్లు ప్రచారం జోరుగా సాగుతుంది.. అధికారుల పర్యవేక్షణ లేకుండా చెరువులలో ఇష్టం వచ్చినట్టు తవ్వకాలు జరుపుతూ, అడ్డు చెప్పేవారే లేరు అన్నట్లుగా, కొనసాగుతున్న మట్టి వ్యాపారం, గ్రామస్తులు సైతం అడ్డుకున్నా ఆగడం లేదని గ్రామస్తులు అంటున్నారు.. వెంటనే ప్రభుత్వ అధికారులు అక్రమ మట్టి వ్యాపారంపై చర్యలు తీసుకోవాలని, ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## సామాజికంగా,ఆర్థికంగా,మైనారిటీలు అభివృద్ధి చెందాలి

### రౌండ్ టేబుల్ సమావేశలో మైనార్టీ సంఘాల నాయకులు



**సంగారెడ్డి టౌన్ జూన్ 2 (జనం సాక్షి) :**సంగారెడ్డి పట్టణ కేంద్రం సిటీ ఆడిటోరియంలో మిల్లి ఫోరం ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల సిబ్బందిత కలిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మైనార్టీ నాయకులు,మత పెద్దలు వివిధ మైనారిటీ సంఘాల నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాపరంగా సామాజికంగా,ఆర్థికంగా,మైనారిటీలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్ల మరియు కళాశాలలు ఏర్పాటు చేసిందని అన్నారు.
మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని . విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు నాణ్యతా సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.1లక్ష 40 వెలు ఖర్చు చేస్తుందని అన్నారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ లో బాల బాలికలకు పాఠశాలలు మరియు కళాశాలలలో ప్రవేశం పొందేందుకు సీట్లు ఖాళీగా ఉన్నాయని కావున తల్లిదండ్రులు మరియు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ పిల్లల భవిష్యత్తును మెరుగుపరచుకోవడానికి ఇది ఒక సువర్ణ అవకాశం అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ముఫ్తీ అస్లాం సుల్తాన్ కాస్మి, ఆరిఫ్ నూరి, రియాజ్ ఉద్దీన్, మౌలాన ఖమర్ ఆలం, ఎం ఎ హకీమ్, గౌస్ మొహియోద్దీన్, మిల్లి ఫోరం రాష్ట్ర సెక్రెటరీ డాక్టర్ ఉస్మాన్, సంగారెడ్డి అధ్యక్షుడు వహీద్, షా నవాజ్, ఉపాధ్యక్షులు షఫీ కుర్రహ్మాన్, ప్రధాన కార్యదర్శి ముక్తార్ హుస్సేన్, రషీద్, అబ్దుల్ గఫార్, జుల్ఫేకార్ అలీ మునీర్, రియాజ్ ,ప్రిన్సిపాల్ నజీర్, శ్రీశైలం లలిత, మోసిన్, అన్వర్, ఉమర్, షాఫియ ఇమ్రోజ్, సన తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని నిధులైనా తెస్తాం.. అభివృద్ధి చేస్తాం..

- భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** నియోజకర్గానికి ఎన్ని నిధులైనా తెస్తామని, ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సుభాష్ కాలనీ, సింగరేణి కమ్యూనిటి హాలులో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ అండ్ బి ద్వారా 120 కోట్లతో రహదారి పనులు, కమ్యూనిటి హాల్స్ ఇచ్చామని, 5 కోట్లతో చెల్పూర్ వద్ద బస్ స్టాండ్, అన్ని రోడ్లను బిటి రోడ్లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గణపురం వద్ద 40 ఎకరాలలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. ధరణి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ధరణిని రద్దు చేసి నిరుపేదలకు అందుబాటులోకి భూ భారతి చట్టం తెచ్చామని తెలిపారు. మంగళవారం నుండి జరుగనున్న భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. వర్గీకరణ 30 సంవత్సరాల నుండి జరుగుతుందని, సుప్రీంకోర్టు తీర్మానాన్ని అమలు చేయడానికి ఏ,బి,సి,డి వర్గీకరణ చేసినట్లు తెలిపారు. బిసి వర్గాలకు 48 శాతం రిజర్వేషన్స్ కల్పించనున్న ట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గానికి 3046 ఇందిరమ్మ ఇండ్లు, శాయంపేట మండలానికి 454 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి, చిట్యాల, గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లోని 211 మహిళా సంఘాలకు 16.50 కోట్లు, మున్సిపల్ పరిధిలోని 12 సంఘాలకు 2 కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో వ్యాపారాలు నిర్వహించి మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడించిందని ఈ కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సన్నర కాలంలో దాదాపు 58 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తెలిపారు. 4వేల కోట్ల రూపాయలతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోలు ఉచితంగా చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని పేదోళ్ళు కడుపునిండా అన్నం తింటున్నారని అన్నారు. డిబియం 38 ద్వారా బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. 14 కోట్లతో ప్రభుత్వ ప్రధాన వైద్య శాలలకు మూడవ అంతస్థు, అలాగే 203 వైద్యులు, సిబ్బంది పోస్టులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని, మీ నమ్మకాన్ని వమ్ము చేయక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇందిర మహిళ శక్తి, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, మహిళల స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నిరుపేదలను ప్రామాణికంగా తీసుకొని పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా జరిగినట్లు తెలిపారు. అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారుల ద్వారా లబ్ధిదారుల విచారణ నిర్వహించి ఎంపీడీవోల ద్వారా నుండి తనకు జాబితా వచ్చిందని అట్టి జాబితా ఆధారంగా తీసుకొని నిరుపేదలైన ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణాన్ని కోసం అవసరమైన వారు బ్యాంకు లింకేజీ రుణాన్ని వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడీ లోకీలాల్, డిఆర్డిఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, చిట్యాల, పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కిష్టయ్య, గణపురం సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో గోల్‌మాల్

**ములుగు/వెంకటాపూర్,జూన్02(జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇండ్ల వసతి కోసం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ డబుల్ బెడ్ రూం ఇండ్లు పేదల కోసం అయితే ములుగు జిల్లా వెంకాటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ లో వుండి వాళ్ళ కు దగ్గర వున్న వారికి ఇండ్లను మంజూరు చేయడం జరిగింది.మంత్రి సీతక్క స్వయం గా నల్లగుంట గ్రామం లోని గంపోనిపల్లి కి వచ్చి మరి హామీ ఇవ్వడం జరిగింది. అయిన ఆ గ్రామం లో ఒకరి కూడా ఇందిరమ్మ ఇండ్లు రాకపోవడం గమనార్హం.కమిటీ సభ్యుల తీరు పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా అధికారులు స్పందించి అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రజలు కోరారు.

## విద్య, ఉపాధి రంగాలపై ప్రత్యేక శ్రద్ధ

- తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్‌గా మారుస్తాం
- ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 2 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో ప్రగతి పథంలో ముందుకు వెళ్తుందని ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ ప్రజా సంబంధాల శాఖ) హర్కర వేణుగోపాల్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఉదయం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు పుష్పమాలతో నివాళులు అర్పించారు. అనంతరం నస్పూర్ లోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పోలీసులచే గౌరవ వందన స్వీకారించారు. జాతీయ పతాకం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్‌మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 58 పాఠశాలల నిర్మాణం చేపట్టాం. జిల్లాలోని దండేపల్లి మండలం రెబ్బెనపల్లి, చెన్నూర్ మండలం సోమనపల్లి, బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటు చేశాము. పాఠశాలల అభివృద్ధికి విద్యా కమీషన్ ఏర్పాటు చేశాం.రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో ఇప్పటికే గృహ నిర్మాణాలు ప్రారంభించి నిర్మాణ దశలను బట్టి లబ్దిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నాము. జిల్లాకు 11 వేల 258 ఇండ్లు కేటాయించగా 7 వేల 158 ఇండ్లు మంజూరు అయ్యాయి. గిరిజన ప్రాంతాలలోని చెంచులకు 10వేల గృహాలు కేటాయించాము. నిరుపేదలకు సంపన్నులు తినే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు . మహిళల సంక్షేమం కోసం మహిళలకు ఎన్నో పథకాలను ప్రారంభించామని అందులో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. 500 గ్యాస్ రాయితీ ఇస్తున్నామని పేర్కొన్నారు ప్రజా పాలన ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అన్ని రంగాల అభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు అనంతరం స్టాల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోదు అధికారులు పాల్గొన్నారు .



## పీఏసీఎస్ కార్యాలయ భవనం మొదటి అంతస్తు ప్రారంభం

**ములుగు/వెంకటాపూర్,జూన్02(జనం సాక్షి):** సోమవారం వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 25 లక్షల నిధులతో కార్యాలయ మొదటి అంతస్తు భవనం ను 10 లక్షల నిధులతో నిర్మించిన కాపొండ్ వాల్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,పిఎసిఎస్ చైర్మెన్ రమేష్, డిసిఓ సర్దార్ సింగ్,తహసిల్దార్ గిరి బాబు, ఎంపిడిఓ రాజు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బుర్ర కొమురయ్యను పరామర్శించిన జర్నలిస్టులు..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం శివారు ఫకీర్ గడ్డలో బుర్ర రాజీరు అనే స్వాతంత్ర సమరయోధుడు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మృతుని కుమారుడు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్యను సోమవారం స్థానిక జర్నలిస్టులు పరామర్శించి, ఓదార్పునిచ్చారు. మృతుడు రాజీరు చిత్ర పటానికి పూలు చల్లి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తడుక సుధాకర్ గౌడ్, పావుశెట్టి శ్రీనివాస్, ఎడ్ల సంతోష్, దొమ్మటి రవీందర్, గట్టు రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమం

- శాసనమండలి ఉపాధ్యక్షులు బండ ప్రకాష్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా అభివృద్ధి చెందుతున్నాయి నీ రాష్ట్ర శాసనమండలి ఉపాధ్యక్షులు బండ ప్రకాష్ అన్నారు. సోమవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకలు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ప్రజల ఆకాంక్ష ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా జండావిష్కరణ గావించి, జిల్లా సాధించిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే పకొ వలక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండ విటల్, కలెక్టర్ వెంకటేష్ , ఎస్పీ శ్రీనివాసరావు, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే వంద రోజుల ప్రణాళిక విజయవంతం

- వంద రోజుల అమలుపై అవగాహన ర్యాలీ ప్రారంభించిన మేయర్, ఎమ్మెల్యే
- 100 రోజుల ప్రణాళిక అమలు పై ప్రతిజ్ఞ
- సిబ్బందికి పి పి ఈ కిట్ల అందజేత



**వరంగల్ ఎంజీఎం, మే 2(జనంసాక్షి):** ప్రజల భాగస్వామ్యం తోనే వంద రోజుల ప్రణాళిక విజయవంతం అవుతుందని నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిలు అభిప్రాయపడ్డారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో 100 రోజుల ప్రణాళిక అమలు పై తెలంగాణ రైజింగ్ 2047' లో భాగం గా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ,మేయర్, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి పాల్గొని ఇందుకోసం రూపొందిన పోస్టర్ ను ఆవిష్కరించి కార్యక్రమ అమలుకు సంబంధించిన ప్రతిజ్ఞను అధికారులు సిబ్బంది చే నిర్వహింపజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ మాట్లాడుతూ బల్దియా తరఫు నిరంతరం కొనసాగే కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం సూచించిన 100 రోజుల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాలను 66 డివిజన్ల వ్యాప్తం గా ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు వారి డివిజన్ లలో అధికారులు సిబ్బంది సమన్వయంతో చేపట్టి 100 రోజుల్లో వరంగల్ నగరాన్ని స్వచ్ఛ నగరంగా క్లీన్ సిటీ గా తీర్చిదిద్దేలా కృషి చేస్తామని అన్నారు. ప్రజల భాగస్వామ్యం తోనే కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, కార్పొరేటర్లు అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి 100 రోజుల కార్యక్రమాల్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని, కమిషనర్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని మేయర్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్పు అనేది వరంగల్ జిల్లాలో తీసుకురావాల్సిన అవసరం ఉందని, కార్పొరేషన్ తో పాటు ప్రజలు కూడా ఇందులో భాగస్వాములై మార్పు తీసుకురావాలని కోరుతున్నానని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా తీసుకొని పాల్గొనాలని, ఏదైనా పని మొదలు పెట్టి కొనసాగిస్తే అది అలవాటుగా మారుతుందని, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంది పలుకాల్సి ఉందని, రొటీన్ గా కార్యక్రమాలు చేపడితే అభివృద్ధి కనిపించదని, మొక్కుబడిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే విజయవంతం కాలేవని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎం ఏ యు డి నుండి నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, విభాగాలలో స్పెషల్ యాక్టివిటీస్ లో భాగం గా డీసిల్టేషన్ డ్రైన్ లలో చెత్తను తొలగించడం, వాటర్ ట్యాంకులను శుభ్రపరచడం తో పాటు శానిటేషన్ కార్యక్రమం లో భాగం గా 100 రోజుల ప్రారంభ కార్యక్రమం సందర్భంగా నగరంలోని ఒక ప్రాంతాన్ని ఎన్నుకొని శుభ్రపరిచే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భం గా తెలిపారు.ఈ సందర్భం గా సిబ్బందికి పి పి ఈ కిట్ లను మేయర్ ఎమ్మెల్యే కమిషనర్ లు అందజేశారు. వందరోజుల కార్యక్రమ అవగాహన పై ఏర్పాటుచేసిన ర్యాలీని మేయర్ ఎమ్మెల్యే కమిషనర్లు సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం, మసూద్ కార్పొరేటర్లు దేవర కొండ విజయ లక్ష్మి, సురేందర్, కావేటి కవిత, ముష్కమల్ల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి..

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జూన్ 3 నుండి ఈ నెల 20 వరకు జిల్లాలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా, లక్ష్యాలను చేరుకునే విధంగా నిర్వహించాలని సోమవారం క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ సదస్సులపై రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు మండలాల వారిగా తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, సదస్సులపై అన్ని మండలాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. భూ సంబంధించిన అంశాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో పారదర్శకత ఉండాలని సూచించారు. ప్రతి మండలంలో ప్రజల సమస్యలు, భూ సంబంధిత వివాదాలు, పట్టాదారుల రికార్డులు, జనరల్ రెవెన్యూ పనితీరు మొదలైన అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని సమీక్షించాలని తెలిపారు. అధికారులందరూ పూర్తిస్థాయిలో పాల్గొని ప్రజలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో ఈ సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి సదస్సులో వచ్చిన అభ్యర్థనలపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని, అవసరమైతే పక్కా రికార్డుల ఆధారంగా సమస్యలను పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తు పక్కాగా రిజిస్టర్ లో నమోదులు చేయాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తున్నందున, ఈ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణపై ముందస్తుగా టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసిల్దార్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 02 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్టమహోత్సవం గ్రామపురోహితుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ విగ్రహ ప్రతిష్ట వేడుకలకు మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ము ఖ్య అతిథిగా హాజరై అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరి పైన ఉం డాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నా రు.ఇంతగొప్పగా ఆలయాన్ని నిర్మించడానికి సహ కరించినదాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దళితుల కోరిక మేరకు గ్రామంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయిస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో విగ్రహ దాత మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి,మాజీసర్పంచ్ చల్ల ఉమాసుధీర్ రెడ్డి, దాత, ప్రముఖ కాంట్రాక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రాపోలు మధుసూదన్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు రాపోలు శివ చరణ్ రెడ్డి, నాయకులు రాజేష్ నాయక్, పోకల నారాయణ, ఐలోని రాజు, మార్క రాజయ్య, సతీష్, రమేష్, తాటికొండ గ్రామపురోహితుడు జీడికంటి వరుణా చార్యులు, అర్చకులు ఎడవెల్లి శ్రీహరి ఆచార్య, జీడికంటి సంతోషాచార్యులు, ఆరుట్ల మణిదీపా చార్యులు,కిరణ్ కుమార్ ఆచార్యులు,రూపంకుం ట్ల సందీప్ చార్యులు పాల్గొన్నారు.బైండ్ల పూజారి మనోహర్ మాదిగ కుల పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ తోనే సామాజిక తెలంగాణ సాధ్యం

- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ రూరల్,జూన్ 2(జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ తోనే సామాజిక తెలంగాణ సాధ్యమని బీజేఎల్పీ నేత, నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు.అనంతరం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వస్తె బతుకులు బాగుపడతాయని, బంగారు తెలంగాణ అవుతుంది అనుకుంటే అప్పుల తెలంగాణ గా మార్చారని మండి పడ్డారు. ప్రజలు కలలు కన్న తెలంగాణ బీజేపీ తోనే సాధ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావుల రామనాథ్, మెడిసిమ్మరాజు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలను అమలు చేయాలి

- ఢిల్లీ పార్టీలతో రాష్టానికి ప్రయోజనం లేదు
- మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



**నస్పూర్ (జనంసాక్షి) :** కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఉన్న 6 గ్యారంటీలను అమలు చేయాలని, మాయమాటలతో మభ్యపెట్టె ఢిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ప్రయోజనం లేదని తెలంగాణ సమాజమంతా అప్రమత్తంగా వ్యవహరించాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు ఎగురవేశారు. అమరవీరుల స్థూపం వద్ద పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలో 14 ఏళ్ల అలుపెరుగని పోరాటంతో,ఉద్యమాల ద్వారా తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సహకారం అయిందని తెలిపారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ భారతదేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. తెలంగాణ తెలుగు ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకి, కేంద్ర సర్కారీ కూడా దిక్సూచిగా నిలిచిందని అని అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో పాటు గత పదేళ్లలో సాగిన తెలంగాణ ఉజ్వల ప్రయాణంలో కేసీఆర్ తో కలిసి నడిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకోని హామీలు ఎన్నో ఇచ్చి గద్దె ఎక్కి అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు విజిత్ రావు మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
3 జూన్ 2025
తెలంగాణ

# సిండికేట్‌గా దోపిడీ



## గ్రామాల్లో రోజురోజుకు పెరుగుతున్న బెల్ట్ షాపులు

- వైన్స్‌ల నుంచి ప్రత్యేక వాహనాల్లో బెల్ట్ షాప్‌లకు సరఫరా
- అధిక రేట్లకు మద్యం విక్రయాలు..
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ

**ఖమ్మం రూరల్, జూన్ 2 : (జనం సాక్షి )** ఖమ్మం రూరల్ మండలంలోని బెల్ట్ షాపుల ఆగడాలకు రోజు రోజుకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. వైన్స్ షాపుల యజమానుల అండ దండలతో బెల్ట్ షాపులు ఇష్టా రీతిన అధిక ధరలకు అమ్ముతూ పచ్చని గ్రామాల్లో మద్యం ఏరులై పారిస్తున్నారు. గ్రామాలలో తాగడానికి బుక్కెడు నీరు లేక పల్లెలు అనేక ఇబ్బందులు పడుతూ ఉన్నాయి. కానీ మండలంలో మద్యం దొరకని గ్రామాలు ఏ ఒక్కటి లేదంటే ఆశ్చర్య పోవాల్సిందేనని చెప్పాలి. మండలంలోని అన్ని గ్రామాలలో బెల్టు దందా జోరుగా కొనసాగుతుందంటే నమ్మాల్సిందే, మారు మూల గ్రామాలు కూడా మద్యం మత్తులో జోగుతున్నాయి. గ్రామాల్లో తండాలో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నయంటే అంటే ఏమాత్రం ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ లు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. రోజువారి కూలీలకు వెళ్లే ప్రజలు జేబులకు చిల్లు పడుతున్నాయి. కొంతమంది ప్రజలు అప్పులు చేసి మరి మద్యం తాగడంతో పలు కుటుంబాలు వీధి పాలవుతున్నాయి.

### మందు మొత్తం బెల్టు షాపులకే అమ్మకాలు

మండలంలోని వైన్ షాపుల యజమానులు బెల్టు షాపులకి మందు విక్రయించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కస్టమర్స్ కు నేరుగా అమ్మితే ఎమ్మార్పీ రేటు మాత్రమే వస్తుంది, అదే బెల్టు షాపులకు అమ్మితే ఎమ్మార్పీ రేటుకు ఒక బాటిలుకు 10 నుంచి 20 రూపాయలు అదనపు రేటు వస్తుందని ఉద్దేశంతో వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ, గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించేవారు బాటిల్ పై 30 రూపాయలు చొప్పున అధిక ధరలకు విక్రయిస్తూ ఉండటం గమనార్హం. వైన్ షాపులలో పేరు ఉన్న బ్రాండ్ల మద్యం ను వైన్ షాపులలో స్టాక్ పెట్టకుండా బెట్టు షాపులో స్టాక్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటూ జాగ్రత్త పడుతున్నారు. వైన్ షాపులకు వచ్చిన కస్టమర్లకు మాత్రం అడిగిన బ్రాండ్ లేదని ఇతర బ్రాండ్లకు చెందిన సీసాలను అంటగడుతూ డబ్బులు పోగేసుకుంటున్నారు. వైన్ షాప్ నిర్వహక్కంతో రోజు రోజుకు కొత్త బెల్ట్ షాపు పుట్టుకొస్తున్నట్లు మండల ప్రజలు వాపోతున్నారు.

### ప్రత్యేక వాహనాల ద్వారా బెల్ట్ కు సరఫరా

మండలంలో 5 లైసెన్స్ షాప్ లు ఉన్నాయి. వీటి ద్వారా అమ్మకాలు అక్కడే జరగాల్సి ఉండగా,వాటి ద్వారా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి మద్యాన్ని గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. గ్రామాలకు మద్యాన్ని అందించేందుకు ఏ దుకాణానికి ఏ గ్రామాలు అందుబాటులో ఉన్నాయో చూసుకుని ఆ వైన్స్ నుంచి ఆటోలో ఇతర వాహనాల ద్వారా బహిరంగంగానే మద్యాన్ని సరఫరా చేస్తున్నారు.ఈ మద్యం సరఫరా చేసేందుకు షాపులోనే పనిచేసే వారితో పాటు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వారి ద్వారా తమ వ్యాపారాన్ని దిన దినంగా అభివృద్ధి చేసుకుంటున్నారు. బెల్టు షాపుల్ని పెంచి పోషించేందుకు వారికి అప్పుల రూపంలో మద్యాన్ని అందించి మరింత సొమ్మును పోగు చేసుకుంటున్నారు. గ్రామాలలో బెల్టు షాపులు ఎక్కువ కావడంతో తాగిన చోటే గొడవలకు దిగటం, అవి కక్షులకు దారితీయడమే కాకుండా,బెల్ట్ షాపులు ఇళ్ల మధ్యలో ఉండటంతో మహిళలకు బయట తిరిగే వారు కూడా చాలా ఇబ్బందిగా మారింది.




### ముందు కిరాణం షాపు పేరు లోపల మద్యం అమ్మకాలు

మండలం లో అనేకమంది పేరుకే కిరాణా దుకాణాలు నిర్వహిస్తున్నట్లు బోర్డులు ఏర్పాటు చేసుకోని,లోపల మాత్రం జోరుగా మద్యం వ్యాపారం చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. బెల్టు షాపులు ఇండ్ల మధ్య లోనే ఉండటంతో, అర్ద రాత్రి వేళలో మందు బాబులు ఘర్షణలు పడుతూ హంగామా చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏర్లే పారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### ఎక్సైజ్ శాఖ చర్యలు శూన్యం

ప్రభుత్వం నుండి అనుమతి పొందిన 5 షాపులు ఉన్నాయి. వాటి నుండి మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో వున్నా బెల్టు షాపులకు తరలిస్తున్నారు. బెల్టు నిర్వహణకు ఎక్సైజ్ శాఖ ప్రోత్సాహం ఉందని కూడా పలు గ్రామాల్లో ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజలు మత్తులో చిత్తవుతున్న నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని, చర్యలు తీసుకోకపోవడంలో విఫలం అవుతున్నారని మండల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.



## మర్రిగూడలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

### కార్యాలయాన్ని ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### కార్యకర్తల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు

**మర్రిగూడ, జూన్ 2 (జనం సాక్షి) :** మర్రిగూడ మండల నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం నాడు ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలించారు, అలాగే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేశారు, కార్యకర్తలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు, మాజీ జెడ్పిటిసి మేతర్ యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైజింగ్ 2047 విజన్‌తో ప్రజాప్రభుత్వం ముందుకు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి ప్రతినిధి, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మాత్యులు దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 12 వ అవతరణ దినోత్సవానికి మంత్రి హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సంగారెడ్డి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్ కి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌కి జిల్లా యంత్రాంగానికి శుభాభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, కలెక్టర్ క్రాంతి వల్లూరి, అదనపు కలెక్టర్లు, ఆర్డీవో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ప్రపంచానికి పోటీపడుతున్న తెలంగాణ

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి హాజరైయ్యారు.జిల్లా యంత్రాంగం తరుపున జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లు పూల మొక్కలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా పోలీసు బలగాల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛంతో శ్రద్ధాంజలి ఘటించారు. తదనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. ప్రసంగం అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి కోసం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం ముక్తేశ్వరం గ్రామానికి చెందిన తెలంగాణ అమరుడు మహేష్ కోడలు ఈశ్వరమ్మ, ఉప్పునుంతల గ్రామానికి చెందిన తెలంగాణ అమరుడు బాలరాజ్ భార్య అలివేలు లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లతో కలిసి అమరుల కుటుంబాలను శాలువాతో ముఖ్యఅతిథి చిన్నారెడ్డి సన్మానించి, వారిని ఆప్యాయంగా పలకరించి బాగోగులను తెలుసుకున్నారు.పలువురు రైతులకు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలను అందజేశారు.




### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పెరేడ్ మైదానంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముందుగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే సాయి లహరి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చుట్టూ చుట్టూ చుక్కల జూడు చుక్కల నడుమ వీరుల జూడు అనే గీతానికి విద్యార్థుల నృత్యాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి.ఈ సాంస్కృతిక నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు, ప్రశంసా పత్రాన్ని ముఖ్యఅతిథి జి చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు, ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణానికి దూరంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

- నిర్మాణం గత పాలకుల నిర్ణయామే..!
- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** మెడికల్ కాలేజీ నిర్మాణం అంటూ జిల్లా ఆసుపత్రి కోసం మంజూరైనా కొత్త భవనంను పట్టణానికి దూరంగా (అప్పక్‌పల్లి దగ్గర) గత పదేళ్లు పరిపాలించిన పాలకుల నిర్ణయమే నని అక్కడ నిర్మించడం వల్లే నేడు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురైతున్నయని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి అన్నారు.సోమవారం నారాయణపేటలోని సివిఅర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పాలకులు అప్పక్ పల్లి గ్రామం దగ్గర కట్టింది మెడికల్ కాలేజీ కాదని,అది జిల్లా ఆసుపత్రి భవనం మన్నారు.ప్రస్తుతం మెడికల్ కాలేజీ నిర్మాణంలో ఉందన్నారు.మెడికల్ కాలేజీ విద్యార్థుల సౌకర్యం కోసం ప్రస్తుతం అందులో క్లాస్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.గత మూడు నెలల క్రితం ముఖ్యమంత్రి పర్యటనలో శిథిలావస్థలో ఉన్న జిల్లా ఆసుపత్రి గురించి వారి దృష్టికి వచ్చిందని, వెంటనే ఆసుపత్రిని అప్పక్ పల్లి దగ్గరకు తరలించాలని ఆదేశించారన్నారు.కానీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చేయలేదన్నారు.కానీ ప్రస్తుతం నారాయణపేట పట్టణంలో ఉన్న పాత హాస్పిటల్ వరుసగా కురుస్తున్న వర్షాలకు పెచ్చులు ఊడి పడి,శిథిలావస్థకు చేరిందని,వర్షం నీరు లోపటికి చేరుతుండటంతో ఈభవనంలో హాస్పిటల్ కొనసాగించడం ప్రమాదమని ఇంజనీర్లు పేర్కొనడం జరిగిందన్నారు. పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని కొనసాగించే ందుకు సరైన బిల్డింగ్ వసతి లేక పోవడం చేతనే గత్యంతరం లేక తప్పని పరిస్థితిలో జిల్లా ఆసుపత్రిని అప్పక్ పల్లి దగ్గర ఉన్న ఆసుపత్రి భవనంలోకి మార్చడం జరిగిందన్నారు.ఆసుపత్రి మార్చక పోతే పెచ్చులుడి అనుకోని సంఘటనలు జరగక ముందే,రాబోయే వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రిని మార్చడం జరిగింది, ప్రజలు సహకరించాలని కోరారు. ఆసుపత్రిని మార్చొద్దని కొందరు ప్రతిపక్ష పార్టీ నాయకులు సూచన లు చేస్తున్నారని,ప్రజల ఆరోగ్యంపై ఏ విధంగా ముందుకు వెళ్లాలో సలహాలు ఇస్తే స్వీకరిస్తానన్నారు. నారాయణపేట మెడికల్ కాలేజీలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇప్పటికే కోట్ల రూపాయల విలువ చేసే సిటీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఓ డాక్టర్ గా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేవిధంగా భవిష్యత్తులో నర్సింగ్ కాలేజీ,కంటి,చెవి,ఇతరత్ర వైద్య విద్యాను ఏర్పాటు చేస్తూ ఈ ప్రాంతాన్ని మెడికల్ హాబ్‌గా మారుస్తామన్నారు. కావున ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు వైద్య,ఆరోగ్యవిషయల్లో తగిన సూచనలు, సలహాలు ఇచ్చి ప్రభుత్వానికి,అధికారులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మెన్లు బండి. వేణుగోపాల్, జి. సుధాకర్, సీనియర్ నాయకులు గందే. చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో విద్యార్థుల ప్రతిభ


**బిజినేపల్లి (జనంసాక్షి) :** గత 31, ఒకటో తేదీల్లో హైదరాబాదులో గల ఘట్కేసర్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో మండలంలోని బిజినేపల్లి, వట్టెం, మంగనూర్ గ్రామాల నుండి 14 మంది విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించినట్లు వారు తెలిపారు. ఆరుగురు విద్యార్థులు సిల్వర్ మెడల్స్, ఆరుగురు విద్యార్థులు బ్రాంజి మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర టైక్వాండో సెక్రెటరీ మాస్టర్ శ్రీహరి, జిల్లా సెక్రెటరీ మాస్టర్ శేఖర్ అభినందనలు తెలిపారు.

## పాత బజార్ ప్రజలకు అనుగుణంగా రహదారి నిర్మాణం

- జాతీయ రహదారి నిర్మాణంలో అపోహలకు పోవద్దు
- మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్ల, జూన్ 2 (జనం సాక్షి): పట్టణంలో చేపడుతున్న 167వ జాతీయ రహదారి విస్తరణలో బాదేపల్లి పాత బజారుకు వెళ్లేందుకు రోడ్డు ఉందని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల తన పై రోడ్డు డిజైన్ మార్పు చేశారని వస్తున్న ఆరోపణల గురించి మాట్లాడుతూ జడ్చర్ల నుంచి కోదాడ వరకు, జడ్చర్ల నుంచి చించోడ్ వరకు జాతీయ రహదారి విస్తరణ భాగంగా నేషనల్ హైవే అధికారులు తనకు ముందుగా సమాచారం ఇవ్వలేదని టెండర్ ప్రక్రియ పూర్తి అయిన తరువాతే తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. మొదటి డిజైన్ వల్ల పాత బజార్, కొత్త బజార్ రెండు ప్రాంతాలకు వెళ్లేందుకు వీలు లేకుండా ఉండేదన్నారు. దీంతో టెండర్ అయిన కూడా అధికారులతో మాట్లాడి రెండు ప్రాంతాల ప్రజలకు అనుగుణంగా ఉండే విధంగా మార్పు చేయించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ చౌరస్తా పెద్దగా వస్తుందని, అంబేద్కర్ చౌరస్తా త్రిభుజ ఆకారంలో వస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల విగ్రహాల తొలగింపు కోసం నిర్వహించన సమావేశంలో జరిగిన గందరగోళంలో అధికారులు విగ్రహాలు తీయక పోతే బాదేపల్లి కి వెళ్లేందుకు రాదు అని అనడంతో ప్రజల్లో ఒక రకమైన తప్పుడు సంకేతం వెళ్లిందని దీంతో కొంత గందర గోళం మొదలైందన్నారు. అలాగే జాతీయ రహదారి విస్తరణ పనులలో ఇండ్లు ప్లాట్లు కోల్పోయిన బాధితులకు ఎక్కడ కూడా నష్ట పరిహారం ఇవ్వలేదని కేవలం యాభై ఫీట్ల తర్వాత కూడా నష్ట పోయిన వారికి మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బాధితులకు నష్ట పరిహారం ఇప్పిస్తా అనడం సంతోషమని బాధితులకు న్యాయం జరిగితే మంచిదే అన్నారు. ఇక పట్టణంలో విగ్రహాల తొలగింపు అధికారులకు సవాల్ గా మారిందని ప్రజలు, కుల సంఘాల నాయకులు, అన్ని పార్టీల నాయకులు కూడా విగ్రహాల తొలగింపుకు సహకరించాలని, రోడ్డు వేసిన తర్వాత తిరిగి వాటిని ప్రతిష్ట చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు రంజిత్ బాబు, మురళి, దేవ, ప్రశాంత్ రెడ్డి, నందకిశోర్ గౌడ్, ఉమాశంకర్ గౌడ్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.






## రోల్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం

- భూభారతి చట్టంతో భూరికార్డుల ఆధునీకరణ
- మహిళల ఆర్థిక స్వావలంబనకు మహాలక్ష్మి పథకం
- వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- రాజీవ్ యువవికాసంతో యువతకు ఉపాధి
- 30వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్-2047" అనే విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు బృహత్తర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

సంక్షేమం మరియు అభివృద్ధి తెలంగాణ రైజింగ్-2047" విజన్ డాక్యుమెంట్ సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్, పరిశ్రమలు, మరియు పర్యాటక రంగాల అభివృద్ధికి పారదర్శక విధానాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. ఈ డాక్యుమెంట్ రాష్ట్రాన్ని దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. గత 18 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చ డంలో గణనీయమైన పురోగతి సాధించిందని, 25,35,964 మంది రైతులకు రూ. 20,617 కోట్ల రుణమాఫీ అమలు చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులుతెలంగాణ వ్యవసాయ రంగంలో గత రెండు పంట సీజన్లలో (వానాకాలం, యాసంగి) సాధించిన దిగుబడి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింద ని మంత్రి గర్వంగా తెలిపారు. ప్రభుత్వం మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిందని, సన్నాల పంటకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందించడం ద్వారా రైతులను ప్రోత్సహించినట్లు వివరించారు. సూర్యాపేట జిల్లాలో 5,85,464 ఎకరాల వ్యవసాయ భూమి సాగులోకి వచ్చిందని, నాగార్జున సాగర్ ఎడమ కాలువ, మూసీ, మరియు శ్రీరామ్‌సాగర్ స్టేజ్-2 ద్వారా సమృద్ధిగా నీటిని అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 50,992 కొనుగోలు కేంద్రాల ద్వారా 3,25,601 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ. 550.54 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు, అలాగే 7,128 మంది రైతులకు రూ. 25.17 కోట్ల బోనస్ చెల్లించినట్లు వెల్లడించారు.

నీటిపారుదల రంగంలో ఆధునికీకరణనీటిపారుదల రంగంలో వినూత్న సంస్కరణలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ (రూ. 184.60 కోట్లు), జానపహాడ్ బ్రాంచ్ కెనాల్ (రూ. 52.11 కోట్లు) ఆధునికీకరణ, హుజూర్‌నగర్ మరియు కోదాడ డివిజన్లలో రూ. 13 కోట్లతో కొత్త కార్యాలయ భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉన్న ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించడం తో పాటు, కొత్త పథకాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు.

చరిత్రాత్మక ఘట్టంరాష్ట్ర వ్యాప్తంగా 3.10 కోట్ల మందికి (జనాభాలో 84%) రూ. 13,000 కోట్ల వ్యయంతో ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సూర్యాపేట జిల్లాలో 3,26,057 మందికి 6,258 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందించామని మంత్రి పేర్కొన్నారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి 18,766 మెట్రిక్ టన్నుల బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్నామని, అర్హులైన వారికి 18 కిలోలు, అంత్యోదయ లబ్ధిదారులకు 105 కిలోలు, అన్నపూర్ణ లబ్ధిదారులకు 30 కిలోల బియ్యం అందిస్తున్నామని వివరించారు. సూర్యాపేట జిల్లాలో 22,913 కొత్త తెల్ల రేషన్ కార్డు దరఖాస్తుల్లో 9,529 ఆమోదం పొందాయని, 45,701 కొత్త కుటుంబ సభ్యులను నమోదు చేసినట్లు తెలిపారు.

భూ రికార్డుల ఆధునికీకరణభూ రికార్డుల గందరగోళాన్ని నివారించేందుకు భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని, 3 నుండి 22 మండలాల్లో పైలట్ ప్రాజెక్టులు విజయవంతమై, దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగంలో 607 మంది రైతులకు 1,876 ఎకరాల్లో డ్రిప్ ఇరిగేషన్ కోసం రూ. 3.58 కోట్ల సబ్సిడీ, 1,54,220 మంది రైతులకు రూ. 116.42 కోట్లతో ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించామని వెల్లడించారు.

విద్య, ఉపాధి మరియు నగరాభివృద్ధివిద్యారంగంలో రూ. 20.40 కోట్లతో 571 పాఠశాలలను ఆధునికీకరించామని, యువతకు ఉపాధి, విద్యా అవకాశాల కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు గ్లోబల్ సమ్మిట్, మిస్ వరల్డ్, బయో ఆసియా వంటి కార్యక్రమాలు నిర్వహించామని, మెట్రో రైలు విస్తరణ, 30,000 ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి రూట్ మ్యాప్ రూపొందించామని వివరించారు. శాంతి భద్రతల కోసం షీ-టీమ్స్, లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రాములతో మహిళలు, పిల్లల రక్షణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో అధికారులు పారదర్శకంగా పనిచేయాలని, ప్రజల ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఎమ్మెల్యే మందుల సామెల్, అడిషనల్ కలెక్టర్ రాంబాబు, రైతు వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీవో వేణుమాధవ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# వ్యవస్థలో మూలుగుతున్న రూ.2000 నోట్లు!



**జనంసాక్షి:**రెండు వేల రూపాయల నోట్లకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక గణాంకాలు వెల్లడించింది. రూ.2000 నోట్లు రద్దయి రెండేళ్లు గడిచినా ఇంకా చెలామణిలో ఉన్నాయని ఆర్‌బీఐ సోమవారం విడుదల చేసిన రిపోర్ట్‌లో తెలిపింది.మే 31, 2025 వరకు ఇంకా వ్యవస్థలో రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఉన్నాయని చెప్పింది. 2023 మే 19 నాటికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.26% మాత్రమే తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది.2023 మే 19న చలామణిలో ఉన్న రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ ప్రకటన రోజున చలామణిలో ఉన్న రూ.2000 నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్ల నుంచి 2025 మే 31 నాటికి రూ.6,181 కోట్లకు పడిపోయిందని ఆర్‌బీఐ పేర్కొంది. రూ.2000 నోట్ల రద్దు సమయంలో 2023 అక్టోబర్ 7 వరకు బ్యాంకు శాఖల్లో వీటి డిపాజిట్ లేదా మార్పిడి చేసుకునే అవకాశం ఉందని ఆర్‌బీఐ తెలిపింది. దాంతో చాలా మంది వారి వద్ద ఉన్న నోట్లను సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించి మార్చుకున్నారు. అప్పటికీ మార్చుకోలేనివారు ఆ తేదీ తరువాత దేశవ్యాప్తంగా ఆర్‌బీఐకు చెందిన 19 కార్యాలయాల్లో ఈ నోట్లను మార్చుకునే వీలు కల్పించింది.2023 అక్టోబరు 9 నుంచి ఆర్‌బీఐ ఇష్యూ కార్యాలయాలు రూ. 2000 నోట్లను బ్యాంక్ ఖాతాలలో డిపాజిట్ చేయడానికి స్వీకరిస్తున్నాయి.

## ఈపీఎఫ్‌వో యాక్టివేషన్ గడువు పెంపు

**జనంసాక్షి:**ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఈఎల్ఐ) పథకానికి సంబంధించి ముఖ్యమైన చర్యల గడువును ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) మరోసారి పొడిగించింది.ఉద్యోగులు తమ యూనివర్సల్ అకౌంట్ నెంబర్ (యూఏఎన్)ను యాక్టివేట్ చేసుకుని బ్యాంక్ అకౌంట్‌ను ఆధార్‌తో లింక్ చేసుకోసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగించింది.యూఏఎన్ అనేది వేతన ఉద్యోగులకు ఈపీఎఫ్ఓ ఇచ్చే 12 అంకెల సంఖ్య. ఇది ప్రతి వ్యక్తికి ప్రత్యేకమైనది. వ్యక్తి ఉద్యోగం మారినప్పటికీ ఒకేలా ఉంటుంది. ఉద్యోగులు తమ పీఎఫ్ ను ఆన్‌లైన్లో సులభంగా యాక్సెస్ చేసుకోవడానికి, నిర్వహించడానికి యూఏఎన్ సహాయపడుతుంది.ఉద్యోగులు ఆధార్ ఆధారిత ఓటీపీ (వన్ టైమ్ పాస్వర్డ్) ఉపయోగించి తమ యూఏఎన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. ఆ ప్రక్రియ ఎలాగో చూడండి..ఈపీఎఫ్ఓ మెంబర్ పోర్టల్‌ను సందర్శించండి.

# ఇన్సూరెన్స్ ఇకపై ఈజీకాదు

## నూతన నిబంధనలు తేనున్న బీమా సంస్థలు!




**జనంసాక్షి:**దేశ బీమా రంగంలో భారీ మార్పు రాబోతోంది. పారదర్శకతను పెంపొందించడం, మోసాలను అరికట్టడంలో భాగంగా రిస్క్ అంచనా కోసం జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ సిబిల్ వంటి క్రెడిట్ స్కోరింగ్ వ్యవస్థను తీసుకొచ్చేపనిలో ఉన్నట్లు తెలుస్తోంది.ఈ స్కోరింగ్ వ్యవస్థ అమల్లోకి వస్తే ఇన్సూరెన్స్ తీసుకోవడం అంత సులువుగా ఉండదు. ముఖ్యంగా ఫ్రాడ్ హిస్టరీ ఉన్న హైరిస్క్ వ్యక్తులను గుర్తించేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలకు సులభమవుతుంది.బ్యాంకులు రుణ దరఖాస్తుదారులను వారి క్రెడిట్ హిస్టరీ ఆధారంగా ఎలా అంచనా వేస్తాయో, బీమా ప్రొవైడర్లు కూడా దరఖాస్తుదారులను వారి గత బీమా రికార్డుల ఆధారంగా మదింపు చేస్తారు. క్లీన్ క్లెయిమ్స్ చరిత్ర ఉన్న వ్యక్తులు తక్కువ ప్రీమియంల నుండి ప్రయోజనం పొందవచ్చు. ఇక మోసపూరిత క్లెయిమ్‌లకు పాల్పడిన చరిత్ర ఉన్నవారు ఎక్కువ ప్రీమియం చెల్లించాల్సి రావచ్చు. కవరేజీ తిరస్కరణను కూడా ఎదుర్కోవచ్చు.ప్రస్తుతం బీమా రంగంలో మోసపూరిత క్లెయిమ్‌లు ఏటా రూ.12,000-రూ.15,000 కోట్లుగా ఉన్నాయి. ఇది బీమా సంస్థలకు సవాలుగా మారింది. బీమా క్రెడిట్ స్కోర్లను అమలు చేయడం ద్వారా తప్పుడు క్లెయిమ్‌లను తగ్గించడం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, మరింత ప్రీమియంలతో పాలసీలను అందించేందుకు బీమా కంపెనీలకు వీలవుతుంది. ఇది బాధ్యతాయుతమైన పాలసీదారు ప్రవర్తనను ప్రోత్సహిస్తుందని, బీమా ఉత్పత్తులకు విస్తృత అందుబాటును నిర్ధారిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. క్రెడిట్ స్కోరింగ్ వ్యవస్థ భారత బీమా పరిశ్రమకు గేమ్ ఛేంజర్‌గా మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు, గోప్యత, డేటా వినియోగానికి సంబంధించి ఆందోళనలు ఉన్నప్పటికీ, నియంత్రణ సంస్థలు డేటా సంరక్షణ చట్టాలను ?కచ్చితంగా పాటిస్తామని హామీ ఇస్తున్నాయి. ఇటు బీమా కంపెనీలకు, అటు పాలసీదారులకు ఇద్దరికీ ప్రయోజనం చేకూర్చే ఈ బీమా క్రెడిట్ స్కోరింగ్ వ్యవస్థ 2026 ప్రారంభం నాటికి అమల్లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

# నెలలో 22,315 యూనిట్లు సరఫరా

## కియా ఉనికి బలోపేతం

**జనంసాక్షి:**భారత ఆటోమోటివ్ మార్కెట్‌లో కియా ఇండియా తన ఉనికిని బలోపేతం చేస్తున్నట్లు తెలిపింది. మే 2025లో దేశీయంగా డీలర్లకు పంపించిన కార్ల సరఫరాలో సంవత్సరం ప్రాతిపదికన 14% వృద్ధిని నమోదు చేసినట్లు పేర్కొంది.మే 2023లో 19,500 యూనిట్లతో పోలిస్తే మే 2025లో కంపెనీ 22,315 యూనిట్లను సరఫరా చేసినట్లు బిల్లులు దాఖలు చేసింది. ఈ పెరుగుదల కియా పోర్ట్‌ఫోలియోకు పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను ప్రతిబింబిస్తుందని కంపెనీ చెప్పింది.కియా లైనప్‌లో ఇటీవల ఆవిష్కరించిన కారెన్స్ క్లావిస్ మోడల్ గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని అధికారులు చెప్పారు. ఈ మోడల్ స్టైల్, ఫంక్షనాలిటీ, అత్యాధునిక టెక్నాలజీ వినియోగదారులకు ఆకర్షిస్తుందని తెలిపారు. కాంపాక్ట్ ఎస్‌యూవీల నుంచి ప్రీమియం ఎంపీవీల వరకు వివిధ రకాల వాహనాలను అందించడంపై సంస్థ దృష్టి సారించిందని పేర్కొన్నారు.



## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.25 | ₹ 5.27 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 89,500 (22 క్యారెట్లు) | ₹ 97,640 (24 క్యారెట్లు) |
|---|---|

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్ ₹ 1,11,000

# పన్ను ఆదా కోసం ఫేక్ చేస్తే.. కొత్త రూల్స్‌తో కొరడా




**జనంసాక్షి:**ప్రస్తుతం ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ దాఖలు సీజన్ నడుస్తోంది. ఐటీఆర్ ఫైలింగ్‌కు గడువు సాధారణంగా జూలై 31 వరకూ ఉండగా ఈసారికి ఆ గడువును సెప్టెంబర్ 15కు పెంచింది ప్రభుత్వం.ట్యాక్స్ ఫైలింగ్ అంటేనే అందరి దృష్టి ట్యాక్స్ డిడక్షన్లపైనే ఉంటుంది. అయితే కొంతమంది పన్ను ఆదా కోసం తప్పుడు ట్యాక్స్ డిడక్షన్లతో మోసానికి పాల్పడుతున్నారు.ఆదాయపు పన్ను శాఖ ఇటీవల చేసిన దర్యాప్తులో 90,000 మందికి పైగా వేతన జీవులు తప్పుడు మినహాయింపులు క్లెయిమ్ చేసినట్లు తేలింది. ఇది దేశ పన్ను ఖజానాకు రూ.1,070 కోట్లకు పైగా నష్టాన్ని కలిగించింది. దీంతో ఆదాయపు పన్ను శాఖ ఈసారి ఫైలింగ్ ప్రక్రియను కఠినతరం చేసింది. మోసపూరిత పన్ను మినహాయింపులు క్లెయిమ్ చేయడం ఇప్పుడు అంత సులువు కాదు. నవీకరించిన ఆదాయపు పన్ను రిటర్న్ యుటిలిటీలు ఐటీఆర్ -1, ఐటీఆర్ -4 ఇప్పుడు ఆదాయపు పన్ను చట్టంలోని కీలక విభాగాలలో మినహాయింపులకు బలమైన రుజువును కోరుతున్నాయి.ఎల్ఐసీ, పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్ వంటి పెట్టుబడులను కవర్ చేసే సెక్షన్ 80సీ కింద చేసే క్లెయిమ్‌లలో పాలసీ నంబర్లు లేదా డాక్యుమెంట్ ఐడీలు ఉండాలి. సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా కోసం, పన్ను చెల్లింపుదారులు బీమా కంపెనీ పేరు పాలసీ నంబర్‌ను పేర్కొనాల్సి ఉంటుంది. రుణాలపై కోరే మినహాయింపులనూ ప్రభుత్వ కఠినతరం చేసింది. సెక్షన్ 80ఈ, 80ఈఈ, 80ఈఈఏ కింద క్లయిమ్ చేసే ఎడ్యుకేషన్, హోమ్ లోన్ బెనిఫిట్స్ కు బ్యాంకుల పేర్లు, లోన్ అకౌంట్ నంబర్లు, మంజూరు తేదీలతో సహా సవివరంగా వెల్లడించాల్సి ఉంటుంది. సెక్షన్ 80ఈఈబీ కింద ఎలక్ట్రిక్ వాహనాల మినహాయింపుల కోసం, వాహన రిజిస్ట్రేషన్ సెక్షన్ 80ఈఈబీ కింద ఎలక్ట్రిక్ వాహనాల మినహాయింపుల కోసం, వాహన రిజిస్ట్రేషన్ నంబర్లను కూడా వెల్లడించాలి.ట్యాక్స్ ఫైలర్లు చేసిన క్లెయిమ్‌లను క్రాస్ చెక్ చేయడానికి ఆదాయపు పన్ను శాఖ వార్షిక సమాచార ప్రకటన (ఏఐఎస్) ను ఉపయోగించుకుంటుంది. నకిలీ క్లెయిమ్‌లను అరికట్టడం, జవాబుదారీతనాన్ని పెంపొందించడం, ఆటోమేటెడ్ వెరిఫికేషన్ ద్వారా సమ్మతిని పెంచడం ఈ కఠిన నిబంధనల లక్ష్యం. కాబట్టి పన్ను చెల్లింపుదారులు తాము చేసే ప్రతి మినహాయింపునకు సరైన డాక్యుమెంటేషన్‌తో రుజువు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో విఫలమైతే పన్ను బకాయిపై 200 శాతం జరిమానాను 24 శాతం వార్షిక వడ్డీతో చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాదు.. సెక్షన్ 276సీ కింద దర్యాప్తును కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# మొక్కలపై మక్కువ..

## ఇంట్లో స్వచ్ఛమైన గాలి కోసం విరివిగా పెంచుకుంటున్న నగరవాసులు

ఇంట్లో స్వచ్ఛమైన గాలి కోసం మొక్కలను పెంచుకుంటున్నారు. దాంతో అందం, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు సూచిస్తున్నారు.హోమ్ గార్డెనింగ్ మొక్కల ప్రత్యేకత ఏంటంటే.. వీటికయ్యే వ్యయం చాలా తక్కువ. నిర్వహణ కూడా తేలికే. పైగా అందంగా, అద్భుతమైన డిజైన్లతో అలంకారప్రాయంగా ఉంటాయి.ఇండోర్ గార్డెనింగ్‌పై ఆసక్తి ఉన్న వాళ్ల తొలి ప్రాధాన్యం స్నేక్ ప్లాంట్‌కే. నిర్వహణ అత్యంత సులువు. తక్కువ నీటి అవసరం ఉంటుంది. చీకటి ప్రదేశంలో, గది మూలల్లోనూ ఇది పెరుగుతుంది. తక్కువ కాంతిలో ఉంచినప్పటికీ.. స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల చేస్తుంది. నిలువుగా పెరుగుతుంది.మధ్యస్థ స్థాయిలో సూర్యరశ్మి లేదా పరోక్ష పద్ధతిలో సూర్యకాంతిలోనూ పెరగడం రబ్బర్ ప్లాంట్ ప్రత్యేకత. దీనికి ఆకులు పెద్ద సైజ్‌లో ఉంటాయి. అందువల్ల గాలి నుంచి వచ్చే వ్యర్థాలు, దుమ్ము, ధూళి కణాలను సులువుగా గ్రహిస్తాయి. ఈ మొక్క ఆకులను తరుచూ శుభ్రం చేస్తుండాలి. ప్రతిరోజూ ఒకే సమయంలో ఒకే పరిమాణంలో నీటిని పోయాలి. లేకపోతే ఆకులు రాలిపోయే ప్రమాదం ఉంది.గార్డెనింగ్ ఔత్సాహికులు, అనుభవజ్ఞులకు మనీ ప్లాంట్ సరైన మొక్క. నిర్వహణ కోసం పెద్దగా కష్టపడాల్సిన పన్లేదు. అంత త్వరగా ఎండిపోదు. ఇంటి గాలిలోని బెంజెన్లు, ఫార్మాల్డిహైడ్ వంటి విష రసాయనాలను మనీ ప్లాంట్ గ్రహిస్తుంది. వీటిని కుండీల్లో, బుట్టల్లో ఎక్కడైనా వేలాడదీయవచ్చు లేదా నీటి గిన్నెలలో కూడా పెంచుకోవచ్చు. ఇవి నిలువుగా పెరుగుతుంటాయి. ఇంటి లోపల, ఆరుబయట, ప్రవేశ ద్వారం వద్ద వీటిని ఉంచుకోవచ్చు. ఏ మొక్కకైనా సరే అతిగా నీళ్లు పోయకూడదు. ఎంత పరిమాణంలో నీటిని పోయాలో తెలుసుకోవాలంటే అది ఉండే మట్టిని పరిశీలించాలి.కాలుష్య కారకాలను తొలగించడం, కార్బన్ మోనాక్సైడ్, అమ్మోనియా ఫార్మాల్డిహైడ్, ట్రైక్లోరెథైలీన్‌లను పీల్చుకోవటంలో, ఇండోర్‌లోని గాలిని శుభ్రం చేయడంలో పీస్ లిల్లీలు అద్భుతంగా పనిచేస్తాయన్న విషయం చాలా మందికి తెలియదు. ఇది పుష్పించే మొక్క కాదు. ఇది ఉష్ణమండల ప్రాంతాల నుంచి వస్తుంది. ఇది పెరగాలంటే నేల, తేమ అవసరం. దీనికి తరుచూ నీళ్లు పోస్తుండాలి. ఆకులు పడిపోతున్నాయంటే నీటి అవసరం ఉందన్న విషయం మీరు గ్రహించాలి.ఈ మొక్కలు ఆకుపచ్చ, ఎరుపు రంగులతో పాటు అనేక రకాలుగా వస్తాయి. చైనీస్ ఎవర్‌గ్రీన్ లేదా ఆగ్లోనెమాస్ బహుముఖ ప్రయోజనాలు ఉండే మొక్కలు. వీటి నిర్వహణ సులువు. అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుంటాయి. వీటిని ఇంటీరియర్ డిజైనింగ్‌లో వినియోగించుకోవచ్చు. అధిక స్థాయిలో ఆక్సిజన్‌ను విడుదల చేయడంతో పాటు హానికారక రసాయనాలను పీల్చుకుంటాయి. అన్ని వాతావరణ పరిస్థితుల్లో.. ఇంట్లో ఎక్కడైనా ఈ మొక్కలు పెరుగుతాయి.



# విమానయాన రంగంలో పెట్టుబడులకు అద్భుత అవకాశాలు

ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ (ఎంఆర్ఓ) సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టుబడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. "ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాం" అన్నారు. ప్రపంచ స్థాయి విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు.

## లవర్‌ను నమ్మి 30 కోట్ల కానుక..

# పుట్టినరోజున అదిరిపోయే ట్విస్ట్

మాంట్రియల్: మాజీ ప్రియుడికి వచ్చిన రూ.30 కోట్ల లాటరీ సొమ్ము తీసుకోని ఓ యువతి తన కొత్త ప్రియుడితో పారిపోయింది. జరిగిన మోసాన్ని గుర్తించి లబోదిబోమన్న ఆ బాధితుడు తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధితుడు కోర్టుకెక్కాడు. ఈ సంఘటన కెనడాలో చోటుచేసుకుంది. అసలేం జరిగిందంటే.. విన్నీపెగ్ పట్టణానికి చెందిన లారెన్స్ క్యాంప్‌బెల్, క్రిస్టల్ యాన్ మెక్‌కే ప్రేమించుకున్నారు. ఏడాదిన్నరపాటు కలిసి ఓ హోటల్ గదిలో జీవించారు. క్యాంప్‌బెల్ 2024లో ఓ లాటరీ టికెట్ కొన్నాడు. ఆ టికెట్‌కు ఇటీవలే జాక్‌పాట్ తగిలింది. క్యాంప్‌బెల్ 5 మిలియన్ డాలర్ల సొమ్ము గెలుచుకున్నాడు. కానీ, ఈ డబ్బు తీసుకోవాలంటే అతడి వద్ద సరైన గుర్తింపు కార్డు లేదు. బ్యాంకు ఖాతా కూడా లేదు. వెస్ట్రన్ కెనడా లాటరీ కార్పొరేషన్ నుంచి లాటరీ సొమ్ము తీసుకోవడానికి తన ప్రియురాలి సాయం కోరాడు. ఆమెను పూర్తిగా నమ్మాడు.ఈ క్రమంలో ఆమె తన ఐడీ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించడంతో ఎట్టకేలకు లాటరీ సొమ్ము ఆ ఖాతాలోకి చేరింది. ఆ సయయంలో లారెన్స్ క్యాంప్‌బెల్, క్రిస్టల్ యాన్ మెక్‌కే నమూనా చెక్కును చేతపట్టుకొని ఫొటోలకు, వీడియోలకు ఫోజులిచ్చారు. ఇది తనకు క్యాంప్‌బెల్ ఇస్తున్న పుట్టినరోజు కానుక అంటూ ఆమె మురిసిపోయింది. నిజానికి ఆ యువతి అప్పటికే మరో వ్యక్తితో ప్రేమలో పడింది. పాత ప్రియుడికి చెందిన రూ.30 కోట్లలో అతడికి చిల్లిగవ్వ కూడా ఇవ్వకుండా కొత్త ప్రియుడితో పరారయ్యింది. అతడితో సంబంధాలు తెంచేసుకుంది. ఫోన్‌లో కూడా దొరకలేదు. కొన్ని రోజుల తర్వాత ఆమె ఆచూకీ కనిపెట్టగలిగాడు. మరో వ్యక్తితో పడకపై ఆమెను చూశాడు. తాను దారుణంగా మోసపోయినట్లు గుర్తించిన క్యాంప్‌బెల్ న్యాయం కోసం కోర్టును ఆశ్రయించాడు.

# ఒంటరి నిర్బంధమే... భరించలేని శిక్ష

## జపాన్ జైళ్లలో దుర్భర పరిస్థితులు

**దశాబ్దాలుగా మారని చట్టాలు 'హకామడ' ఉదంతంతో మళ్లీ తెరపైకి**

**ఇవావో హకామడ. ఇటీవల అంతర్జాతీయంగా మారుమోగిన కేసు.**



జపాన్‌లో శిక్షల తీవ్రత, అక్కడి నేర న్యాయవ్యవస్థ గురించి మరోసారి చర్చకు తెరతీసిన కేసు. 89 ఏళ్ల హకామడ మాజీ ప్రొఫెషనల్ బాక్సర్. తను పనిచేసే సంస్థ యజమానిని, అతడి కుటుంబాన్ని హత్య చేశాడన్న ఆరోపణలపై 1968లో కోర్టు అతనికి మరణశిక్ష విధించింది.దాని అమలును పెండింగ్‌లో పెట్టడంతో ఏకంగా 50 ఏళ్లకు పైగా జైలు జీవితం గడిపాడు! ప్రపంచంలో అత్యంత ఎక్కువ కాలం జైలు జీవితం గడిపిన మరణశిక్ష ఖైదీగా రికార్డులకెక్కాడు. అయితే, పోలీసుల చిత్రహింసలకు తట్టుకోలేకే చేయని నేరాన్ని ఒప్పుకోవాల్సి వచ్చిందని హకామడ ఇటీవల వాపోయాడు. ఈ కేసులో సాక్ష్యాలు తారుమారైనట్టు షిజుయోకా జిల్లా కోర్టు కూడా 2024 మార్చిలో అనుమానం వ్యక్తం చేసింది. పునర్విచారణకు ఆదేశిస్తూ హకామడను విడుదల చేసింది. అనంతరం 2024 సెప్టెంబర్ 26న అతన్ని నిర్దోషిగా ప్రకటించింది.అర్ధశతాబ్దానికి పైగా అక్రమంగా నిర్బంధించినందుకు 21.7 కోట్ల యెన్లు (సుమారు రూ.12.5 కోట్లు) నష్టపరిహారంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. జపాన్‌లో అత్యధిక క్రిమినల్ నష్టపరిహారంగా ఇది రికార్డు సృష్టించింది. దీని వెనక హకామడ సోదరి హిడెకో దశాబ్దాల పోరాటం దాగుంది. లాయర్లను కలవడం, పిటిషన్లు వేయడం, ప్రజా మద్దతు కూడగట్టడం... ఇలా ఆమె చేయని ప్రయత్నం లేదు. కానీ సోదరుడు ఎట్టకేలకు విడుదలయ్యాడన్న ఆనందం కూడా ఆమెకు మిగల్లేదు. 55 ఏళ్ల ఒంటరి నిర్బంధం హకామడ మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బ తీయడమే అందుకు కారణం. జపాన్ జైళ్లలో ఖైదీల దుస్థితికి ఇది తాజా తార్కాణంగా నిలిచింది. జపాన్ జైళ్లలో అత్యంత కఠిన నిబంధనలు అమలవుతాయి. పలు నేరాలకు ఒంటరి నిర్బంధాన్ని శిక్షగా అమలు చేస్తారు. తోటి ఖైదీలతో మాట్లాడటం దేవుడెరుగు, తమలో తాము కూడా గట్టిగా మాట్లాడుకునేందుకు అనుమతి ఉండదు! పైగా వారిని కలిసేందుకు కుటుంబీకులు, లాయర్లను తప్ప స్నేహితులతో పాటు ఎవరినీ అనుమతించరు. ఉత్తర ప్రత్యుత్తరాలను పూర్తిగా సెన్సార్ చేస్తారు. వ్యక్తిగత వస్తువులను అత్యంత పరిమితంగా అనుమతిస్తారు. కూర్చోవడం, నడవడం, మాట్లాడటం, తినడం, నిద్రపోవవడం అన్నీ పక్కాగా టైం ప్రకారం చేయాల్సిందే. ఒక్క సెకను అటూ ఇటూ అయినా శిక్ష తప్పదు.అతి శీతల వాతావరణంలో కూడా టోపీలు, గ్లవ్స్ ధరించడానికి వీల్లేదు. అధికారులపై ఫిర్యాదుకు, సంఘటితం కావడానికి హక్కుండదు. ఏ నిబంధనను కాస్త ఉల్లంఘించినా గార్డుల చేతిలో చావుదెబ్బలే! గంటల తరబడి మోకాళ్లపై కూర్చోబెడతారు. ఇలాంటి పరిస్థితుల్లో ఖైదీలు తీవ్రంగా కుంగిపోతుంటారు. అయితే ఏడ్వడంపై ఆంక్షలు లేవు. దాంతో చాలామంది ఖైదీలు రాత్రిళ్లు ఏడుస్తుంటారు. ఖైదీలను ఇలా ఏళ్లపాటు ఒంటరిగా నిర్బంధించడంపై హ్యూమన్ రైట్స్ వాచ్, ఆమ్నెస్టీ వంటి మానవ హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయినా జపాన్ న్యాయవ్యవస్థలో దశాబ్దాలుగా ఎలాంటి సంస్కరణలు జరగలేదు.జపాన్‌లో శిక్షలు చాలా కఠినంగా ఉంటాయి. చిన్న నేరాలకు కూడా జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధిస్తారు. కొద్ది మోతాదులో డ్రగ్స్ దొరికినా, వాడినా ఏడాది నుంచి పదేళ్ల జైలు, 50 లక్షల యెన్ల జరిమానా విధించవచ్చు.అతి శీతల వాతావరణంలో కూడా టోపీలు, గ్లవ్స్ ధరించడానికి వీల్లేదు. అధికారులపై ఫిర్యాదుకు, సంఘటితం కావడానికి హక్కుండదు. ఏ నిబంధనను కాస్త ఉల్లంఘించినా గార్డుల చేతిలో చావుదెబ్బలే! గంటల తరబడి మోకాళ్లపై కూర్చోబెడతారు. ఇలాంటి పరిస్థితుల్లో ఖైదీలు తీవ్రంగా కుంగిపోతుంటారు. అయితే ఏడ్వడంపై ఆంక్షలు లేవు. దాంతో చాలామంది ఖైదీలు రాత్రిళ్లు ఏడుస్తుంటారు. ఖైదీలను ఇలా ఏళ్లపాటు ఒంటరిగా నిర్బంధించడంపై హ్యూమన్ రైట్స్ వాచ్, ఆమ్నెస్టీ వంటి మానవ హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయినా జపాన్ న్యాయవ్యవస్థలో దశాబ్దాలుగా ఎలాంటి సంస్కరణలు జరగలేదు.జపాన్‌లో శిక్షలు చాలా కఠినంగా ఉంటాయి. చిన్న నేరాలకు కూడా జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధిస్తారు. కొద్ది మోతాదులో డ్రగ్స్ దొరికినా, వాడినా ఏడాది నుంచి పదేళ్ల జైలు, 50 లక్షల యెన్ల జరిమానా విధించవచ్చు. క్రిమినల్ కేసులు రుజువయ్యే రేటు ఏకంగా 99 శాతం! బలమైన సాక్ష్యాలుండి, గెలుస్తామని నమ్మిన కేసులనే ప్రాసిక్యూటర్లు దాఖలు చేస్తారు. చాలా కేసుల్లో విచారణకు ముందే నిందితులు నేరం అంగీకరిస్తారు. కనుక జపాన్‌లో ఒకసారి అభియోగాలు నమోదైతే ఇక నిర్దోషిగా బయటపడటం అసాధ్యమేనన్న విమర్శలూ ఉన్నాయి.ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన దేశాల్లో ఒకటిగా జపాన్‌కు పేరుంది. సమర్థ నేర న్యాయవ్యవస్థ దాని సొంతం. 2023లో అక్కడ నమోదైన మొత్తం నేరాలు కేవలం 7 లక్షలు. వాటిలో అత్యధికం దొంగతనాలే. అరెస్టు తర్వాత అనుమానితులను 48 గంటల దాకా అదుపులో ఉంచుకునే అధికారం పోలీసు లకు ఉంది. తర్వాత కేసును ప్రాసిక్యూటర్‌కు అప్పగిస్తారు, వారు 24 గంటల్లోపు నిందితుడిని విచారించి తదుపరి నిర్బంధానికి న్యాయమూర్తి అనుమతి పొందాలి. అలా 23 రోజుల దాకా నిర్బంధించొచ్చు. ఈ విధానంపై అనేక విమర్శలున్నాయి. జైళ్లలో తీవ్ర నిర్బంధ పరిస్థితులున్నా పారిపోయేందుకు మాత్రం ఖైదీలు కల్లో కూడా సాహసించరు! దొరికితే శిక్షల తీవ్రత రెట్టింపవుతుంది మరి! పైగా జపాన్‌లో తప్పించుకుని ఎంతోకాలం తిరగడం అసాధ్యం. 1923 సెప్టెంబర్ 1న తీవ్ర భూకంపానికి యొకోహామాలో జైలు గోడ కూలింది. ఆ సమయంలో జైల్లో 1,100 మంది ఖైదీలున్నా కనీసం ఒక్కరు కూడా పారిపోలేదు. కూలిన గోడల లోపలే గడిపారు. దాంతో ముచ్చటపడ్డ జైలు డైరెక్టర్ ఖైదీలను ఒక రోజంతా బయటి తిరిగొచ్చేందుకు అనుమతించారు. 24 గంటలు పూర్తవుతూనే ప్రతి ఖైదీ టంచనుగా తిరిగొచ్చాడు!

## సంక్షిప్తంగా..



### బొడ్రాయి విగ్ర ప్రతిష్ట

**ముస్తాబాద్ జూన్ 02 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు గ్రామ కుల పెద్దల ఆధ్వర్యంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట. హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్రాయికి అభిషేకం నిర్వహించారు గ్రామదేవత పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో కులమత భేదం లేకుండా అందరు సమానంగా ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి నుంచి మహిళలు మంగళహారతులతో గ్రామ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు మాట్లాడుతూ గ్రామంలో మొదటి దేవత బొడ్రాయి గ్రామ ప్రజలు సుఖశాంతులతో అందరు బాగుండాలని బొడ్రాయి పూజ నిర్వహిస్తారు. సెస్ డైరెక్టర్ సంతు పట్ల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి ,పోతుగల్ సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాబురావు బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, వైస్ చైర్మన్ మీరు రాజేశం గౌడ్, సురభి సురేందర్రావు, మాజీ సర్పంచి కారణాల కళ అనిల్, మాజీ ఉపసర్పంచి భూమయ్య, గూడూరు వెంకట నరసింహారావు , గాద్చర్ల దేవయ్య, కట్టబాపురావు, కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### పాఠ్య పుస్తకాల పంపిణీ



**నిజంసాగర్ జూన్ 2 (జనంసాక్షి):** నిజాంసాగర్ మండలం విద్యా వనరుల కేంద్రంలో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను సోమవారం నాడు పాఠ్యపుస్తకాలను మండల విద్యాధికారి వై తిరుపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల ప్రారంభానికి ముందుగానే పాఠ్యపుస్తకాలను పాఠశాలలకు చేరవేయాలని ఉద్దేశంతో ముందుగానే పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా రెండు జతల యూనిఫామ్ లను కూడా పంపించడం జరుగుతుందన్నారు. యూనిఫారాలు ఇప్పటివరకు 80% కుట్టడం పూర్తయిందని ఆయన తెలిపారు. మండలానికి మొదటి పార్ట్ పాఠ్యపుస్తకాలు 86% రావడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలను కూడా ప్రభుత్వం పంపించేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి. నిజాంసాగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సి ఆర్ పి బి. శ్రీధర్ కుమార్, ఎం. వరలక్ష్మి, పి. నర్సింలు ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రాజు, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, ఐఇఆర్పిలు గైని చిన్న సాయిలు, సునీల్ కుమార్, మెసెంజర్ పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

### పూస్తే మట్టెలు వితరణ



**ముస్తాబాద్ జూన్ 2 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి శంకర్, లక్ష్మి దంపతుల కుమార్తె కళ్యాణి పెళ్లికి పూస్తే మట్టెలు అందించిన చిట్నేని వెంకటేశ్వ రావు, మాధవి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి స్టడీ డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి, మాజీ సర్పంచ్ చిట్లేని శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి పెళ్లికూతురు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# స్వరాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేం

- వారి పోరాటాల వల్ల ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం నేడు దశదిశలా వెలుగులు విరజిమ్ముతోంది.
- సీఎం రేవంత్ నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగం
- స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళులు





**కరీంనగర్ బ్యూరో, జూన్ 02 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు మంత్రి శ్రీధర్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పించారు. కరీంనగర్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకలకు ఆయన హాజరై జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతోంది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడిరచారు. రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో ఇప్పటికే గృహనిర్మాణాలు ప్రారంభించడం జరిగింది. నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నాం. జిల్లాలో డీఎస్సీ ద్వారా 221 మంది టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. దీంతో పాటు టి.ఎస్.పి.ఎస్.సి. ద్వారా నిర్వహిం చిన వివిధ రకాల పోటీ పరీక్షలకు మన జిల్లా నుండి చాలా మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఇటీవలనే 172 మంది గ్రామ పాలన అధికారుల ఎంపికకు రాత పరీక్ష నిర్వహించాం. ఎస్టీ, ఎస్సీ, బీసి, మైనారిటీ స్టడీ సర్కిళ్ల ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు కావాల్సిన పుస్తకాలను ఉచితంగా అందిస్తూ, నిపుణులైన అధ్యాపక బృందంచే ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. భూ భారతిని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. ఇందులో భాగంగా జిల్లాలోని సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఆ మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 77 వేల 83 మంది ధరఖాస్తు చేసుకున్నారు. ఇందులో జిల్లాకు మొదటి దఫా 11 వేల 575 ఇండ్లు మంజూరు చేశాం. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో 7 వేల 843 మందికి 22 కోట్ల 33 లక్షల విలువ చేసే శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించాం. 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేశాం. తద్వారా జిల్లాలో ఒక లక్షా 64 వేల 519 విద్యుత్ సర్వీసులకు గాను 74 కోట్ల 35 లక్షల 58 వేల 159 రూపాయలను సబ్సిడీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించింది. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న మంత్రులకు, పార్లమెంటు సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధికారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, జర్నలిస్టులకు, జిల్లా ప్రజలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా.. హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.

## వేలాడుతున్న ప్రమాదం



నిజంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామ ఊర చెరువు కట్టపై గల విద్యుత్తు స్తంభాలు ఒక పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారాయి. రానున్నది వర్షాకాలం కావడంతో కట్టపై మొదట్లో ఉన్న మట్టి బురదగా మారి స్తంభాలు పడిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఇకనైనా విద్యుత్ సిబ్బంది స్పందించి స్తంభాలను సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

- నిజంసాగర్(జనంసాక్షి)

## బిజిగిర్ షరీఫ్ దర్గాను సందర్శించిన హుజూరాబాద్ ఏసిపి, సీఐ



**జమ్మికుంట (జనంసాక్షి):** జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల ఏడో తేదీ శనివారం నుండి ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ శ్రీమతి మాధవి, జమ్మికుంట పట్టణ సిఐ ఎస్.రామకృష్ణ గౌడ్ దర్గాను సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి అలాగే బందోబస్తు గురించి కమిటీకి సలహాలు,సూచనలు ఇచ్చినారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చెప్పారు. అనంతరం దర్గా కమిటీ హుజురాబాద్ ఏసిపి మాధవిని శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్,దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్,దర్గా కమిటీ సభ్యులు మొహమ్మద్అబ్బాస్,ఇమ్రాన్,ఇర్ఫాన్,సమీర్,అక్రమ్,అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాలు కల్పించడం అభినందనీయం



**మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు..**

**రాయికల్ జూన్ 2(జనంసాక్షి):** ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలకు వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కాటి పెళ్లి రాంరెడ్డి అందించిన స్టాండ్ ఫ్యాన్,తాటిపాముల వెంకటి కుమారులు అందించిన వీల్ చెర్ ను హాస్పిటల్ కు అందించారు. అనంతరం దాతలను వైద్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి,వైద్యులు వోడ్నాల రజిత,అనిల్, శ్రీకాంత్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ సభ్యులు ఏద్దండి దివాకర్, కట్కాకం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్,బొడగం అంజిరెడ్డి,బెక్కం తిరుపతి,సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్,స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోడెలు మృతి దురదృష్టకరం

**నూతన గోశాల నిర్మాణానికి 53 లక్షలు మంజూరు.**

**దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 2 (జనంసాక్షి):** వేములవాడ రాజన్న గోశాలలో ఇటీవల కోడెలు మృత్యువాత చెందడం దూరదృష్టకరమని రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ వెంకటరావు అన్నారు. సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామన్నారు. కోడెలు మృతి చెందిన ఘటనపై హైలెవల్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. పూర్తిస్థాయి నివేదక రాగానే, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటమన్నారు. ప్రతి కోడె కి జియో ట్యాగ్ చేయడంలో ఆలస్యం జరిగిందని,కోడెల సంరక్షణ కోసం అదనంగా సిబ్బంది కేటాయిస్తున్నామన్నారు. గోశాలకు పర్మినెంట్ గా వెటర్నరీ డాక్టర్ ను నియమించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రస్తుత గోశాల చిన్నగా ఉండడంతో కొత్తగా రూ 53 లక్షలతో గోశాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆలయ ఈఓ వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు రెవిన్యూ సదస్సు

**గాంధారి, జూన్ 2 (జనంసాక్షి):** గాంధారి గ్రామ ప్రజలందరికి మంగళ వారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయం నందు రెవిన్యూ సదస్సు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కలదు. గ్రామ ప్రజలందరూ మీకు ఏమైనా భూ సమస్యలు ఉన్న యెడల గ్రామం లో గల ఏదైనా జీరాక్స్ సెంటర్ నందు రెవిన్యూ సదస్సు అప్లికేషన్ ఫారం ను జీరాక్స్ తీసుకోనీ అందు గల వివరాలు నింపి మీ వద్ద గల ఆధారాలు జీరాక్స్ ప్రతులు జత చేసి సమర్పించగలరు. తాసిల్దార్ రేణుక చౌహన్ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇట్టి రెవిన్యూ సదస్సు ను వినియోగించుకొని మీ భూ సమస్యకు పరిష్కరించుకోగలరని కోరుచున్నారు. గ్రామ ప్రజలు రైతులు హాజరుకావాలని, గ్రామపంచాయతీ సెట్రకటరీ నాగరాజ్ అన్నారు.

## 'భూభారతి'ని సద్వినియోగం చేసుకోవాలి

**తాసిల్దార్ మారుతి రెడ్డి.**



**గంభీరావుపేట జూన్ 2 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి రూపొందించిన భూభారతి చట్టంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఈ నెల 3వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తహసిల్దార్ మారుతి రెడ్డి సోమవారం రోజున పత్రిక ప్రకటనలో తెలిపారు. అనంతరం తహసిల్దార్ మారుతి రెడ్డి మాట్లాడుతూ, గంభీరావుపేట మండలం లోని ఆయా గ్రామాల్లో నిర్ణయించిన తేదీల్లో రోజూ ఉదయం 09.00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తహసిల్దార్ తెలిపారు. సదస్సులకు వచ్చే ప్రజలు తమ భూ సమస్యకు సంబందించిన అసలు(ఒరిజినల్), జీరాక్స్ పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. మొబైల్ నెంబర్ తప్ప నిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ అన్నారు. గంభీరావుపేట మండలంలో సదస్సులు నిర్వహించే గ్రామాల తేదీలు,3వ తేదీన కుర్దులింగాపల్లి, రామాంజుపురం4వ తేదీన దమ్మన్నపేట, మల్లారెడ్డిపేట, 5వ తేదీన గోరంటాల, లింగన్నపేట వ తేదీన ముస్తాఫానగర్, లింగన్నపేట9వ తేదీన సముద్రలింగాపూర్, ముచ్చర్ల10వ తేదీన సముద్రలింగాపూర్, శ్రీగాధ11వ తేదీన శ్రీనివాసపూర్, కోళ్లమద్ది12వ తేదీన గంభీరావుపేట, నర్మాల13వ తేదీన గంభీరావుపేట, దేశాయిపేట16వ తేదీన గజసింగవరం, కొత్తపెల్లి17వ తేదీన లక్ష్మిపూర్, కొత్తపల్లి గ్రామాలలో ఆయా తేదీలలో సదస్సులు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ మారుతి రెడ్డి తెలిపారు.

## దర్జాగా కబ్జాలు

### మాయమవుతున్న చెరువులు





నిజంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో అన్ని చెరువులలో చెరువుల కబ్జాలను దర్జాగా చేపడుతున్నారు. కొన్ని చెరువులలో చుట్టూ ఉన్న రైతులు కొన్ని మీటర్ల మేరకు మట్టిని తీసి గేట్లు వేసి దర్జాగా కబ్జాలు చేసి పంటలు పండిస్తున్నారు. తాజాగా ఓ రైతు ఓ చెరువు కట్టను దర్జాగా జెసిబి తో తవ్వించి కబ్జా చేశారు. క్రింది పొలాల రైతుల కాలువలు సైతం వదలకుండా కబ్జా చేశాడని రైతులు వాపోతున్నారు. చెరువులను కబ్జా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిసిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు గ్రామాలలో చెరువుల పరిస్థితిలను క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడంతో కబ్జాల పర్వం దర్జాగా కొనసాగిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కబ్జా కోరల నుండి చెరువులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. చెరువుల కబ్జాలపై జనం సాక్షి పత్రిక తాసిల్దార్ బిక్షపతిని వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు చేపడతామని అన్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ శివ ప్రసాద్ ను ఫోన్లో సంప్రదించగా ఫోన్లో సమాధానం లేదు. - నిజంసాగర్(జనంసాక్షి):

## రిపోర్టర్ సయిూద్ పై దాడి

**సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు**

**బోధన్ (జనంసాక్షి) :** రిపోర్టర్ సయిూద్ పై ఎంఎస్ఆర్ బార్ యాజమాన్యం దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట విలేకరులు ధర్నా నిర్వహించి నిరసన చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు ఎమ్మెస్సార్ బార్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వార్తా సేకరణలో భాగంగా ఎమ్మెస్సార్ బార్‌కు వెళ్లిన రిపోర్టర్‌పై దాడి చేయడం ఈ విషయంలో సబ్ కలెక్టర్ చొరవ చూపి సదరు యజమానిపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు కోరారు. ఈ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## నిబంధనలు కచ్చితంగా పాటించాలి



**పెద్ద కొడప్గల్ జూన్ 02 (జనంసాక్షి):** వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్సై మహేందర్ సూచించారు. సోమవారం మండలంలోని బేగం పూర్ గేటు వద్ద జాతీయ ప్రధాన 161 రహ దారిపై వాహనాల తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు చలానా విధించారు. ఎస్సై మహేందర్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడంతోనే ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ - అరుణాచలం 9న ఆర్టీసీ బస్ సర్వీసు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు వేములవాడ నుండి ఆర్టీసీ బస్ వేస్తున్నట్లు వేములవాడ డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల జూన్ 11 పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును వేములవాడ డిపో నుండి వేములవాడ, కరీంనగర్ నుండి వెళుతుందన్నారు. ఈ బస్సు జూన్ 9 న సాయంత్రం వేములవాడ బస్టాండ్ నుండి కరీంనగర్ కు చేరి అక్కడి నుండి హైద రాబాద్ మీదుగా అరుణాచలం బయలుదేరుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ాణిపాకం లోని విఘ్నేశ్వరుని దర్శనం వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం జూన్ 10 రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. అరుణాచలే శ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత జూన్ 11 న సాయంత్రం బయలుదేరి జూన్ 12 ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం నుండి కరీంనగర్ కు సాయంత్రం చేరుకుంటుందన్నారు. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా ఆర్టీసీ అందిస్తోందని,ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి రూ4500 ఉంటుందన్నారు. ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి సమాచారం కోసం 9959225926,382851826,9440521412 ఫోన్ నంబర్లను సంప్రదించగలరన్నారు.




## సింగరేణిలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**జెండా ఎగురవేసిన జీఎం లలిత్ కుమార్**



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో ఉదయం జియం ఆఫీసు నందు ముఖ్య అతిథి ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ జెండా ఎగుర వేసి తెలంగాణ వేడుకలను ప్రారంభించడం జరిగినది. అనంతరం ముఖ్య అతిథులు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు తెలంగాణ తల్లి చిత్రపటమునకు, ప్రొఫెసర్ స్వర్గీయ జయ శంకర్, అమర వీరుల చిత్ర పటాలకు, అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ గీతాలపనతో వేడుకలను ప్రారంభించడము జరిగింది. అనంతరం వందలాది కళాకారులు ఆధికారులు, ఉద్యోగులతో జిఎం కార్యాలయం వద్ద పచ్చా జెండా ఊపి "తెలంగాణ రన్" ప్రారంభించడం జరిగినది. ఇట్టి "తెలంగాణ రన్" జిఎం కార్యాలయం నుండి చౌరస్తా, చౌరస్తా నుండి జియం ఆఫీసు వరకు ఘనంగా నిర్వహించటం జరిగింది. జిఎం కార్యాలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జియం అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జియం మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పోరాట ఫలితం ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రం అని ఇది అమరవీరుల త్యాగ ఫలితమని బంగారు తెలంగాణ సాధనలో మన వంతు కర్తవ్యంగా నిర్దేశించిన లక్ష్యాల ఉత్పత్తి సాధించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం అని తెలిపారు. సాయంత్రం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం పలు సాంస్కృతిక కార్యాక్రమాలు, జబర్దస్త్ కళాకారులచే ఘనంగా కార్యక్రమం మరియు వివిధ రకాల రుచికరమైన వంటకాల స్టాళ్ళను ఏర్పాటు చేయటం జరిగిందని జీఎం తెలిపారు. జియం క్వాలిటీ బైద్య, ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి, డిప్యూటీ సెక్రటరీ మద్ది ఎల్లయ్య, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు,సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, కర్ణ, జితేందర్ సింగ్, వరప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి గనుల ఫిట్ సెక్రటరిలు, సంక్షేమ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అదృష్టమెవరిది?

## ఐపీఎల్‌లో కొత్త ఛాంపియన్ తేలేది నేడే

- ముగింపు వేడుకల్లో స్వరమాంత్రికుడు..
- 'ఆపరేషన్ సిందూర్' గీతాలతో ఉత్సాహం!
- ఐపీఎల్ 2025 ఫైనల్‌పై వర్షం ముప్పు

**ఐపీఎల్ 2025 ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు తొలి టైటిల్ కోసం జూన్ 3న నరేంద్ర మోదీ స్టేడియంలో తలపడనున్నాయి. కానీ, వర్షం ఈ కీలక మ్యాచ్‌కు అడ్డంకిగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, రిజర్వ్ డే (జూన్ 4) సిద్ధంగా ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో, బీసీసీఐ ఘనంగా ముగింపు వేడుకలను ఏర్పాటు చేసింది. బాలీవుడ్ స్వరమాంత్రికుడు శంకర్ మహదేవన్, తన కుమారులతో కలిసి 'ఆపరేషన్ సిందూర్' థీమ్‌తో దేశభక్తి గీతాలతో స్టేడియంను ఉత్సాహపరచనున్నారు. 2023 ఫైనల్‌లో వర్షం ఆటంకం కలిగించిన సంఘటన మళ్లీ రిపీట్ కాకుండా అభిమానులు కోరుకుంటున్నారు.**

ఐపీఎల్‌లో కొత్త ఛాంపియన్ రాబోతున్నాడు! తొలి టైటిల్ కోసం ఆశగా ఎదురుచూస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మరియు పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య ఫైనల్ పోరు మంగళవారం నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనుంది. ఈ రెండు జట్లు టైటిల్ కోసం పూర్తి శక్తిని ఒడ్డనున్నాయి. అందుకే, మ్యాచ్‌కు ముందు ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీసీసీఐ మరియు ఐపీఎల్ నిర్వాహకులు నిర్ణయించారు. సాంప్రదాయం ప్రకారం, సెలబ్రిటీ గాయకులతో ఒక గొప్ప సంగీత ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సారి బాలీవుడ్ స్వరమాంత్రికుడు శంకర్ మహదేవన్ ముగింపు వేడుకల కచేరీకి నాయకత్వం వహిస్తారు. ఈ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు భారత త్రివిధ దళాధిపతులు హాజరవుతున్న నేపథ్యంలో, 'ఆపరేషన్ సిందూర్' మరియు దేశభక్తిని ప్రతిబింబించే గీతాలకు వేడుకల్లో ప్రాధాన్యం ఇవ్వాలని బీసీసీఐ నిర్ణయించింది. అందుకే శంకర్ మహదేవన్‌ను ఆహ్వానించారు. ఆయన తన కుమారులు శివం మహదేవన్, సిద్ధార్థ్ మహదేవన్‌లతో కలిసి దేశభక్తి గీతాలను ఆలపించనున్నారు. భారత సైనికుల ధైర్యసాహసాలను కొనియాడే ఈ కార్యక్రమం కోసం స్టేడియంను తిరంగా థీమ్‌తో అలంకరిస్తున్నారు. మువ్వన్నెల జెండాలు, లైటింగ్‌తో స్టేడియం సందడిగా మారనుంది. దేశభక్తి గీతాలతో పాటు క్రికెట్ ఉత్సాహంతో నరేంద్ర మోడీ స్టేడియం రేపు సందడి చేయనుంది.

**ఎవరు గెలిచినా చరిత్ర సృష్టిస్తారు!**

లీగ్ దశ నుంచి టైటిల్ కోసం కసిగా ఆడిన ఆర్సీబీ మరియు పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య అంతిమ సమరం జరగనుంది. ప్లే-ఆఫ్స్‌లో బలమైన జట్లను ఓడించి ఫైనల్‌కు చేరిన ఈ రెండు జట్లు టైటిల్ పోరుకు సిద్ధమయ్యాయి. ఆర్సీబీకి ఇది నాల్గవ ఫైనల్ కాగా, పంజాబ్ కింగ్స్‌కు రెండోది. ఇప్పటివరకూ టైటిల్ గెలవని ఈ జట్లు ఇప్పుడు తమ కలల ట్రోఫీకి ఒక అడుగు దూరంలో ఉన్నాయి. లీగ్ దశలో ఈ రెండు జట్లు ఎదురుపడిన రెండు మ్యాచ్‌లలో ఒక్కో జట్టు ఒక్కో విజయం సాధించింది.

క్వాలిఫయర్-1లో ఆర్సీబీ బౌలర్ల ధాటికి పంజాబ్ 101 పరుగులకే ఆలౌట్ అయింది, ఆ స్వల్ప లక్ష్యాన్ని ఆర్సీబీ 10 ఓవర్లలో సునాయాసంగా ఛేదించింది. అయితే, క్వాలిఫయర్-2లో ముంబై ఇండియన్స్‌ను చిత్తుచేసిన పంజాబ్, ఫైనల్‌లో ఆర్సీబీకి గట్టి షాక్ ఇవ్వాలని చూస్తోంది. ఎవరు గెలిచినా, కొత్త ఛాంపియన్‌గా చరిత్ర సృష్టించడం ఖాయం!



### రిజర్వ్ డే ఉందా?

వాస్తవానికి ఈ ఫైనల్ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగాల్సి ఉంది. కానీ, వర్షాకాలం ప్రారంభం కావడంతో కోల్‌కతాలో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల వేదికను అహ్మదాబాద్‌కు మార్చారు. అయినప్పటికీ, ఇక్కడ కూడా వర్షం ఆటంకం కలిగించే సూచనలు కనిపిస్తున్నాయి. ఇటీవల పంజాబ్ మరియు ముంబై మధ్య జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్ వర్షం కారణంగా రెండు గంటలు ఆలస్యమైంది. ఫైనల్ మ్యాచ్‌కు కూడా వర్షం ఆటంకం కలిగిస్తుందనే ఆందోళన అభిమానుల్లో నెలకొంది. అయితే, ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉంది. మంగళవారం భారీ వర్షం కారణంగా ఆట సాధ్యం కాకపోతే, జూన్ 4న మ్యాచ్‌ను నిర్వహిస్తారు. ఒకవేళ రిజర్వ్ డేన కూడా వర్షం మ్యాచ్‌ను రద్దు చేస్తే, లీగ్ దశలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు.

### 2023 ఫైనల్ గుర్తుకొస్తోంది

2023 ఐపీఎల్ ఫైనల్ కూడా అహ్మదాబాద్‌లోనే జరిగింది, అప్పుడు గుజరాత్ టైటాన్స్ మరియు చెన్నై సూపర్ కింగ్స్ తలపడ్డాయి. ఆ మ్యాచ్‌కు వర్షం తీవ్ర ఆటంకం కలిగించింది. మే 28న షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన మ్యాచ్ భారీ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండా రద్దయింది. దీంతో మ్యాచ్ రిజర్వ్ డేకు వాయిదా పడింది. రిజర్వ్ డేన కూడా వర్షం ఆటను పలుమార్లు అడ్డుకుంది. గుజరాత్ టైటాన్స్ 214/4 స్కోరు చేయగా, వర్షం కారణంగా చెన్నై ఇన్నింగ్స్‌ను 15 ఓవర్లకు కుదించి, డక్‌వర్త్-లూయిస్ నియమం ప్రకారం 171 పరుగుల లక్ష్యం నిర్దేశించారు. ఉత్కంఠభరితమైన ఈ మ్యాచ్‌లో చెన్నై చివరి బంతికి లక్ష్యాన్ని ఛేదించి, ఐదో ఐపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ సారి వర్షం మ్యాచ్‌ను రిజర్వ్ డే వరకు తీసుకెళ్లకుండా, అభిమానులు సాఫీగా ఆటను ఆస్వాదించాలని కోరుకుంటున్నారు.



## హెన్రిచ్ క్లాసెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు

దర్బన్: దక్షిణాఫ్రికా క్రికెటర్ హెన్రిచ్ క్లాసెన్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. వికెట్ కీపర్‌గా, బ్యాటర్‌గా దక్షిణాఫ్రికా జట్టుకు సేవలందించిన అతను, ఈ ఏడాది ఏప్రిల్‌లో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు సెంట్రల్ కాంట్రాక్టు నుంచి తొలగించడంతో అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం కావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 2024 జనవరిలో టెస్టు క్రికెట్ నుంచి రిటైర్ అయిన క్లాసెన్, దక్షిణాఫ్రికా తరపున 4 టెస్టులు, 60 వన్డేలు, 58 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. "అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగాలని నిర్ణయించాను. ఇది నాకు చాలా విషాదకరమైన రోజు. ఈ నిర్ణయం తీసుకునేందుకు చాలా సమయం పట్టింది. నా కుటుంబం కోసం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది," అని క్లాసెన్ తన ప్రకటనలో తెలిపాడు. టీ20 క్రికెట్‌లో విధ్వంసకర బ్యాటర్‌గా పేరు తెచ్చుకున్న అతను, తన టీ20 కెరీర్‌ను కొనసాగించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడిన క్లాసెన్, మేజర్ లీగ్ క్రికెట్‌లో సియాటెల్ ఆర్కాస్‌తో, ది హండ్రెడ్ టోర్నమెంట్‌లో మాంచెస్టర్ ఒరిజినల్స్‌తో కాంట్రాక్టులు కుదుర్చుకున్నాడు.

## గ్లెన్ మ్యాక్స్‌వెల్ వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటన



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ వన్డే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. 2015 మరియు 2019 వరల్డ్ కప్‌లలో విజయం సాధించిన ఆస్ట్రేలియా జట్టులో కీలక సభ్యుడిగా ఉన్న మ్యాక్స్‌వెల్, తక్షణమే వన్డే క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు సోమవారం ప్రకటించాడు. ఆస్ట్రేలియా తరపున 149 వన్డే మ్యాచ్‌లు ఆడిన అతను, వన్డేలకు వీడ్కోలు పలికినప్పటికీ, టీ20 క్రికెట్‌లో కొనసాగనున్నట్లు తెలిపాడు. వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్ కప్‌లో ఆడాలనే ఆసక్తిని కూడా వ్యక్తం చేశాడు. 36 ఏళ్ల మ్యాక్స్‌వెల్ ఇంకా టెస్టు క్రికెట్ నుంచి అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించలేదు. ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియా ఓటమి తర్వాత, జట్టు సహచరుడు స్టీవన్ స్మిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించగా, మ్యాక్స్‌వెల్ కూడా ఇప్పుడు అదే బాటలో నడిచాడు. 'ఫైనల్ వర్డ్' పోడ్‌కాస్ట్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ నిర్ణయాన్ని వెల్లడించాడు. 2022లో కాలు విరగడం వల్ల ఎదుర్కొన్న సమస్యలు, ఇటీవల చాంపియన్స్ ట్రోఫీలో మరింత తీవ్రమైనట్లు అతను పేర్కొన్నాడు. మ్యాక్స్‌వెల్ వన్డే రికార్డు అత్యద్భుతంగా ఉంది. 149 వన్డే మ్యాచ్‌లలో 33.81 యావరేజ్‌తో 3,990 రన్స్ సాధించాడు. అలాగే, 47.32 సగటుతో 77 వికెట్లు పడగొట్టాడు.

## ఐపీఎల్ 2025 ఫైనల్‌పై వర్షం ముప్పు

అహ్మదాబాద్: ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్‌కు సమయం ఆసన్నమైంది. జూన్ 3న నరేంద్ర మోదీ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరియు పంజాబ్ కింగ్స్ జట్లు తొలి టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ రెండు జట్లూ ఇప్పటివరకు ఐపీఎల్ టైటిల్ గెలవలేదు, కాబట్టి ఈ సారి కొత్త ఛాంపియన్ ఖాయం. అయితే, ఈ కీలక మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా నిలిచే అవకాశం ఉందని అహ్మదాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. "మంగళవారం రోజంతా ఆకాశం మేఘావృతంగా ఉండొచ్చు. అహ్మదాబాద్ మరియు సమీప ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉష్ణోగ్రత సుమారు 37 డిగ్రీల వద్ద ఉంటుంది," అని వాతావరణ శాఖ డైరెక్టర్ అరుణ్‌కుమార్ దాస్ తెలిపారు.


## చికెన్‌గున్యా దెబ్బ..

**మహిళల ఎమర్జింగ్ ఆసియా కప్ వాయిదా!**

జూన్ 6 నుంచి శ్రీలంకలో జరగాల్సిన మహిళల ఎమర్జింగ్ ఆసియా కప్ టోర్నమెంట్ వాయిదా పడింది. శ్రీలంకలో ప్రస్తుతం అనుకూలం కాని వాతావరణ పరిస్థితులు, ముఖ్యంగా చికెన్‌గున్యా కేసుల పెరుగుదల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) సోమవారం ప్రకటించింది. శ్రీలంక క్రికెట్ బోర్డు అధ్యక్షుడు షమ్మీ సిల్వా, ఈ విషయాన్ని ఏసీసీ దృష్టికి తీసుకెళ్లి, క్రికెటర్ల ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకుని టోర్నమెంట్‌ను వాయిదా వేయాలని కోరారు. దీంతో, ఏసీసీ ఈ టోర్నీని తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే, కొత్త షెడ్యూల్ ఎప్పుడు ప్రకటిస్తారనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. "ప్రస్తుతం మా దేశంలో వాతావరణం అనుకూలంగా లేదు. చికెన్‌గున్యా కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నమెంట్ నిర్వహణ సవాలుగా మారవచ్చు. అందుకే టోర్నీని వాయిదా వేయాలని ఏసీసీకి విజ్ఞప్తి చేశాను," అని షమ్మీ సిల్వా తెలిపారు. క్రికెటర్ల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యమని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏసీసీ స్పష్టం చేసింది.

ఏసీసీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ మాట్లాడుతూ, "యువ మహిళా క్రికెటర్లకు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఎమర్జింగ్ ఆసియా కప్ కీలక వేదిక. ఆసియాలో మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించడంలో ఈ టోర్నీ ఎంతగానో దోహదపడుతుంది. అయితే, శ్రీలంకలోని పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని టోర్నమెంట్‌ను వాయిదా వేయడమే సరైన నిర్ణయమని భావించాం. త్వరలోనే కొత్త షెడ్యూల్‌ను ప్రకటిస్తాం," అని వెల్లడించారు.

# గుకేశ్ ఘన విజయం



**వరల్డ్ నంబర్ 1 కార్ల్‌సన్‌పై ఓటమి ఆగ్రహం**

స్టావెంజర్: ప్రపంచ చెస్ ఛాంపియన్ డీ గుకేశ్ నార్వే చెస్ టోర్నమెంట్‌లో అద్భుత విజయాన్ని సాధించాడు. ఆదివారం స్టావెంజర్‌లో జరిగిన ఆరవ రౌండ్ మ్యాచ్‌లో వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌పై క్లాసికల్ గేమ్‌లో గుకేశ్ గెలుపొం దాడు. ఈ విజయంతో అతను టోర్నమెంట్‌లో తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నాడు. అయితే, మ్యాచ్ ముగిసిన తర్వాత కార్ల్‌సన్ తన అసహనాన్ని వ్యక్తం చేస్తూ చెస్ బోర్డును గట్టిగా కొట్టాడు, దీంతో చెస్ పీస్‌లు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఆ తర్వాత గుకేశ్‌తో కొంత ఇష్టంలేనట్లు హ్యాండ్‌షేక్ చేసి, కార్ల్‌సన్ చెస్ పీస్‌లను మళ్లీ అమర్చే ప్రయత్నం చేశాడు. కార్ల్‌సన్ ఓటమిని ఎదుర్కోవడం అత్యంత అరుదైన సంఘటన. "100 సార్లలో 99 సార్లు నేను ఓడిపోయే అవకాశం ఉండేది, కానీ అదృష్టవశాత్తూ ఈ మ్యాచ్‌ను గెలిచాను," అని గుకేశ్ తెలిపాడు. గత ఏడాది డిసెంబర్‌లో వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో చైనీస్ ఆటగాడు డింగ్ లిరెన్‌పై గుకేశ్ ఇలాంటి విజయాన్నే సాధించా డు. కార్ల్‌సన్‌పై క్లాసికల్ గేమ్‌లో గుకేశ్ సాధించిన ఈ విజయం అతని మొదటి విజయం. ఈ విజయంతో 19 ఏళ్ల గుకేశ్, కార్ల్‌సన్‌పై గెలిచిన రెండో భారతీయ ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. గతంలో రమేశ్‌బాబు ప్రజ్ఞానంద కూడా కార్ల్‌సన్‌ను ఓడించాడు.

# బీసీసీఐకి కొత్త అధ్యక్షుడు

## రోజర్ బిన్నీ స్థానంలో రాజీవ్ శుక్లా?



ముంబై: భారత క్రికెట్ నియంత్రణ బోర్డు అధ్యక్షుడు రోజర్ బిన్నీ త్వరలో పదవీ విరమణ చేయనున్న ట్లు సమాచారం. బీసీసీఐ నిబంధనల ప్రకారం అధ్యక్షుడి గరిష్ట వయోపరిమితి 70 సంవత్సరాలు కాగా, జులై 19, 2025 నాటికి బిన్నీకి 70 ఏళ్లు నిండనుండటంతో ఆయన పదవి నుంచి తప్పుకోనున్నారు. ఈ నేపథ్యంలో, బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా (65) తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. సెప్టెంబర్‌లో జరిగే బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం నాటికి శుక్లాకు 66 ఏళ్లు నిండుతాయి, దీంతో ఆయన అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీపడే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. బీసీసీఐ నిబంధనల ప్రకారం అధ్యక్షుడి వయస్సు 70 ఏళ్లు మించకూడదు. 2021లో జరిగిన 90వ ఏజీఎం తర్వాత, మ్యాచ్ అధికారులు మరియు అసోసియేట్ సభ్యుల వయోపరిమితిని 60 నుంచి 65 సంవత్సరాలకు పెంచారు, అయితే ఇది వారి ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు.

రోజర్ బిన్నీ అక్టోబర్ 2022లో బీసీసీఐ 36వ అధ్యక్షుడిగా ఎన్నికై, మాజీ భారత కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్థానంలో బాధ్యతలు స్వీకరించారు. గంగూలీ తన మూడేళ్ల పదవీకాలం పూర్తి చేయగా, బిన్నీ ఏకైక అభ్యర్థిగా పోటీపడ్డారు. బిన్నీ అధ్యక్షతన భారత్ 2024 ఐసీసీ టీ20 వరల్డ్ కప్ మరియు 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలను గెలుచుకుంది. అలాగే, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ప్రారంభ మైంది. దేశీయ క్రికెట్‌కు ప్రాధాన్యం ఇవ్వడం, ఆటగాళ్ల జీతాల పెంపు, సీనియర్ ఆటగాళ్లు డొమెస్టిక్ క్రికెట్ ఆడేలా కఠిన చర్యలు తీసుకోవడం వంటి కీలక నిర్ణయాలు బిన్నీ పదవీకాలంలో జరిగాయి. రోజర్ బిన్నీ 1983 ప్రపంచ కప్ విజేత భారత జట్టులో కీలక ఆల్‌రౌండర్‌గా ఉన్నారు. 27 టెస్ట్ మ్యాచ్‌లలో 47 వికెట్లు, 830 రన్స్ (5 హాఫ్ సెంచరీలతో), 72 వన్డేల్లో 77 వికెట్లు, 629 రన్స్ (ఒక హాఫ్ సెంచరీతో) సాధించారు. 1983 వరల్డ్ కప్‌లో 18 వికెట్లతో టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచారు. గతంలో బీసీసీఐ సెలక్షన్ కమిటీ సభ్యుడిగా కూడా సేవలందించారు.

## ఎంపిఎల్ టిటెన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట జూన్ 2 (జనంసాక్షి): దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో గ్రామపెద్దల సహకారంతో మందలపల్లి యూత్ ఆధ్వర్యంలో (ఎంపిఎల్ సీజన్-8)రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటులో మొదటి నాలుగు స్థానాలలో విజేతలుగా నిలిచిన జట్లకు అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ బహుమతులు అందజేశారు. మొదటి స్థానం మందలపల్లి కమిటీ టీమ్,రెండో స్థానంలో అశ్వారావుపేట టీమ్,మూడో స్థానంలో మందలపల్లి మింజుముల్ టీమ్,నాలుగో స్థానంలో రాచూరుపల్లి టీములు విజేతలుగా నిలిచారు. అనంతరం జారే మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని,అతి త్వరలో దమ్మపేట మండల కేంద్రంగా మినీ స్టేడియం ఏర్పాటు చేస్తానని అధికారులకు స్థలం పరిశీలన చేయమని సూచించానని కొద్ది రోజుల్లో మినీ స్టేడియం కు కావలసిన ఏర్పాట్లు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల నాయకులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, క్రీడాభిమానులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

**భారత ఏ జట్టు, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య జరుగుతున్న మొదటి అనధికార టెస్టు ఉత్కంఠగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో లయన్స్‌ను 587 ఆలౌట్ చేసిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(64), కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్(61 నాటౌట్)లు బౌండరీలతో విరుచుకుపడుతూ అర్ధ శతకాలు సాధించారు.**

## వీరులారా వందనం.. త్యాగధనులారా వందనం

**అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ ప్రధాన సలహాదారు కేకే**



మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 2 (జనం సాక్షి ): వీరులారా వందనం... త్యాగధనులారా వందనం... రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీ రులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు కే కేశవరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించు కొని సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన సలహాదారు కే. కేశవరావు మాట్లాడుతూ విద్య, వైద్యం తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. భూభారతి, రైతు రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ ఆరు గ్యారెంటీ ల పథకాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలవుతున్నాయన్నారు. భూభారతి చట్టం రైతులకు చుట్టం అనే నినాదంతో కొత్త చట్టాన్ని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నాడు ప్రవేశపెట్టి రాష్ట్ర రైతాంగానికి అంకితం చేయడం జరిగింది. ఇందులో భాగంగా మన జిల్లాలో ఈ నెల 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మ్ పర చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఎఫ్ జోజి, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తా

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల, జూన్ 02 (జనంసాక్షి) :** చేవెళ్ల నియోజకవర్గంలోని కొత్త మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చేవెళ్ల మండలం పరిధిలో గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆర్డీవో చంద్రకళ, చేవెళ్ల ఏసీపీ కార్యాలయ ఆవరణలో ఏసీపీ కిషన్, చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్, తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ క్రిష్ణయ్య, పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఏఎంసి కార్యాలయ ఆవరణలో ఏఎంసీ చైర్మన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, చేవెళ్ల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో వంద రోజుల ప్రణాళిక ఈనెల 2 నుంచి సెప్టెంబర్ 10వ తేది వరకు జరిగే కార్యక్రమాన్ని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మిబాలాజీ వేంకటేశ్వర స్వామి వారి పుష్కరిణి గుండం ఆవరణలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, మున్సిపాల్ కమిషనర్ పూర్ణచందర్ పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను పూలు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...చేవెళ్ల కొత్త మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పరంగా నిధులు తీసుకువచ్చి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇతర మున్సిపాలిటీలకు చేవెళ్ల మున్సిపాలిటీ మార్గదర్శంగా ఉండేలా అభివృద్ధి చెందెలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. ప్రజలు ప్రతి ఇంటి నుంచి తడి చెత్త. పొడి చెత్త వేరు చేసి సేకరించాలన్నారు. స్వచ్ఛత పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్గి ఉండాలన్నారు. మున్సిపల్ అధికారులు. సిబ్బంది భాధ్యతయుతంగా పని చేయాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్. చేవెళ్ల తహశీల్దార్ క్రిష్ణయ్య, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, పీఏసీఎస్ చైర్మన్ దేవర దేవర వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారీ ఆగి రెడ్డి. సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి. వసంతం. బల్వంత్ రెడ్డి. మాజీ సర్పంచులు యండి జాహాంగిర్, సామ మాణిక్య రెడ్డి, మోహన్ రెడ్డి. వెంకటేష్ గుప్తా, మధుసూధన్ గుప్తా, మాజీ ఎంపీటీసీ లు రవీందర్ రెడ్డి, గుండాల రాములు, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలు రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలి

- రూ.7.61 కోట్లతో నిర్మించిన సమీకృత జిల్లా విద్యుత్ కార్యాలయాన్ని ప్రారంభించిన...
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రజలు, రైతులకు మెరుగైన విద్యుత్ సేవలందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట పట్టణంలో 7.61 కోట్ల రూపాయలతో నిర్మించిన సమీకృత జిల్లా విద్యుత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, టిజిఎస్ఎస్ డిసిఎల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం ఎక్కువగా సాగు చేస్తున్నందున రైతులకు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా చేయాలన్నారు.వర్షాలు,పకృతి విపత్తులు సంభవించినప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డివో వేణు మాధవ్,ఈఈ కృష్ణారెడ్డి, డిఈ శ్రీనివాసులు, తహసీల్దార్ కృష్ణయ్య, ఏఈ శేఖర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్‌పై లేనిపోని విమర్శలు దేశభద్రతపై బిజెపి తీరు దారుణం

- మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి




హైదరాబాద్,జూన్2(జనంసాక్షి) : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి బీజేపీ నేతలపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా రాహుల్ గాంధీపై లేనిపోని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, దేశ భద్రతపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిష్క్రియాపరత్వాన్ని పరోక్షంగా ఎండగట్టారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పాకిస్తాన్ మిలిటెంట్లు- దేశంలోకి చొరబడి 26 మందిని కాల్చి చంపారని, కాశ్మీర్‌లోని పార్క్‌లో ఉగ్రవాదులు హింస సృష్టించేసరికి కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దేశంలో ఇటు-వంటి ఘటనలు జరుగుతుంటే ప్రధాని మోదీ రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోగా, బీజేపీ నేతలు విమర్శలకు పాల్పడటం దుర్మార్గమని చెప్పారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి నేతలు రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీరు నిద్రలో ఉండి విమర్శలు చేస్తే మేము చూస్తూ ఊరుకోం అంటూ హెచ్చరించారు. తప్పులు మీరు చేస్తే, ప్రతిపక్ష నాయకుడిపై నింద వేయడం సరికాదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల సమయంలో దేశ ప్రజలు ప్రధానమంత్రి మోడీ యుద్ధం చేస్తారని భావించారని జగ్గారెడ్డి అన్నారు. కానీ అకస్మాత్తుగా యుద్ధం ఆగిపోయిందని, ఈ ప్రకటనను మోదీ కాకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేయడం విచారకరమని మండిపడ్డారు. దేశప్రజలకి యుద్ధం ఆగిందని మోదీ చెప్పాల్సినప్పుడు ట్రంప్ చెప్పడమేంటో అంటూ ప్రశ్నించారు. ఇదే సందర్భంలో ఇందిరాగాంధీ అధికారంలో ఉన్న సమయంలో అమెరికా జోక్యాన్ని ఎలా తిరస్కరించిందో గుర్తు చేశారు. వాజ్‌పాయి జన్మదినం రోజున ప్రధాని మోదీ పాకిస్తాన్ వెళ్లడం, అక్కడ నవాజ్ షరీఫ్ తల్లి కాళ్లను మొక్కడం వంటి సంఘటనలను జగ్గారెడ్డి గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో మేమేంటన్నట్లు రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం సరైంది కాదని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాహుల్ గాంధీ వేసే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని, లేకపోతే విమర్శలు చేయడం మానుకోవాలి. వాస్తవాలు వెలికి తీయడమే కాంగ్రెస్ బాధ్యత. దాన్ని తప్పుగా చిత్రీకరించబోద్దని ఆయన వ్యాఖ్యానించారు.

# బీఆర్ఎస్ తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు

- దయాకర్ రావు సచ్చిన పాము
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు
- ప్రజా ప్రభుత్వం లో నిరుపేదల అందరికి ఇందిరమ్మ ఇండ్లు
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాలకుర్తి, జూన్ 02(జనంసాక్షి) : బీఆర్ఎస్ పార్టీ నాయకుల తాటాకు చప్పుళ్లకు ఇందిరమ్మ రాజ్యంలో భయపడేది లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలోని దర్దేపల్లి రోడ్డు మార్గంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ఆవిష్కరించారు. ఈ నం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాదించుకొని పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా కనీసం తెలంగాణ తల్లిని అధికారికంగా గుర్తించలేదని విమర్శించారు, కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా గాంది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రాష్ట్రాన్ని ఇచ్చారని స్పష్టం చేశారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని అన్నారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉండి కూడా తెలంగాణ తల్లిని, కానీ, తెలంగాణ పాటను కానీ, టీజీ పదాన్ని కూడా ఉచ్చరిం చలేదని విమర్శించారు. తెచ్చుకున్న తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయిన ఎన్నికల్లో నిరుపేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కన్నీరు తుడిచేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిం దని అన్నారు. గత నెలలో వరంగల్ సభలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాకులు, చవాకులు విసిరారని పేర్కొన్నారు. మాజీ మంత్రి దయాకర్రావు లాంటి వ్యక్తి ఇప్పుడు. ఆయన చచ్చిన పాము తోక అడిస్తుందని వారి ఆటలు మా ముందు సాగవని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంకా మోసం చేస్తున్నారని అన్నారు. వారి తటాకు చప్పుళ్ల కాంగ్రెస్ పార్టీ భయపడేది కాదని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో 4.50 లక్షలు ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇస్తుండగా, నియోజకవర్గంలో 3500 ఇండ్లు ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ నిధులు తెస్తున్నారని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రాపాక సత్యనారాయణ, గిరగానీ కుమారస్వామి, వీరమనేని యాకాంతరావు, ఎర్రబెల్లి రాఘవరావు, గాదెపాక భాస్కర్, ఎడవెల్లి సోంమల్లయ్య, మొలుగురి యాకయ్య, తదితరులు ఉన్నారు.

# నీట్ పీజీ 2025 పరీక్ష వాయిదా

- త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని వెల్లడి

న్యూఢిల్లీ, జూన్2 (జనంసాక్షి) : నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా వేసినట్లు ప్రకటించింది. ఈ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉండగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒకే షిప్ట్‌లో పరీక్ష నిర్వహించాలన్న నిర్ణయం కారణంగా ఈ వాయిదా జరిగింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. మే 30న సుప్రీం కోర్టు, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడం వల్ల అసమానతలు ఏర్పడతాయని, అందుకే ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం పరీక్షలో పారదర్శకత, సమానత్వాన్ని నిర్ధారించడానికి తీసుకోబడింది. అయితే, ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణకు అవసరమైన అదనపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేయడానికి కఇఊః ఉాకు సమయం కావాలని, అందుకే పరీక్ష వాయిదా వేస్తున్నట్లు- తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించడానికి దాదాపు 900 అదనపు పరీక్ష కేంద్రాలు అవసరం. ఈ కేంద్రాలను పారదర్శకంగా ఏర్పాటు- చేయడానికి సమయం కావాలని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కారణంగా, జూన్ 15న జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పీజీ 2025 సిటీ- ఇంటిమేషన్ స్లిప్ జూన్ 2న విడుదల కావాల్సి ఉండగా, పరీక్ష వాయిదా కారణంగా దీని విడుదల తేదీ కూడా మారుతుంది. అడ్మిట్ కార్డ్ విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటిస్తారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా కొత్త పరీక్ష తేదీలు, సిటీ- ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డ్ విడుదల తేదీలను తెలియజేస్తామని పేర్కొంది. విద్యార్థులు సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని, అధికారిక ప్రకటనల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. పరీక్ష తేదీ వాయిదా అయినప్పటికీ, విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను కొనసాగించాలని సూచించారు. నీట్ పీజీ 2025 పరీక్ష భారతదేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే ఎగ్జామ్. ఈ పరీక్షను 2.5 లక్షల మందికి పైగా విద్యార్థులు రాయనున్నారు.

# విత్తనానికి దిగులు చెందాల్సిన అవసరం లేదు

- విశ్వవిద్యాలయ వీసీ డాక్టర్ జానయ్య



హైదరాబాద్ (జనంసాక్షి) : విత్తనానికి దిగులు చెందాల్సిన అవసరం లేదని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయం కళాశాల ఆవరణలో నాణ్యమైన విత్తనం.. రైతన్నకు నేస్తం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు . రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 13 లోపు దాదాపు 11వేల గ్రామాల్లోని రైతులకు మూల విత్తనాన్ని అందజేస్తామన్నారు. రైతులకు ఆర్థికంగా సహాయమే కాకుండా సరైన సమయంలో సరైన సలహాలు, సంపదను పెంచుకోవచ్చని సూచించారు. వచ్చే రబీకి రైతులే పంటను కోసి నాణ్యత గల విత్తనాన్ని అందుబాటులో ఉంచుకోవచ్చని తెలిపారు. విత్తనానికి దిగులు చెందవద్దని తమ పరిధిలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ అధికారుల వద్ద విత్తనం అందుబాటులో ఉంటుందని వివరించారు. ప్రధానంగా పెసర, మినుము, వేరుశనగ విత్తనాలు వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి సేకరించుకోవాలని అన్నారు. పంట సాగులో నాణ్యమైన విత్తనం ప్రాధాన్యతను గుర్తించి జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ ఈ ఏడాది నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తమనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి మోసపోవద్దని తెలిపారు. విత్తనాలను ఎరువులను కొనుగోలు చేసిన వద్ద తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని , నాణ్యత లేని చోట రైతుకు అనుమానం వస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందజేయాలని కోరారు.



# బీసీ కులగణన దేశానికి ఆదర్శం

- అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, జూన్2 (జనంసాక్షి) : బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ- అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు- చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటు-న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కొంతాన్‌పల్లిలో అక్రమ కట్టడాల కూల్చివేత

- తహశీల్దార్ కారును అడ్డుకున్న వెంచర్ నిర్వహకులు

శివ్వంపేట, జూన్ 2 (జనంసాక్షి) : శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామ శివారులోని అక్రమంగా నిర్మించిన అక్రమ కట్టడాలపై అధికారులు కొరడా ఝుళిపించారు. వివరాలలోకి వెళితే దాదాపు 15ఏళ్లుగా నక్షబాటను కబ్జాకు గురైందని గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా స్పందించిన రెవెన్యూ అధికారులు సోమవారం తహశీల్దార్ కమలాద్రి ఆధ్వర్యంలో సర్వే చేసి నక్షబాటను పునరుద్ధరించారు. అయితే, నక్షబాటను పునరుద్ధరించేందుకు వెళ్లిన తహశీల్దార్ కమలాద్రి కారును కాంగ్రెస్ నాయకుడు ఏర్పాటు చేసిన వృంధా వెంచర్ నిర్వహకులు దాదాపు రెండు గంటలు ట్రాక్టర్ అడ్డుగా పెట్టి అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన తహశీల్దార్ నిర్వహకులను హెచ్చరించడంతో అడ్డుతగలిలారు. కాంగ్రెస్ నాయకుడు నిర్మించిన వృంధా వెంచర్ ప్రధాన గేటు, ప్రహరిగోడ నక్షబాటలో ఉండడంతో జేసీబీతో వాటిని అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొంతాన్‌పల్లిలో ఆక్రమణకు గురైన నక్షబాటను పునరుద్ధరించడం జరిగిందన్నారు.

# రాజధానికి మరో 40వేల ఎకరాలు అవసరం

- అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ విలేజీ నిర్మాణం
- సిఆర్డిఎ సమీక్షలో చర్చించిన సిఎం చంద్రబాబు
- వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ

అమరావతి, జూన్2 (జనంసాక్షి) : రాజధాని అమరావతిలో ఎయిర్‌పోర్ట్ సహా స్మార్ట్ ఇండస్ట్రీస్ అంతర్జాతీయ క్రీడా నగరం కోసం 34 వేల ఎకరాల భూ సమీకరణ సరిపోదని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. ప్రజాభిప్రాయంతోనే భూ సమీకరణ నిర్ణయం తీసుకోవాలనుకున్నామని పేర్కొన్నారు. పెదకూరపాడు పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపామన్నారు. 24 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు అంగీకారం తెలిపారని ఆయన వివరించారు. ఇప్పటి వరకు భూ సమీకరణ నిబంధనలు 217 చ.కి.మీ వరకే ఉందని చెప్పారు. సోమవారం అమరావతిలో 48వ సీఆర్‌డీఏ సమావేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి పి. నారాయణ విలేకర్లతో మాట్లాడుతూ.. భూ సమీకరణ నిబంధనల పరిధి పెంచేందుకు సీఆర్డీఏ నిర్ణయం తీసుకుందని తెలిపారు. కొత్తగా సేకరించే 40వేల ఎకరాలు అభివృద్ధి చేయాలంటే.. నిధుల సమీకరణకు మరో 2, 3 వేల ఎకరాలు అవసరమవుతుందని చెప్పారు. ఎకనామిక్ యాక్టివిటీ పెరగాలంటే అధిక ల్యాండ్ అవసరమవు తుందని అన్నారు. జగన్ అసెంబ్లీలో తొలుత 30 వేల ఎకరాలు కావాలని.. ఇటీ-వల 500 ఎకరాలు చాలని అన్నారని ఈ సందర్భంగా మంత్రి నారాయణ గుర్తు చేశారు. అయితే వైఎస్ జగన్ వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరో 40 వేల ఎకరాలు అవసరం అవుతుందని అథారిటీ- సమావేశంలో నిర్ణయించాం అని మంత్రి నారాయణ అన్నారు . రైతుల అంగీకారాన్ని తీసుకుని ల్యాండ్ పుల్లింగ్ జరుగుతుందని తెలిపారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం ఐదు వేల ఎకరాల్లో నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాం.. 2500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ వస్తాయని అన్నారు. వీటితో పాటు- 2500 ఎకరాలకు స్పోర్ట్స్ విలేజ్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని నారాయాణ పేర్కొన్నారు. అయితే, ల్యాండ్ పుల్లింగ్ నా లేక అక్విజషన్ చేయాలా అన్నదానిపై అభిప్రాయ సేకరణ చేయమని స్థానిక ఎమ్మెల్యేలకు చెప్పామని మంత్రి నారాయణ తెలిపారు. వీలైనంత వరకు ల్యాండ్ పుల్లింగ్ చేయాలని అనుకుంటు-న్నాం.. 36 వేల ఎకరాలు పుల్లింగ్ లో ఇవ్వడానికి రైతులు అంగీకరించినట్టు- స్థానిక ఎమ్మెల్యేలు తెలిపారన్నారు..

# విశ్వవేదికపై అగ్రగామిగా తెలంగాణ

- అవతరణ దినోత్సవంలో శ్రీధర్ బాబు



కరీంనగర్, జూన్2 (జనంసాక్షి) : విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టు-బడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తేల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# బ్యాడ్మింటన్‌కు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకత

- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం




కరీంనగర్ బ్యూరో, జూన్ 02 (జనంసాక్షి) : బ్యాడ్మింటన్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక ఉన్నదని, బ్యాడ్మింటన్ ఆడటం ద్వారా శారీరక ధృఢత్వాన్ని సులభంగా పొందగలుగుతామని తద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించగలుగుతారని తెలంగాణ రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమలు, కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ బాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత, క్రీడాకారులు నాపై విశ్వాసంతో నన్ను తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్కు అధ్యక్షునిగా ఎన్నుకున్నారని తద్వారా బ్యాడ్మింటన్ క్రీడను పరిరక్షించే బాధ్యత పెరిగిందని వారు తెలిపారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్ ప్రోత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాలలో ఇండోర్ స్టేడియంల నిర్మాణానికి కృషి చేస్తున్నామని, బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడానికి తను ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉన్నానని నిర్వాహకులకు తన వంతు సహాయ సహకారాలను అందించడమే కాకుండా బ్యాడ్మింటన్ క్రీడా స్ఫూర్తిని పరిరక్షించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. విద్యారంగంలో రాణిస్తూ క్రీడా రంగానికి ప్రోత్సాహాన్ని ఇస్తున్న "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. కరీంనగర్ అసోసియేషన్ చైర్మన్ "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి క్రీడాకారుల్లో బ్యాడ్మింటన్ క్రీడ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐటీ మంత్రి వారి జన్మదిన పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ను చాలా గొప్పగా నిర్వహించడం జరిగినదని తెలుపుతూ ఈ టోర్నమెంట్లో విశేష సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారని కొనియాడారు.

**శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలు:**

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో ఓపెన్ కేటగిరిలో మొదటి బహుమతి విజేతగా ప్రభాకర్యయాన్, ఓపెన్ క్యాటగిరిలో రెండో బహుమతి విజేతగా ముస్తఫా రాజు. రాజు యాదవ్, 35 ప్లస్ కేటగిరీలో మొదటి బహుమతి విజేత ప్రభాకర్, రామాంజనేయులు 35 విభాగంలో రెండో బహుమతి విజేత ముస్తాక్ విజయ్ కుమార్, 45 విభాగంలో మొదటి విభాగమతి విజేత మహేష్ , రాజు యాదవ్, రెండో బహుమతి విజేత భాస్కరరావు, సత్యనారాయణరెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం.సంజయ్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్, కార్యదర్శి గుంటపల్లి స్వామి, అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కోచ్ లు, కాంగ్రెస్ నాయకులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# తెలంగాణ..కోటి రతనాల వీణ

- శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి, జూన్2 (జనంసాక్షి) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు. జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల.. నాకు పునర్జన్మను ఇచ్చిన నేల.. నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ అన్నారు. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు- దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నానని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370